PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 89 | విజయవాడ, గురువారం 31 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 31 October 2024 | Rs

బాణసంచా కేంద్రంలో పేలుడు

- పిడుగు పడడంతో ఘోరం
- ఇద్దరు మహిళల మృతి
- ఐదుగురికి తీవ్రగాయాలు
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం : సిఎం

3

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు

ప్రజాశక్తి

దీపావళి శుభాకాంక్షలు

నేడు మా కార్యాలయానికి సెలవు. శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

- చీఫ్ జనరల్ మేనేజర్

ఫోటో : రాజేష్, విశాఖ

కరువు కోతలు

- ఖరీఫ్‌లో 347 డ్రైస్పెల్ మండలాలు
- కరువును ప్రకటించింది 54 మండలాలు
- ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, సీమలో దుర్భిక్షాన్ని పట్టించుకోని సర్కారు
- సాంకేతిక లెక్కలతో అనావృష్టి మాయం
- వైసిపి ప్రభుత్వ బాటలో టిడిపి కూటమి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

నైరుతి రుతుపవనాలు వైఫల్యం చెంది ఖరీఫ్ పంట కాలంలో కీలకంగా భావించే జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తీవ్ర వర్షాభావం నెలకొనగా కరువు మండలాలను ప్రకటించే విషయంలో ప్రభుత్వం కోతలకు పని చెప్పింది. నిరుడు ఖరీఫ్‌లో 300 మండలాలకు పైన కరువు పరిస్థితులుండగా గత వైసిపి సర్కారు 103 మండలాలనే గుర్తించింది. వైసిపి ప్రభుత్వం తక్కువ మండలాలను ప్రకటించిందని నాడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి కూటమి విమర్శించింది. నేడు అధికారంలోకొచ్చాక గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించింది. దుర్భిక్షాన్ని అంచనా వేసి బాధితులను ఆదుకునేందుకు ప్రకటించాల్సిన కరువు మండలాలను తగ్గించింది. రాయలసీమలోని ఐదు జిల్లాల్లో కేవలం 54 మండలాల్లోనే కరువును గుర్తించింది. వాటిలోనూ తీవ్ర స్థాయి, మధ్యస్త స్థాయి అని రెండు కేటగిరీలుగా విభజించింది. కరువు మాన్యువల్ ప్రకారం మండలాలను గుర్తించామని సర్కారు చెబుతున్నా వాస్తవంలో అదేమీ కనిపించట్లేదు.

పరిశీలనలో లేవు

వర్షపాతం, డ్రైస్పెల్స్, పంటల సాగు, దిగుబడి నష్టం తదితర పలు అంశాలను కరువు మండలాల గుర్తింపునకు పరిగణనలోకి తీసుకోవాలి. వాటిలో ముఖ్యమైన డ్రైస్పెల్స్‌ను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎపిలో 679 మండలాలుండగా ఖరీఫ్ ముగిసే సెప్టెంబర్ నెలాఖరు నాటికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ (వర్షానికి వర్షానికి మధ్య అంతరం) ఉన్నాయని ప్రభుత్వ నివేదికలున్నాయి. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కిందికొస్తే బాపట్ల, పల్నాడు మొదలుకొని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ వ్యాప్తంగా డ్రైస్పెల్ మండలాలు గణనీయ సంఖ్యలో ఉన్నాయి. ఆ అంశాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. ఖరీఫ్ పంటల సేద్యానికి, తొలకరి వానలకు సాగు చేసిన పంటల ఎదుగుదలకు జులై, ఆగస్టు, సెప్టెంబర్ అత్యంత కీలకం. సరిగ్గా అప్పుడే పలు మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. జులై చివరికి 113 మండలాల్లో డ్రైస్పెల్స్ వచ్చాయి. ఆగస్టు ఆఖరికి 244 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొనగా 234 మండలాల్లో సింగిల్, పది మండలాల్లో డబుల్ డ్రైస్పెల్స్ వచ్చాయి. సెప్టెంబర్ చివరాఖరికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. అప్పటికి 242 మండలాల్లో సింగిల్, 102 డబుల్, మూడు మండలాల్లో ట్రిపుల్ డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. రాయలసీమలో మొత్తం 249 మండలాలుండగా ఖరీఫ్ చివరాఖరికి 180 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉన్నాయి. కడప జిల్లాలో మొత్తం 36 మండలాలుండగా జులై నాటికి 19, ఆగస్టు నాటికి 26, సెప్టెంబర్ ఆఖరికి 31 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉండగా ఆ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా ప్రకటించలేదు. నంద్యాల, తిరుపతి జిల్లాలదీ అదే తీరు. సీమలో ప్రకటించిన జిల్లాల్లోనూ చాలా తక్కువ ప్రకటించారు. ఉదాహరణకు అనంతపురంలో 27 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉంటే కేవలం 7 ప్రకటించారు. ప్రకాశం, మిగతా 6లో

మరిన్ని కరువు మండలాలు

- ఎపి రైతు సంఘం డిమాండ్

6

భూ కుంభకోణంపై సమగ్ర విచారణ

- సిట్టింగ్ జడ్జితో జరిపించండి
- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

3

కృష్ణా-గుంటూరు పిడిఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావు

విద్యారంగ సమస్యలపై గళమెత్తిన విద్యార్థి లోకం

అరకులో..

- రాష్ట్ర వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు
- 6న కలెక్టరేట్ల వద్ద ధర్నా

3

అనిల్ చంద్ర పునేఠ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర విజిలెన్స్ కమిషనరుగా అనిల్ చంద్ర పునేఠ బుధవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. విజిలెన్స్ కమిషనరు పోస్టు గత కొంతకాలంగా ఖాళీగా ఉండటంతో ఆ పోస్టులో ఆయనను ప్రభుత్వం నియమించింది. గతంలో అనిల్ చంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గానూ, సిసిఎల్‌ఎ కమిషనరుగానూ పనిచేశారు. 1984 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన తొలుత కడప జిల్లా రాజంపేట సబ్ కలెక్టరుగా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి రాష్ట్రంలోని పలు కీలక శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేశారు.

ప్రభుత్వ వైద్య కళాశాలకు యల్లాప్రగడ సుబ్బారావు పేరు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైద్య శాస్త్రవేత్త డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు పేరును ఏదైనా ప్రభుత్వ వైద్యకళాశాలకు పెట్టాలని ప్రతిపాదించినట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. యల్లాప్రగడ సుబ్బారావు స్వస్థలం భీమవరం కాగా, విద్యాభ్యాసం రాజమహేంద్రవరంలో సాగిందని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఏర్పడిన ఏలూరు - రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఏదైనా ఒక దానికి ఆయన పేరు పెడితే సముచితంగా ఉంటుందని సిఎం చంద్రబాబుకు సూచించినట్లు తెలిపారు. తాను ప్రతిపాదించిన ప్రతిపాదనను పరిశీలించాలని వైద్యారోగ్యశాఖకు సిఎం లేఖ రాసినందుకు పవన్‌కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

బాంబు పేలి ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-బంటుమిల్లి (కృష్ణాజిల్లా)

కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామంలో బాంబు పేలి ముగ్గురు గాయపడ్డారు. వీరిలో ఒకరు మైనరు బాలుడు. అతని కంటికి తీవ్రగాయాలవ్వడంతో ప్రస్తుతం మచిలీపట్నం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పేలింది బాణాసంచా సామగ్రి కాదని, స్థానికంగా పందులను వేటాడేందుకు నాటు బాంబులను తయారు చేస్తుంటారని, బుధవారం మూడు నాటు బాంబులను తయారు చేసి పందుల కోసం వెళ్తుండగా ఓ బాంబు చేజారి పేలిందని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు

రాష్ట్రంలో అమృతాంజన్ కార్యకలాపాల విస్తరణ

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ రంగంలోని అమృతాంజన్ హెల్త్‌కేర్ ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. విజయవాడలో తమ మొదటి ఫిజికల్ స్టోర్ 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్'ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త స్టోర్ కంపెనీ విస్తరణలో మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఆ కంపెనీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) ఎస్ శంభు ప్రసాద్ తెలిపారు. ఇది తమ వినియోగదారులకు తమ నమ్మకమైన శ్రేణీ ఉత్పత్తులను తీసుకురావాలనే నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. ఇతర వ్యూహాత్మక ప్రదేశాలలోనూ కొత్త స్టోర్‌లను ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు.

బ్యాంకింగ్, ఫార్మా షేర్లలో ఒత్తిడి

- సెన్సెక్స్ 427 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి కొనసాగుతోంది. బ్యాంకింగ్, ఫార్మా రంగాల్లో అమ్మకాల వెల్లువతో బుధవారం నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ 80వేల దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూలతలకు తోడు దేశీయంగా ఎలాంటి సానుకూలతలు కానరాకపోవడంతో రోజంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 426.85 పాయింట్లు పతనమై 79,942.18కు పడిపోయింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 126 పాయింట్లు పతనమై 24,341 వద్ద ముగిసింది. ఉదయం నష్టాల్లో మొదలైన సూచీలు.. ఏ దశలోనూ కోలుకోలేదు. దాదాపు 2,787 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 978 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ట్రెంట్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా కన్స్యూమర్, హీరో మోటోకార్ప్, బ్రిటానియా ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ లాభపడ్డాయి. ఎఫ్‌ఎంసిజి, క్యాపిటల్ గూడ్స్, మీడియా రంగాలు వరుసగా 0.5 నుంచి 2 శాతం పెరిగాయి. బ్యాంక్, ఫార్మా, ఐటీ ఒకశాతం వరకు పతనమయ్యాయి. బిఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ యథాతథంగా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగింది.

ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలి

- టిపిఎ, పౌర సంక్షేమ సంఘం రౌండ్‌టేబుల్లో వివిధ సంఘాల తీర్మానం
- రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు ఐక్యవేదిక కమిటీ ఏర్పాటు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ

విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, ట్రూ అప్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, ప్రజలకు భారంగా తయారైన స్మార్ట్ మీటర్లను పెట్టొద్దని ప్రభుత్వాన్ని కోరుతూ బుధవారం విజయవాడలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్ (టిపిఎ), పట్టణ పౌరసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో అసోసియేషన్ అధ్యక్షులు వి.సాంబిరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర విద్యుత్తు శాఖమంత్రి, ఆ శాఖ సిఎండికి విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతిపత్రాలు అందజేయాలని సమావేశం నిర్ణయించింది. నవంబరు విద్యుత్ బిల్లులతో కలిపి వసూలుకు తలపెట్టిన రూ.6,072.86 కోట్ల సర్దుబాటు ఛార్జీలను ప్రభుత్వమే భరించి త్వరలో ప్రవేశపెట్టే బడ్జెట్లో అందుకోసం కేటాయింపులు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. భారాలను ఉపసంహరించుకోకుండా ప్రభుత్వం మొండిగా ముందుకుపోతే విశాల ఐక్యత ద్వారా మరో బషీర్‌బాగ్ ఉద్యమానికి తెరలేపాల్సి వస్తుందని హెచ్చరించింది. భారాలకు వ్యతిరేకంగా జరగబోయే ఉద్యమాలు, ఆందోళనలకు ఆయా సంఘాలకు చెందిన ప్రతినిధులతో విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కమిటీ ఏర్పాటైంది. ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి.ఆంజనేయులును కన్వీనర్‌గా ఏకగ్రీవంగా సమావేశం ఆమోదించింది. ఆంజనేయులు పేరును ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు ప్రతిపాదించారు. ఈ సమావేశంలో ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్, పౌరసంక్షేమ సంఘం, నగరంలోని వివిధ అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు, వర్తక, వాణిజ్య సంఘాలు, ట్రేడ్ యూనియన్లకు చెందిన ప్రతినిధులు, విద్యుత్ రంగ నిపుణులు, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, ది లారీ ఓనర్స్ అసోసియేషన్, పోలవరపు ట్రస్ట్, ప్రింటర్స్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఫుట్‌వేర్ అసోసియేషన్, ఎన్‌జి రంగా ట్రస్ట్, ఆర్‌టిసి కార్మిక సంఘాల అసోసియేషన్, రిటైర్డు విద్యుత్ రంగ నిపుణులు, రోటరీ క్లబ్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతోపాటు పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

మరో రూ.3 వేల కోట్ల అప్పునకు ఇండెంట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఏకంగా ఎనిమిది సార్లు రూ.23 వేల కోట్ల అప్పుకు రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. అందులో భాగంగానే తాజాగా ఈ నెల 29న రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిర్వహించిన ఆక్షన్ (వేలం)లో రూ.3 వేల కోట్ల అప్పుకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది.రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమకూర్చే ప్రక్రియలో భాగంగా అప్పు కోసం ఆస్తులను ఇండెంట్ పెడుతుంది. అందులో భాగంగా ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ బాండ్లను కూటమి ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఇప్పటి వరకు ఆరుసార్లు రూ.20 వేల కోట్ల అప్పునకు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. తాజాగా ఈనెల 29న నిర్వహించి సెక్యూరిటీస్ వేలంలో మరో రూ.3 వేల కోట్ల అప్పుకు ఇండెంట్ పెట్టింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఇ-కుబేర్) వేలం వేసింది. కాంపిటేటివ్, నాన్ కాంపిటేటివ్ బిడ్స్ రూపంలో ఆర్‌బిఐ వాటిని విక్రయించింది.

జిల్లా అంతా కరువు ప్రకటించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఖరీఫ్‌లో అతివృష్టి, అనావృష్టి వల్ల పూర్తిగా రైతులు నష్టపోయారని, ఈ నేపథ్యంలో అన్ని మండలాలనూ కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి రాంభూపాల్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖరీఫ్‌లో తీవ్ర స్థాయిలో పంటలు నష్టపోయినా అనంతపురం జిల్లాలో ఏడు, శ్రీసత్యసాయి జిల్లాలో పది మండలాలను మాత్రమే కరువు మండలాలకు ప్రకటించడం సరికాదన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేలా చూడాలని కోరారు. ఖరీఫ్‌లో సకాలంలో వర్షాలు రాక అనంతపురం జిల్లాలో మూడు లక్షల ఎకరాల్లో పొలాలను బీడుగా పెట్టారని తెలిపారు. జులై, సెప్టెంబర్‌లో వర్షాలు పడక సాగు చేసిన పంటలు వేరుశనగ, పత్తి, కంది, ఆముదం ఇతర పంటలు చేతికందకుండా పోయాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అత్యధిక మండలాల్లో కరువే లేదని ప్రభుత్వం ఎలా నిర్ణయిస్తుందని ప్రశ్నించారు. వెంటనే పంట నష్టపరిహారం అంచనావేసి పరిహారం విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం ద్వారా అదనపు పని దినాలు కల్పించి రూ.600 వేతనం అమలయ్యేటట్టు చూడాలని కోరారు. అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేలా రైతులు, ప్రజలు ఉద్యమానికి సిద్ధం కావాలని రాంభూపాల్ విజ్ఞప్తి చేశారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

- వ్యాపారస్తుల సిండికేట్ అరికట్టాలి
- ఉల్లి రైతుల రాస్తారోకో

సుందరయ్య సర్కిల్లో రాస్తారోకో చేస్తున్న ఉల్లి రైతులు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

తాము పండించే ఉల్లికి న్యాయమైన గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యాపారుల సిండికేట్ అరికట్టాలని ఉల్లి రైతులు డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కర్నూలు జిల్లా సుందరయ్య సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. మార్కెట్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఉల్లి రైతుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలని, గిట్టుబాటు ధర ఇచ్చేవరకు పోరాడుతామని పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ పది రోజులుగా ఉల్లి మార్కెట్‌లో ధరలు పూర్తిస్థాయిలో పడిపోయాయని, రెండు లాట్లు మాత్రం గరిష్ట ధర చూపించి మిగతా 80 శాతం ఉల్లి ఉత్పత్తులను అత్యంత తక్కువ ధరతో కొనుగోలు చేస్తున్నారని, దీనికి కారణం మార్కెట్ యార్డ్‌లో వ్యాపారుల అందరూ సిండికేట్ కావడమేనని వాపోయారు. వ్యాపారుల సిండికేట్ కావడానికి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, ఈ విషయాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలో ఆరు లక్షల ఎకరాల్లో ఉల్లి పంట సాగు అవుతోందని, దక్షిణాది రాష్ట్రాల్లోనే మహారాష్ట్రలోని పూణే తర్వాత అత్యధికంగా కర్నూలు జిల్లాలోని పంట సాగవుతుందని తెలిపారు.

మార్కెట్‌లో పూణే ఉల్లి ఎక్కువగా వస్తున్నందున కర్నూలు ఉల్లికి డిమాండ్ తగ్గిందని రైతులు ఆందోళన చెందుతున్నారని, అందుకుగాను పూణే గడ్డను నివారించి కర్నూలు ఉల్లి కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారం రోజుల లోపల సమస్య పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం రాజశేఖర్, టి రాముడు, గురు శేఖర్, అబ్దుల్లా, రంగప్ప, వి వెంకటేశ్వర్లు, హుస్సేన్ బాషా, సుధాకర్, సిఐటియు జిల్లా నాయకులు ఆర్ నరసింహులు, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కె ప్రభాకర్, పట్టణ పౌర సంక్షేమం సంఘం నాయకులు రమణ నాగరాజు, జి శ్రీనివాసులు పాల్గొని మద్దతు తెలిపారు.

ఆదాయం ఎలా!

- తేల్చుకోలేకపోతున్న ఆర్థికశాఖ
- మద్యం నుంచి మాత్రమే సానుకూలం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

బడ్జెట్ గడువు దగ్గరపడుతోంది. అయినప్పటికీ నిధులపై మాత్రం స్పష్టత రావడం లేదు. ముఖ్యమంత్రి స్థాయి నుంచి ఆర్థిక మంత్రి, అధికారులు పదేపదే భేటీలు నిర్వహిస్తున్నప్పటికీ అంచనాలు మాత్రం కొలిక్కి రావడం లేదు. వాణిజ్య పన్నులశాఖ, అబ్కారీ శాఖల నుంచి కొంత ఆదాయం పెరుగుతుందన్న సంకేతాలు వస్తున్నప్పటికీ, ఆ ఆదాయంతోనే బండి నడవడం కష్టమని భావిస్తున్నట్లు సమాచారం.నవంబర్‌లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం అన్ని శాఖల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. శాఖల వారీ వివిధ పనులు, పథకాలు, సంక్షేమం కోసం చేయాల్సిన ఖర్చు వివరాలను ఇప్పటికే ఆయా శాఖల అధికారులు ఆర్థికశాఖకు సమర్పించారు. నాలుగు నెలలకే దాదాపు రూ.లక్ష కోట్ల వరకు నిధులు కావాలని ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిసింది. దీనిని ఎలా కుదించాలన్న కోణంలో ఆర్థికశాఖ తర్జనభర్జన కూడా జరుపుతోంది. అయితే అందుకు తగ్గట్టుగా ఆదాయం కోసం ఇప్పటికే ఏడు ప్రధాన ఆదాయ వనరుల శాఖలతో ఆర్థికశాఖ సంప్రదింపులు జరిపింది. కీలకంగా వాణిజ్య పన్నుల శాఖ ద్వారా అదనపు ఆదాయాన్ని సమకూర్చాలని యోచిస్తుండగా వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని తెలిసింది. తొలి ఎనిమిది నెలల్లో వచ్చిన ఆదాయానికి మించి కొంత అదనంగా సమకూర్చేందుకు ఆ శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక కొత్త మద్యం పాలసీ ద్వారా భారీగా ఆదాయం సమకూరుతుందని భావిస్తుండగా, దరఖాస్తు రుసుము ద్వారా వచ్చిన రూ.1,700 కోట్లే ప్రస్తుత ఆదాయంగా చెబుతున్నారు. అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ఎంత అన్నది ఇంకా నిర్దిష్టంగా గణించలేదని, త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తయితే అసలు లెక్కలు తేలుతాయని అధికారులు చెబుతున్నారు. ఇక గనులు, అటవీ, రిజిస్ట్రేషన్లు వంటి శాఖల నుంచి కూడా భారీ ఆదాయం సమకూరే పరిస్థితి లేదని ఆర్థికశాఖ అంచనా వేస్తోంది. అయితే భూముల విలువ సవరించడం ద్వారా అదనపు ఆదాయం తప్పక సమకూరుతుందని ఆశిస్తున్నారు.

పలు జిల్లాల్లో భారీ వర్షం

- 4 రోజుల పాటు మోస్తరు వాన

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దక్షిణ ఒడిశా, ఉత్తర ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు ఐఎండి తెలిపింది. ఆవర్తన ప్రభావంతో బుధవారం తూర్పు గోదావరి జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం రూరల్‌లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోకి మోకాల్లోతు నీరు చేరింది. రాజమహేంద్రవరం హైటెక్ బస్టాండ్ వద్ద, మెయిన్ రైల్వేస్టేషన్ రహదారిలో భారీగా వర్షపు నీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దేవరపల్లి, పెరవలి, ఉండ్రాజవరం, గోపాలపురం, కోరుకొండ, రాజానగరం మండలాల్లో గంటన్నర పాటు భారీ వర్షం కురిసింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో సుమారు గంటకుపైగా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ఏలూరులో పలు పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆర్‌ఆర్‌పేట, శ్రీనివాస థియేటర్ రోడ్డు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముదినేపల్లి, కలిదండి, కుక్కునూరు తదితర ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురిసింది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. విజయవాడలో మోస్తరు వర్షం పడింది.

పిడుగుపాటుకు ఒకరు మృతి

పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం అంబడిపూడి గ్రామానికి చెందిన రైతు కూనిశెట్టి నారాయణ (35) తన పొలంలో పనిచేసేందుకు వెళ్లారు. వర్షం కురుస్తుండడంతో ఇంటికి బయలుదేరారు. దారి మధ్యలో అతనికి సమీపంలో పిడుగుపడడంతో అక్కడికక్కడే మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రైవేటు పాఠశాలల స్థాపనకు దరఖాస్తుల స్వీకరణ

- పాఠశాల విద్య డైరెక్టరు విజయరామరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నూతనంగా ప్రైవేటు పాఠశాలల స్థాపనకు పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఏర్పాటు కోసం డిసెంబరు 31లోపు దరఖాస్తులు సమర్పించాలని డైరెక్టరు విజయరామరాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పాఠశాల ఏర్పాటు చేసే ప్రాంతంలో విద్యార్థుల సంఖ్య, ఉన్న పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య, అవసరాన్ని బట్టి అనుమతులు ఇస్తామని పేర్కొన్నారు. జనవరి 26లోపు అనుమతులు జారీ చేస్తామని తెలిపారు. వీటితో పాటు ప్రభుత్వ పాఠశాలల అప్‌గ్రేడేషన్ చేసేందుకు కూడా దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను ప్రతిస్థాయిలో 7 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తామని తెలిపారు.

పూసపాటిరేగ పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులు

నడిపల్లిలో డయేరియా

- వికటించిన సూపర్ క్లోరినేషన్

ప్రజాశక్తి - పూసపాటిరేగ (విజయనగరం)

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం నడిపల్లిలో డయేరియా ప్రబలింది. క్లోరినేషన్ నీరు తాగిన 16 మంది వాంతులు, విరేచనాల బారినపడ్డారు. విషయం తెలుసుకున్న వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సోమ, మంగళవారాల్లో 16 మంది డయేరియా బారిన పడగా, మంగళవారం సాయంత్రం పదిమంది డిశ్చార్జి అయ్యారని పూసపాటిరేగ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రాజేష్‌వర్మ తెలిపారు. ప్రస్తుతం లంకలపల్లి కుశలమ్మ (60) విజయనగరం ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పూసపాటిరేగ ఆస్పత్రిలో పుల్ప నర్సింగరావు, కొల్లి బంగారి , ఐ. వైష్ణవి , శీల నాగ , శీలా సాయి భవాని చికిత్స పొందుతున్నారని డాక్టర్ రాజేష్ వర్మ తెలిపారు.

ఇటీవల గుర్ల మండలంలో డయేరియా ప్రబలి పలువురు మృతి చెందిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ అధికారులు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా నడిపల్లి గ్రామంలో కూడా ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ హేమంత్ ఆధ్వర్యాన రెండు రోజుల క్రితం వాటర్ ట్యాంక్‌లో సూపర్ క్లోరినేషన్ చేయించారు. అయితే క్లోరినేషన్ నీటిని 24 గంటలు వరకూ తాగకూడదని చెబుతున్నారు. ఈ విషయం గ్రామస్తులకు తెలియకపోవడంతో ఆ నీటిని వినియోగించారు. దీంతో మంగళవారం రాత్రి ఒకేసారి ఎనిమిది మంది డయేరియా బారిన పడ్డారు. సూపర్ క్లోరినేషన్ వల్లే డయేరియా ప్రబలిందని అధికారులు చెబుతున్నారు. మండల ప్రత్యేకాధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జోషఫ్‌తోపాటు ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ కవిత, డిఇ వైకుంఠనాయుడు, తహశీల్దార్ టి.గోవింద, ఎంపిడిఒ రాధిక గ్రామాన్ని సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టారు.

జాతీయ స్థాయి ఉద్యమం

- డివైఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షులు జాక్సి థామస్

ప్రజాశక్తి -కడప అర్బన్

కడప ఉక్కు కోసం, విభజన హామీల అమలు కోసం, దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ కోసం జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడతామని డివైఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షులు జాక్సీ థామస్ తెలిపారు. డివైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా కడపకు వచ్చిన ఆయన బుధవారం ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. అమెరికా నేతృత్వంలో పాలస్తీనా, క్యూబాపై జరుగుతున్న దాడులను, మారణహోమాన్ని ఖండిస్తున్నామన్నారు. క్యూబా, పాలస్తీనా దేశాలకు సంఘీభావం తెలుపుతున్నామన్నారు. దేశంలో నరేంద్ర మోడీ మూడు దఫాలుగా అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోయిందని తెలిపారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని, రైల్వేలో రిటైర్డ్ అయిన ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. దేశ వ్యాప్తంగా రైల్వేలో 14 లక్షల పోస్టులు ఖాళీలు ఉన్నాయంటూ చెబుతున్నారని, ఇటువంటి తరుణంలో యువతకు ఉద్యోగాలు కల్పించకుండా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాల భర్తీ కోసం యువత ఆశగా ఎదురు చూస్తోందన్నారు. ఖాళీ పోస్టుల భర్తీ చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రభుత్వం వంద రోజులు దాటినా నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. కడప ఉక్కు సాధనకు, విశాఖ ప్రయివేటీకరణ ఆపాలని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వై రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ పాల్గొన్నారు.

వరదల్లో దెబ్బతిన్న వ్యవసాయ పరికరాలకు పరిహారం ఇవ్వాలి

- ఎపి కౌలురైతు, ఎపి రైతు సంఘాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణానది, బుడమేరు వరదల్లో నష్టపోయిన కౌలు రైతులు, సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయ మోటార్లు, ఆయిల్ ఇంజిన్లు, వ్యవసాయ పరికరాలు ఎన్యూమరేషన్ చేసి పరిహారం ఇవ్వాలని ఎపి కౌలు రైతు సంఘం, ఎపి రైతు సంఘం డిమాండ్ చేశాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్‌ను బుధవారం కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. అసైన్డ్, లంక భూములు, ప్రభుత్వ పోరంబోకు, గ్రామ కంఠాలు వంటి భూముల్లో పంటలు వేసినప్పటికీ ఎన్యూమరేషన్ చేయలేదని, తక్షణమే ఆ భూముల్లో దెబ్బతిన్న పంటను ఎన్యూమరేషన్ చేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వరి పంటకు రూ.25 వేలు, కంద, పసుపు వంటి వాణిజ్య పంటలకు రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకూ పరిహారం పెంచాలని కోరారు. వరద ముంపునకు గురైన ఇళ్లకు విజయవాడ నగరంలో చెల్లించినట్లుగా గ్రామాల్లోనూ కనీసం రూ.25 వేలు చెల్లించాలని, రాజకీయ వివక్ష లేకుండా అందరినీ ఆదుకోవాలన్నారు. లంకల్లో ఇసుక మేట వేసిన భూములను ఎన్యూమరేషన్ చేసి నష్టపరిహారం పెంచి ఇవ్వాలని, మేట వేసిన ఇసుకను తొలగించడానికి ఎకరాకు 50 మంది కూలీలను ఉపాధి పథకంలో కేటాయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయశాఖ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో కొద్ది మొతాదులో కౌలు రైతుల పేర్లు నమోదు చేసినప్పటికీ, పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఇన్సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 కింద ఇ-వేలం విక్రయ నోటీసు
న్యూక్లియస్ శాటిలైట్ కమ్యూనికేషన్స్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
వేలం తేదీ & సమయం : శుక్రవారం, 29 నవంబర్, 2024 ఉ.11 నుండి మ.1 గంటల వరకు

గౌరవనీయమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, చెన్నై బెంచ్ వారు ఇన్సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 33 కింద సెప్టెంబర్ 12, 2023 నాటి ఉత్తర్వు ఆధారంగా **మెసర్స్ న్యూక్లియస్ శాటిలైట్ కమ్యూనికేషన్స్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ కోసం ఆదేశించినట్లు నోటీసు ఇవ్వబడింది మరియు శ్రీ.రామకృష్ణన్ సదాశివన్‌ను కార్పొరేట్ రుణదాత యొక్క లిక్విడేటర్‌గా నియమించింది. ఈ నోటీసు లిక్విడేటర్ నిర్వహించిన వేలం విక్రయానికి సంబంధించినది.

దయచేసి గమనించండి : ఇ-వేలం ద్వారా ఆస్తుల విక్రయం ఖచ్చితంగా **"ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" మరియు రికోర్స్ లేకుండా"** ప్రతిపాదికన నిర్వహించబడుతుంది.

తదుపరి, ఈ-వేలం యొక్క వివరణాత్మక నియమ & నిబంధనలు & ఆన్‌లైన్ వేలం విక్రయం యొక్క ఇతర వివరాలను కలిగిఉన్న వేలం ప్రక్రియ మెమోరాండం వెబ్‌సైట్ : https://nesl.co.in/auction-notices-under-ibc/ లోఅందుబాటులో ఉన్నాయి లేదా దిగువ పేర్కొన్న ఇ-మెయిల్ అడ్రస్‌లో లిక్విడేటర్‌ను సంప్రదించవచ్చు. తదుపరి వివరణల కోసం, సంబంధిత పార్టీలు లిక్విడేటర్ వారిని ఇక్కడ సంప్రదించవచ్చు: ఇ-మెయిల్ ఐడి : **nucleussatellitecomm@gmail.com** (లేదా) **sadasivanr@gmail.com.**

వేలం వేయబడుతున్న ఆస్తుల షెడ్యూల్ :

లాట్ నెం.	అసెట్	రిజర్వ్ ధర (రూ.)	ధరావత్తు (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)
ఎ	శ్రీసిటి, ప్లాట్ నెం.465, సిట్రస్ డ్రైవ్, మోపురుపల్లి, వరధయ్యపాలెం (మం), చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-517 541 వద్దగల లీజ్‌హోల్డ్ భూమి & ఫ్యాక్టరీ బిల్డింగ్ యొక్క స్థిరాస్తుల అమ్మకం.	13,50,00,000	1,35,00,000	2,00,000

*** రిజర్వ్ ధరకు అదనంగా వర్తించే జిఎస్టీ వసూలు చేయబడుతుంది.**

వేలం సమయాలు :

క్ర సం.	ఈవెంట్ వివరణ	తేదీ
1	వేలం ప్రకటన జారీ	31 అక్టోబర్, 2024
2	కాబోయే బిడ్డర్ ద్వారా 29ఏ అర్హత అండర్ టేకింగ్ మరియు కెవైసి పత్రాల సమర్పణ.	31 అక్టోబర్, 2024 నుండి 15 నవంబర్, 2024 వరకు.
3	అర్హత కలిగిన బిడ్డర్ యొక్క ప్రకటన (సమర్పించబడిన అర్హత పత్రాల & కెవైసి ఆధారంగా)	16 నవంబర్, 2024న లేదా అంతకు ముందు.
4	వేలం కింద ఉన్న ఆస్తులను తనిఖీ చేయడానికి అర్హత పొందిన బిడ్డర్‌లకు సమయం.	17 నవంబర్, 2024 నుండి 23 నవంబర్, 2024 వరకు (ఉ.10 నుండి సా. 5 గంటల వరకు లిక్విడేటర్ ముందస్తు అనుమతితో)
5	అర్హత కలిగిన బిడ్డర్లు బిడ్ ఫారం మరియు ఈఎండిని సమర్పించడానికి చివరి	26 నవంబర్, 2024
6	ఇ-వేలం తేదీ	29 నవంబర్, 2024

గమనిక : విజయవంతమైన వేలం బిడ్డర్ కోసం చెల్లింపు టైమ్‌లైన్‌లు - విజయవంతమైన వేలం బిడ్డర్ లిక్విడేటర్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేసిన తేదీ నుండి 90 రోజులలోపు బ్యాలెన్స్ సేల్ పరిశీలనను అందిస్తారు. 30 రోజుల తర్వాత కానీ 90 రోజుల ముందు చేసిన చెల్లింపులకు 12% వడ్డీ వర్తిస్తుంది. లెటర్ ఆఫ్ ఇంటెంట్ తేదీ నుండి 90 రోజులలోపు చెల్లింపు అందకపోతే అమ్మకం రద్దు చేయబడుతుంది.

తేదీ : 31 అక్టోబర్, 2024
ప్రదేశం : చెన్నై

సం/- రామకృష్ణన్ సదాశివన్
IBBI/IPA-001/IP-P00108/2017-18/10215
లిక్విడేటర్ - న్యూక్లియస్ శాటిలైట్ కమ్యూనికేషన్స్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ మెయిల్ : sadasivanr@gmail.com
కరస్పాండెన్స్ మెయిల్ : nucleussatellietcomm@gmail.com
చిరునామా : పాత నెం.22, కొత్త నెం.28, మెనోడ్ స్ట్రీట్, పురసవల్కం, చెన్నై-600 007. మొబైల్ నెం. 94444 55982

PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 44 సంచిక : 89 | విజయవాడ, గురువారం 31 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Thursday 31 October 2024 | Rs

కుల అసమానతలే కారణం
- చిన్నారులలో కుంగుబాటుపై తాజా అధ్యయనం
- సబ్-సహారన్ ఆఫ్రికాలో కంటే పరిస్థితి దారుణం

5

సర్వత్రా ఉత్కంఠ
- కోహ్లికి మళ్లీ ఆర్సీబీ పగ్గాలు
- ఇషాన్‌ను వదులుకున్న ముంబయి
- నేటితో ముగియనున్న గడువు

8

పునరావాసానికి ఎసరు



కేంద్రం ఆదేశాలే అమలు
టిడిపి కూటమి, వైసిపి సర్కారుల తీరిదే
నిర్వాసితులకు తీరని ద్రోహం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో సర్వస్వాన్ని కోల్పోతున్న నిర్వాసితులకు మొదటి నుండి అన్యాయమే జరుగుతోంది. తాజాగా ప్రాజెక్టు ఎత్తు విషయం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ప్రాజెక్టును 41.15 మీటర్ల ఎత్తుకు పరిమితం చేయడానికి అంగీకరించి ఆ మేరకు 12,250 కోట్ల రూపాయలను టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకుందని, ఫలితంగా రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని వైసిపి ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను తిప్పికొట్టడానికి టిడిపి కూటమి పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. పోలవరం ప్రాజెక్టును తొలుత నిర్దేశించిన విధంగా 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మిస్తే పెద్ద ఎత్తున భూభాగం ముంపునకు గురవుతుంది. నిర్వాసితుల సంఖ్య భారీగా పెరుగుతుంది. పునరావాసం కోసం అధికమొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుంది. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం పునరావాసంతో సహా ప్రాజెక్టు నిర్మాణానికయ్యే పూర్తి ఖర్చు కేంద్ర ప్రభుత్వమే భరించాల్సిఉందన్న సంగతి తెలిసిందే. అయితే, మొదటి నుండి కేంద్రం దీన్ని తిరస్కరిస్తూనేఉంది. పట్టుబటి పునరావాసానికి నిధులు సాధించాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు దానికి భిన్నంగా వ్యవహరిస్తు న్నాయి. కేంద్రం ఇచ్చిందే చాలన్నట్లుగా తలలూపు తున్నాయి. ఈ క్రమంలోనే నిర్వాసితుల సంఖ్యను పునరావాసం ఖర్చును తగ్గించి చూపే వ్యూహంలో భాగంగానే పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు అంశం ముందుకు వచ్చింది. అదీ ఇప్పటికిప్పుడు వచ్చింది కాదు. కేంద్రం ఆదేశాలను ప్రశ్నించలేని రాష్ట్ర ప్రభుత్వాల నిస్సహాయతే ఈ పరిస్థితికి కారణం. అయితే, అసలు వాస్తవం ఏమిటంటే ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్ల ఎత్తుకే పరిమితం చేసినా ముంపు మాత్రం 45 కాంటూరు వరకు ఉంటోంది. కొన్నేళ్లుగా గోదావరికి వస్తున్న వరదతో ఆ మేరకు గిరిజన అవాసాలు మునిగిపోతున్నాయి. నిర్వాసితులుగా మారుతున్నారు. గుట్టలు, కొండలెక్కి ప్రాణాలను కాపాడుకుంటున్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, వీరందరికి పునరావాసం కల్పించాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు కారణాలు ఏవైనా గిరిజనులకు ద్రోహం చేస్తున్నాయన్న అభిప్రాయం పరిశీలకుల్లో వ్యక్తమవుతోంది.

ఏం జరిగింది...?

పునరావాసం కోసం సుమారు రూ.33 వేల కోట్ల అవసరం ఉంటుందని 2014-2019 మధ్య టిడిపి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఆ నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి చేయడంకానీ, పునరావాసం పనులు చేపట్టడం కానీ చేయలేదు.డయాఫ్రం వాల్ , క్రస్ట్ గేట్ల నిర్మాణం వంటి పనులను చేపట్టింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు అథారిటీ సూచన మేరకు ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మిస్తామని, మొదటి దశలో 41.15 మీటర్ల ఎత్తుకు, రెండవ దశలో 45.72 మీటర్ల పూర్తిఎత్తుకు నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొంది. ఇదే అంశాన్ని కేంద్రానికి కూడా ప్రతిపాదించిందని టిడిపి ప్రస్తుతం ఆరోపిస్తోంది. తాజాగా కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనల మేరకే నిధులు విడుదల చేశారన్నది టిడిపి వాదన! ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు కుదించడానికి టిడిపి కూటమి ప్రభుత్వం ఒప్పుకుందని, ఫలితంగా ప్రాజెక్టు బ్యారేజి స్థాయికి పరిమితమవుతుందని, సంవత్సరంలో వంద రోజులు మాత్రమే నీటిని నిలువ ఉంచడం సాధ్యమవుతుందని ఫలితంగా రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని వైసిపి విమర్శిస్తోంది, అయితే, తమ హయంలో ఏం జరిగిందన్న విషయాన్ని వైసిపి నాయకులు చెప్పడం లేదు. ఈ ఆరోపణల్లోనూ గిరిజనులను, వారికి కలుగుతున్న కష్టాన్ని రెండు పక్షాలు విస్మరిస్తున్నాయి.

45.72 మీటర్లకే నిర్మిస్తాం...
తొలిదశలో 41.15 మీటర్లే : మంత్రి నిమ్మల

పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో తాము రాజీ పడటం లేదని 45.72 మీటర్ల ఎత్తు నిర్మిస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుధవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మీడియాతో మిగతా 6లో

కృష్ణా-గుంటూరు పిడిఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావు
- బలపరిచిన ప్రజా సంఘాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణా-గుంటూరు శాసనమండలి పిడిఎఫ్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పోటీ చేయనున్నారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లు, ప్రజా సంఘాలు బలపరిచాయి. తూర్పు-పశ్చిమగోదావరి పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ వి బాలసుబ్రమణ్యం విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో బుధవారం జరిగిన సదస్సులో లక్ష్మణరావు అభ్యర్థిత్వాన్ని ప్రకటించారుఈ సందర్భంగా ఐ వెంకటేశ్వరరావు, వి బాలసుబ్రమణ్యం, కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. 2007 శాసనమండలి పునరుద్ధరణ నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, కార్మిక ప్రజల హక్కులను కాపాడేందుకు అత్యంత నిజాయతీగా, నిబద్ధతతో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను ప్రజల ముందుకు తీసుకొచ్చామని చెప్పారు. చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, వి బాలసుబ్రమణ్యంతో పాటు వివిధ రంగాల్లో నిష్ణాతులైన 13 మంది పిడిఎఫ్ తరపున ఎమ్మెల్సీలుగా పనిచేశారని వెల్లడించారు. శాసనమండలి వేదికగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, అంగన్‌వాడీ, విద్యార్థుల తరపున శాసనమండలిలో గళమెత్తడంతో పాటు మండలి వెలుపల వారి ఉద్యమాలకు మద్దతు తెలిపామని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఉన్న ప్రమాణాలను శాసనమండలిలో తాము పాటించామని చెప్పారు. ప్రజల పక్షాన, ప్రజల కోసం పనిచేస్తూ ఎలాంటి సొంత లాభం లేకుండా పనిచేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులందరూ తమ ఓట్లను నమోదు చేసుకుని లక్ష్మణరావుకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా మేధావుల ఎన్నికలుగా పట్టభద్రుల ఎన్నికలు జరగాలని మిగతా 6లో

వరద బాధితులకు పరిహారంపై అధికారులతో సచివాలయంలో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

15 రోజుల్లో పూర్తి చేయాలి

వాహనదారులకు బీమా చెల్లింపుపై సిఎం ఆదేశం
బుడమేరు వరద ముంపు పరిహారంపై సమీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బుడమేరు వరదల్లో నష్టపోయిన వాహనదారులకు బీమా చెల్లింపునకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను 15 రోజుల్లో పూర్తి చేయాలని బీమా సంస్థల ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వరద బాధితులకు పరిహారంపై అధికారులతో సచివాలయంలో బుధవారం సమీక్షించారు. అదేవిధంగా వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందించాలనే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని, చివరి బాధితుడి వరకూ ప్రభుత్వ సాయం చేరుతుందన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో నష్టపోయిన వాహనదారులకు 262 పెండింగ్‌లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విశాఖలో నెల రోజుల వ్యవధిలోనే బీమా సొమ్ము అందించామని, ఈ తరహాలో ఇప్పుడు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. నష్టపరిహారం పొందిన లబ్ధిదారుల జాబితాలను వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలని సూచించారు. భవిష్యత్తులో విజయవాడకు వరద ప్రమాదం లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి తక్షణమే డిపిఆర్‌ను సిద్ధం చేయాలన్నారు. కాల్వ కట్టలకు, కరకట్టలకు గండ్లు పడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు సంబంధించి కేంద్రం నుంచి నిధులు గ్రాంటు రూపంలో వస్తాయని, ఆ నిధులు సద్వినియోగం చేసుకుని వరద ముంపు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆపరేషన్ బుడమేరులో భాగంగా ఆ ప్రాంత ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలించి వారికి శాశ్వత పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వరదల్లో దెబ్బతిన్న చిరువ్యాపారులకు చెల్లించాల్సిన పరిహారాన్ని తక్షణం విడుదల చేయాలని సూచించారు. అయితే 4,21,698 మందికి రూ.625 కోట్లు పరిహారం పంపిణీ చేసినట్లు అధికారులు సిఎంకు వివరించారు. కేవలం 70 మందికి మాత్రమే ఇంకా పరిహారం అందలేదని, వారి బ్యాంక్ ఖాతాలు యాక్టివ్‌గా లేనందున ఈ సమస్య వచ్చిందని చెప్పారు.

టిటిడి చైర్మన్‌గా బిఆర్ నాయుడు
- 24 మందితో బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలక మండలి అధ్యక్షులుగా టివి-5 చైర్మన్ బిఆర్ నాయుడును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌తో పాటు 24 మందిని పాలకమండలి సభ్యులుగా పేర్లను ప్రకటించింది. తెలంగాణా రాష్ట్రం నుంచి ఐదుగురు, కర్ణాటక నుంచి ముగ్గురు, తమిళనాడు నుంచి ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఒక్కొక్కరి చొప్పున అవకాశం కల్పించింది.

పాలకమండలి సభ్యులు వీరే..

జ్యోతుల నెహ్రూ - జగ్గంపేట ఎమ్మెల్యే , ప్రశాంతి రెడ్డి - కోవూరు ఎమ్మెల్యే, ఎమ్మెస్.రాజు - మడకశిర ఎమ్మెల్యే, పనబాక లక్ష్మి, జి.నర్సిరెడ్డి, సాంబశివరావు (జాస్తి పూర్ణ), నన్నపనేని సదాశివరావు, కృష్ణమూర్తి, కోటేశ్వరరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, జంగా కృష్ణమూర్తి, ఆర్.ఎన్.దర్శన్, జస్టిస్ హెచ్.ఎల్.దత్, ఎం. శాంతారామ్, పి.రామ్మూర్తి, తమ్మిశెట్టి జానకిదేవి, బొంగునూరు మహేందర్‌రెడ్డి, అనుగోలు రంగశ్రీ, బూరగపు ఆనందసాయి, సుచిత్రా ఎల్లా , నరేష్ కుమార్ , డా.ఆదిత్ దేశాయ్, సౌరభ్ హెచ్.బోరా

భూ కుంభకోణంపై సమగ్ర విచారణ
- సిట్టింగ్ జడ్జితో జరిపించండి
- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన ఫ్రీ హోల్డ్‌కి మార్చిన, ఇతర అన్ని రకాల ప్రభుత్వ, అసైన్డ్ భూ వివాదాలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అక్రమంగా, దౌర్జన్యంగా వేలాది ఎకరాల పేదల భూములు, ప్రభుత్వ భూములు అక్రమణలకు గురయ్యాయనిఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. అనేక చోట్ల పేదల పోరాడుతున్నారని, జగనన్న ఇళ్ల కాలనీల పేరిట భూ సమీకరణలో అనేక కుంభకోణాలు చోటు చేసుకున్నాయని వివరించారు. మదనపల్లిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి వందలాది ఎకరాల పేదల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం ఒక ఐఎఎస్ ఉన్నతాధికారితో విచారణకు ఆదేశించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇదే పద్ధతిలో రాష్ట్రంలో పెద్దఎత్తున భూ ఆక్రమణలు జరిగాయని, ముఖ్యమంత్రి ఉన్నత అధికారులతో సమీక్షలు చేసి ఆగస్టు ఐదు నాటికి అన్ని జిల్లా కలెక్టర్లు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించిన విషయాన్ని లేఖలో ఆయన ప్రస్తావించారు. అయితే, మూడు నెలలు గడుస్తున్నా ఈ విషయమై పురోగతి లేదని తెలిపారు. పార్టీలు, రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని డిమాండు చేశారు. 2017లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విశాఖ పరిసర ప్రాంతాల్లో 12 మండలాల్లో ప్రభుత్వ భూమి, పేదల భూమి వేలాది ఎకరాలు ఆక్రమణ, టాంపరింగ్‌కు గురయ్యినట్టు 2018 జనవరిలో నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ నివేదికను వైసిపి ప్రభుత్వం బయటపెట్టలేదని, 49 మంది ఉన్నతాధికారులకు ఇందులో పాత్ర ఉన్నట్లు చెప్పినా ఎటువంటి చర్యా తీసుకోలేదని వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ పట్టణాలు, నగరాల్లో స్థానిక శాసనసభ్యులు, వారి బంధువులు, అనుయాయులు భూములు ఆక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారని వార్తలు వచ్చాయని పేర్కొన్నారు. సిపిఎం, వామపక్షాలు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాటిపై ఆందోళన చేసినా ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సిట్ నివేదికలను వెంటనే బహిరంగ పర్చాలని కోరారు. అలాగే ఆక్రమణలకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అక్కడే భూమిలేని దళితులకు, పేదలకు పంచాలని, ఆక్రమణకు పాల్పడినవారు ఎంతటివారైనా, వారిపైనా సంబంధిత ఉన్నత అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది..

ఎన్‌టిఆర్ జిల్లా విస్సనపేటలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

విద్యారంగ సమస్యలపై
గళమెత్తిన విద్యార్థి లోకం

- రాష్ట్ర వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు
- 6న కలెక్టరేట్ల వద్ద ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

విద్యారంగ సమస్యలపై విద్యార్థి లోకం గళమెత్తింది. తల్లికి వందనం, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా కాస్మోటిక్స్, మెస్‌ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేసింది. జిఒ నంబర్ 77 రద్దు చేయాలని, పిజి విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం కల్పించాలని నినదించింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. పై సమస్యలపై నవంబర్ 6న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాను నిర్వహించనున్నారు.

విజయనగరంలో నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు ర్యాలీ చేపట్టారు. ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. నలుగురు ఎస్ఎఫ్ఐ నాయకులను బలవంతంగా లాక్కెళ్లి ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విద్యార్థులంతా ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతినిచ్చారు. అరెస్టయిన నాయకులను విడుదల చేశారు.

అల్లూరి జిల్లా అరకులోయ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సంఘం జిల్లా అధ్యక్షులు కె.కార్తీక్ మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల్లో హెల్త్ అసిస్టెంట్లను మిగతా 6లో

టిబి కేసులు
భారత్‌లోనే అత్యధికం

- 2023లో 26 శాతం కేసులు నమోదు : డబ్ల్యుహెచ్ఓ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో క్షయవ్యాధి (టిబి) కేసులు పెరిగాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) స్పష్టం చేసింది. ఈ మేరకు డబ్ల్యుహెచ్ఓ తన తాజా నివేదికలో వెల్లడించింది. 2023లో సుమారుగా 82 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని పేర్కొంది. 1995 నుండి చూసినట్లైతే ఇంత అత్యధిక సంఖ్యలో నమోదవడం ఇదే. 2022లో 75లక్షల కేసులు నమోదయ్యాయి. డబ్ల్యుహెచ్ఓ గ్లోబల్ ట్యూబర్ క్యులోసిస్ రిపోర్ట్-2024 ప్రకారం 2023లో ఇండియాలో 26శాతం టిబి కేసులు నమోద య్యాయి. ఆ తరువాత స్థానాల్లో ఇండోనేషియా (10 శాతం), చైనా (6.8 శాతం), ఫిలిప్పీన్స్ (6.8 శాతం), పాకిస్తాన్ (6.3 శాతం) ఉన్నాయి. కొత్త కేసుల్లో 55 శాతం మంది పురుషులు, 33 శాతం మంది మహిళలు, 12 శాతం మంది పిల్లలు ఈ వ్యాధి బారిన పడ్డారని నివేదిక స్పష్టం చేసింది. అంటు వ్యాధి సంబంధిత మరణాల్లో ప్రధాన కారణమైన క్షయ నిర్మూలనకు తక్షణ చర్యలు అవసరమని డబ్ల్యుహెచ్ఓ పేర్కొంది. టిబి కేసులు ఎక్కువగా నమోదైన 30 దేశాల్లోని జనాభాను ఈ వ్యాధి చాలా తీవ్రంగా ప్రభావితం చేసిందని నివేదిక పేర్కొంది. ఆ దేశాల్లో అంగోలా, బంగ్లాదేశ్, బ్రెజిల్, కంబోడియా, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, చైనా, కాంగో, ఉత్తర కొరియా, డిఆర్ కాంగో, ఇథియోపియా, ఇండియా, ఇండోనేషియా, కెన్యా, లెసోతో, లైబీరియా, మొజాంబిక్, మయన్మార్, నమీబియా, నైజీరియా, పాకిస్థాన్, పాపువా న్యూ గినియా, ఫిలిప్పీన్స్, రష్యా, సియెర్రా లియోన్, దక్షిణాఫ్రికా, థాయిలాండ్, టాంజానియా, వియత్నాం, జాంబియా, జింబాబ్వేలు వున్నాయి. నిధుల లేమి వంటి నిరంతర సవాళ్లు క్షయ వ్యాధిని ఎదుర్కోవడంలో ప్రపంచ ప్రయ త్నాలకు ఆటంకం కలిగిస్తున్నాయని డబ్ల్యుహెచ్ఓ నివేదిక పేర్కొంది. టిబితో చనిపోయిన కేసులు 2022లో 10.32 లక్షలు వుండగా, 2023లో 10.25 లక్షలకు తగ్గాయి. టిబితో బాధపడుతున్న వారి సంఖ్య కోటీ 80లక్షలకు పెరిగింది. టిబి కేసుల పెరుగుదలపై డబ్ల్యుహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ గాబ్రియేసస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "టిబి ఇప్పటికీ చాలా మందిని చంపుతోంది. అనారోగ్యానికి గురిచేస్తోంది. ఆ వ్యాధిని నిరోధించడానికి, గుర్తించడానికి, చికిత్సకు సాధనాలు వున్నప్పుడు కూడా ఇలా జరగడం ఆందోళనకరమని అన్నారు. టిబిని ఎదుర్కోవడానికి అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, ఈ దిశగా దేశాలు తమ బాధ్యతలు గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.

జనవరి 5న గ్రూప్-2 మెయిన్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహణ తేదీలను వెల్లడించింది. జనవరి 5న పరీక్ష నిర్వహిస్తామని కమిషన్ కార్యదర్శి జె ప్రదీప్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం ఉమ్మడి 13 జిల్లాల్లో జరిగే ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది అభ్యర్థులు హాజరవుతారని పేర్కొన్నారు. డిఎస్‌సి, పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ఈ తేదీలను ప్రకటించినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం కమిషన్ వెబ్‌సైట్ psc.ap.gov.inను సందర్శించాలని సూచించారు. గత ఏడాది డిసెంబర్‌లో 899 పోస్టులతో గ్రూప్ - 2 నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఫిబ్రవరిలో గ్రూప్ - 2 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వం మారడం, నాటి ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ రాజీనామాతో మెయిన్స్ ప్రక్రియ నిలిచింది. నూతన ఛైర్మన్‌గా అనూరాధ బాధ్యతలు స్వీకరించడంతో గ్రూప్ 2 మెయిన్స్‌కు తేదీని నిర్ణయించారు.

బాణసంచా కేంద్రంలో పేలుడు

- పిడుగు పడడంతో ఘోరం
- ఇద్దరు మహిళల మృతి
- ఐదుగురికి తీవ్రగాయాలు
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం : సిఎం

ప్రజాశక్తి- ఉండ్రాజవరం(తూర్పు గోదావరి జిల్లా)

తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెం బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. తయారీ కేంద్రం చెంతనగల కొబ్బరి చెట్టుపై పిడుగు పడడంతో ఈ ప్రమాదం సంభవించింది. సూరారావుపాలెం - కాల్దారి రహదారిలో సాయి ఫైర్ వర్క్ పేరుతో వేగరోతు రామశివాజీ బాణసంచా తయారీ కేంద్రాన్ని రెండేళ్లుగా నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రంలో బుధవారం శివాజీ, ఆయన భార్య శ్రీవల్లి, మరో 13 మంది కార్మికులు బాణసంచా తయారు చేస్తుండగా భారీవర్షం పడింది. సమీపంలోని కొబ్బరి చెట్టుపై పిడుగు పడటంతో, బాణసంచా కేంద్రంలో పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో శివాజీ భార్య శ్రీవల్లి (35), పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం రావిపాడుకు చెందిన గుమ్మడి సునీత (38) సజీవ దహనమయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వకు చెందిన కమిడి కుమారి, చుక్కా పెద్దింట్లు, పెంటపాడు మండలం రావుపాడుకు చెందిన మందలంక కమలరత్నం, శీలం లక్ష్మి, జంగారెడ్డి గూడేనికి చెందిన విప్పర్తి వెంకటేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డారు. వర్షం కారణంగా అంబులెన్స్ రావడానికి ఆలస్యం కావడంతో అప్పటికే అక్కడికి చేరుకున్న ఉండ్రాజవరం ఎస్ఐ జి.శ్రీనివాస్ తన వాహనంలో ఐదుగురు క్షతగాత్రులను తణుకు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రాథమిక చికిత్స అనంతరం అక్కడి నుంచి ఏలూరులోని ఆశ్రం ఆస్పత్రికి తరలించారు. ఘటనా ప్రాంతాన్ని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, కొవ్వూరు ఆర్‌డిఒ రాణిసుస్మిత పరిశీలించారు. తయారీ కేంద్రానికి అనుమతులు ఉన్నాయని, బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని జెసి తెలిపారు.

మహిళల మృతి పట్ల సిఎం విచారం

ఇద్దరు మహిళలు మరణించడం పట్ల సిఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన వెగిరోతు శ్రీవల్లి, గుమ్మడి సునీత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన ఐదుగురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులను సిఎం పేర్కొన్నారు. ఈ ఘటన పట్ల రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

మాకు న్యాయం చేయండి
- గ్రీవెన్స్‌లో మంత్రి నిమ్మలకు పోలవరం నిర్వాసితుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు టిడిపి కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ నిర్వహించి వినతులు స్వీకరించారు. పోలవరం ముంపు గ్రామాల్లో భాగంగా తమ ఊరును ఖాళీ చేసి ఇళ్లను కోల్పోయామని అల్లూరి జిల్లా దేవీపట్నం మండలానికి చెందిన నిర్వాసితులు మంత్రి ముందు వాపోయారు. ఇళు విడిచి పెట్టి నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ పరిహారం అందలేదని, వైసిపి అనుచరులకు మాత్రం వెంటనే మంజూరు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోలేదని తెలిపారు. తమకు రావాల్సిన పరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. వీటితో పాటు పలు సమస్యలపై మంత్రికి బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, ట్రైకార్ చైర్మన్ బి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంపాదకీయం

వెలుగులు నిండాలి

దీపావళి అంటేనే వెలుగుల పండగ! చీకట్లను చీల్చుకుని వికసించే వెలుతురు కిరణాల పండగ. అజ్ఞానాన్ని అంతం చేసి అంతులేని విజ్ఞాన ప్రయాణంవైపు అడుగులు వేయించే పండగ! చుట్టూ చీకట్లు కమ్ముకున్న వేళ మిరిమిట్లు గొలిపే వెలుగు నుండి ప్రపంచాన్ని చూడటం ఎంత బాగుంటుంది! దీపావళి అంటే అందుకేనేమో ఆబాలగోపాలానికి అంత ఉత్సాహం! అంత ఆనందం! కానీ, ఆ దీపాలే లేకపోతే...! ఊహించుకోవడానికే భయంగా ఉంది కదూ! ఆదిమ మానవుడు తొలి అడుగులు వేసే క్రమంలో నిప్పును చూడకపోయి ఉంటే, చూసినా గుర్తించగలిగే జ్ఞానం లేకపోయి ఉంటే.. ఏం జరిగిఉండేది? తొలిసారి నిప్పును చూసిన క్షణం నుండి రాజేయడం, నూనెలతో దీపాన్ని వెలిగించడం ... ఈ పరిణామ క్రమానికి ఎంత కాలం పట్టి ఉంటుంది? మానవ జీవన చరిత్రలో ఎన్ని శతాబ్దాలు, సహస్రాబ్దాలు గడిచిపోయి ఉంటాయి? అక్కడి నుండి విద్యుచ్ఛక్తిని కనుగొనేంత వరకు సాగిన మానవ ప్రయాణంలో మలుపులు ఎన్నో! విద్యుత్‌ను కనుగొనడమే ఒక అద్భుతమైతే, ఆ తరువాత నాగరికత పురోగమిస్తున్న తీరు, ఎదుర్కొంటున్న వైఫల్యాలు, సాధిస్తున్న విజయాలు మహాద్భుతాలు! మరో మాటలో చెప్పాలంటే దీపం లేనిదే నాగరికత లేదు. అభివృద్ధి లేదు! మానవ మేథస్సు సృష్టించే ఆవిష్కరణలే నవ జ్యోతులు... నూతన కాంతులు! మానవాళికి నిత్య దీపాల వెలుగులు!!

ఎప్పుడు మొదలైందో, ఎక్కడ మొదలైందో తెలియదు కానీ, వెలుగుల పండగ కాస్తా చెవులు పిక్కటిల్లే శబ్దాడంబరంగా మారిపోయింది. ఉత్సాహాల సంబరం కాస్తా కాలుష్య కాసారంగా మారుతోంది. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ప్రతి ఏడాది చోటుచేసుకుంటున్న ఉత్పాతమే దీనికి నిదర్శనం. అనేక ఇతర అంశాలతో పాటు, దీపావళి నాడు విడుదలయ్యే కాలుష్యం ఊపిరికూడా పీల్చుకోలేని దుస్థితికి ఢిల్లీ ప్రజలను చేరుస్తోంది. ఊపిరితిత్తులను కబళించే విషవాయువుల రక్కసిని అంతం చేయడానికి ఢిల్లీ ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. స్పందించి, సహకరించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటోంది. దీపావళి కాలుష్యం గురించి కొన్ని దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా ఎన్నో అధ్యయనాలు జరుగుతున్నాయి. వాటి సారాంశం ఒక్కటే! 1990వ దశకంతో పోలిస్తే బాణాసంచా తయారీలో ప్రస్తుతం ఎన్నో మార్పులు రావడంతోపాటు శబ్ద, వాయు కాలుష్యాలు గణనీయంగా పెరగుతున్నాయి. ఐఐటి ఢిల్లీ,ఐఐటి కాన్పూర్‌లతో పాటు డబ్ల్యుహెచ్‌ఓ చేసిన అధ్యయనాలు సాధారణ రోజులతో పోలిస్తే దీపావళినాడు దేశ రాజధానిలో పది రెట్లు ఎక్కువగా వాయు, శబ్ద కాలుష్యాలు నమోదయ్యాయి. దీపావళి తరువాత మరికొన్ని రోజులు కూడా ఇదే దుస్థితి కొనసాగుతోంది. ఈ స్థాయిలో కాకపోయినా దేశ వ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి. కొన్ని సంవత్సరాల క్రితం ఎయిమ్స్ చేసిన అధ్యయనంలో దీపావళి సమయంలో శ్వాసకోస వ్యాధుల సమస్యలతో ఆస్పత్రులలో చేరుతున్న వారి సంఖ్య దేశ వ్యాప్తంగా సగటున 20 నుండి 30శాతానికి పెరుగుతోంది.

ప్రమోదం కాస్తా, ప్రమాదంగా మారతున్న తీరుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే! సమస్య తీవ్రతను గుర్తించిన అత్యున్నత న్యాయస్థానం ఒకటికి, రెండు సార్లు స్పష్టమైన దిశానిర్దేశం చేసింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలూ ఉన్నాయి. కానీ, వాటిని అమలు చేయాల్సిన ప్రభుత్వాల్లోనే చిత్తశుద్ధి కొరవడింది. మాములు బాణాసంచాల ధరలే సామాన్యులకు అందుబాటులో లేవు. గ్రీన్ క్రాకర్స్ వంటి ప్రత్యామ్నాయాల ధరల సంగతి చెప్పనవసరం లేదు. మరోవైపు పాలకులే బోడిగుండుకు, మోకాలుకు ముడిపెడుతూ మూఢత్వాన్ని, మూర్ఖత్వాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. వారిని వెనుక నుండి నడిపించే సంఘాలు, సంస్థలైతే మరింత బాహాటంగానే ఉన్మాదపు అంధకారాన్ని వెదజల్లుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాలి. విజ్ఞానపు దివ్వెలను ప్రతి ఇంటా వెలిగించాలి. ప్రతి ఒక్కరి మస్తిష్కాలలో చైతన్యపు జ్వాలలు రగిలించాలి. ప్రతి మహిళా అభినవ సత్యభామలై తిమిరాసురులపై పోరుకు కదలాలి! అదే, మానవాళికి నిజమైన విజయం! దీపావళి అందించే సందేశం అదే! అప్పుడే భూగోళం నవకాంతులు వెదజల్లే దీపమాలగా నిలుస్తుంది. భావి తరాలకు భద్రతను ఇస్తుంది.

మహనీయుని మాట

మన భవిష్యత్తుకు మనమే రూపు రేఖలు దిద్దుకోవాలి.

- విలియం షేక్‌స్పియర్, ప్రపంచ ప్రసిద్ధ నాటక రచయిత.

విశ్లేషణ

సైన్స్, విద్యుత్తు - లెనిన్

ప్రబీర్ పుర్కాయస్థ

ఈ సంవత్సరానికి లెనిన్ అమరుడై నూరేళ్లు అవుతున్నది. లెనిన్‌ను స్మరించుకోవడం అంటే సోవియట్ యూనియన్ గురించి, బోల్షివిక్ విప్లవం గురించి, ఒక కొత్త సామాజిక క్రమం గురించి, వలస పాలనల విముక్తి గురించి, శ్రామికులకు ఉత్పత్తి సాధనాల మీద ఆధిపత్యం గురించి మాట్లాడుకోవడం. అయితే ఇప్పుడు ఆ విషయాలు ప్రస్తావించడం లేదు. లెనిన్ చేసిన కృషిలో చాలా మందికి అంతగా తెలియని రెండు విభిన్న అంశాలున్నాయి. అవి 1. విద్యుత్ రంగం, దాని సామాజిక పాత్ర 2. సైన్స్ తాత్వికత. ఈ రెండు విషయాలలో లెనిన్ సొంత అభిప్రాయాలను కలిగి ఉండటమే కాదు, నాటి తరాల అభిప్రాయాలను మలచడంలో కీలక పాత్ర వహించాడు. ఇప్పటికీ, లెనిన్ అభిప్రాయాలకు ఒక ప్రాసంగికత ఉంది.

సోవియట్ యూనియన్‌లో జరగాల్సిన పారిశ్రామిక అభివృద్ధిని, వ్యవసాయక అభివృద్ధినీ ఆయన విద్యుత్‌తో ముడిపెట్టి చూశాడు. సోవియట్లూ, విద్యుదీకరణా జత కలిస్తే, అది సోషలిజమే అని ఆయన ప్రకటించాడు. ఇదొక నినాదం కాదు. ఆర్థిక వ్యవస్థకు, ఉత్పత్తి శక్తులకు, విజ్ఞాన శాస్త్రానికి మధ్య ఉండే ఒక లోతైన సంబంధంగా ఆయన దీన్ని చూశాడు. శాస్త్ర సాంకేతికాలకు, ప్రజా సంఘాలకు (సోవియట్లు) మధ్య సంబంధంగా కూడా చూశాడు. ఇది మొదటిది.

ఇక రెండవది క్వాంటం, సాపేక్షతా సిద్ధాంతాలు. అప్పుడప్పుడే ముందుకు వచ్చిన నూతన భౌతిక శాస్త్ర సిద్ధాంతాలు ఇవి. అప్పటి సాంప్రదాయక భౌతిక శాస్త్రానికే కాక, తత్వ శాస్త్రాలకు కూడా ఇవి సవాలు విసిరాయి. దీంతో అప్పటి తత్వవేత్తలలో చీలికలు వచ్చాయి. చాలామంది మార్క్సిస్టులు కూడా సాపేక్ష సిద్ధాంతాలను, క్వాంటం యాంత్రిక శాస్త్రాన్ని బూర్జువా పెడ ధోరణిగా చూశారు. అయితే లెనిన్ గతితార్కిక భౌతిక వాద చట్రం లోకి వీటిని ఏ విధంగా తేవాలి అనేది ఆలోచించడమే కాక, అసలు ఈ చట్రాన్ని కూడా ఏ విధంగా విస్తరించవచ్చో ఆలోచించాడు. 'భౌతిక వాదము-అనుభవవాద విమర్శ' అనే ప్రఖ్యాత పుస్తకంలో కానీ, సొంత నోట్స్‌గా రాసుకున్న 'ఫిలసాఫికల్ నోట్‌బుక్'లో గాని ఇవి కనిపిస్తాయి. కానీ లెనిన్ 53 ఏళ్ళ వయసుకే చనిపోవడంతో, ఆ ఆలోచనలు అసంపూర్ణంగా ఆగిపోయాయి.

> విద్యుత్ రంగంలో నెహ్రూ ఆలోచనలు, సోషలిస్టుల, కమ్యూనిస్టుల ఆలోచనలు, అలాగే అంబేద్కర్ దార్శనికత కలవడం చూస్తాం. నెహ్రూ, అంబేద్కర్‌లు విద్యుత్ రంగాన్ని, హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులను దేశాభివృద్ధికి కీలకమైనవిగా చూశారు. బృహత్తర ప్రాజెక్టులకు ప్రత్యామ్నాయంగా అనేక చిన్న చిన్న ప్రాజెక్టులు, చిన్న చిన్న పరిశ్రమలు కూడా ఉండాలని తర్వాత నెహ్రూ భావించాడు. కానీ పెద్ద ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలన్నాడు. 1948 లోనే అంబేద్కర్ భారత విద్యుత్ చట్టానికి రూపకల్పన చేశాడని చాలామందికి తెలియదు.

ఇప్పుడు విద్యుదీకరణ కథ గురించి రేఖామాత్రంగా పరిశీలిద్దాం. 1918లో బోల్షివిక్ విప్లవం జరిగినప్పుడు, రష్యాలో ఉత్పత్తి అయిన విద్యుత్ శక్తి 4.5 మెగావాట్లే. అది మహా అంటే కొన్ని నగరాలకు సరిపోయేది. అయితే, విద్యుదీకరణ జరగకుండా పరిశ్రమలు గానీ, వ్యవసాయం కానీ ముందుకు పోలేవు. నీటిపారుదల వ్యవస్థలు ముందుకు పోవాలన్నా, వ్యవసాయానికి పనిముట్లు తయారు కావాలన్నా విద్యుత్ శక్తి ఉండాల్సిందే. వీటన్నింటికీ అవసరమైన యంత్రాలను దిగుమతి చేసుకోవడం కాదు, వాటిని ఉత్పత్తి చేసుకోవాలి. అందుకే సోవియట్ల శక్తికి తోడుగా విద్యుదీకరణ జరిగితేనే సోషలిజమైనా, కమ్యూనిజమైనా అని లెనిన్ భావించాడు. పారిశ్రామికీకరణ మొదట జరగాల్సింది విద్యుత్ రంగంలోనే. శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు ముందుకు తెచ్చిన దేశవ్యాప్త విద్యుదీకరణ పథకాలకు కమ్యూనిస్టు పార్టీ ఆమోద ముద్ర వేసింది. కొమిన్‌టన్ మూడో కాంగ్రెస్ (జులై 19-21)లో బోల్షివిక్ విప్లవానికి, దేశ విద్యుదీకరణ ఎంతో ముఖ్యం అన్న అవగాహనను లెనిన్ పునరుద్ఘాటించాడు. అలాగే, వ్యవసాయాన్ని పునర్వ్యవస్థీకరించగలిగిన ఒక విస్తృతమైన యంత్ర పరిశ్రమ ఉండాలని, సోషలిజానికి అవసరమైన ఒక భౌతిక ప్రాతిపదికను అది సమకూరుస్తుందని ఆయన భావించాడు. రష్యాలో ఉన్న, 200 మంది ఉద్దండ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు వ్యవసాయ శాస్త్రవేత్తల వైజ్ఞానిక కృషితో విద్యుదీకరణ ప్రణాళికకు పూనుకున్నాడు. ఇందుకోసం 1921లో 'ఆల్ రష్యా ఇంజనీర్స్ కాంగ్రెస్'ను నిర్వహించాడు. అందులో ఈ ప్రణాళిక సంపూర్ణంగా చర్చించబడిన తర్వాతే, ప్రభుత్వ ఆమోదానికి వెళ్ళింది.



కానీ, బూర్జువా పండితులు, ఆధునికానంతర వాదులు (పోస్ట్ మాడ్రనిస్టులు), లెనిన్‌ను ఒక యాంత్రిక భౌతికవాదిగా చిత్రించే ప్రయత్నం చేశారు. సైన్సును సాంకేతిక వినియోగాలకే లెనిన్ కుదిస్తున్నట్టుగా చెప్పుకొచ్చారు. కానీ సాంకేతిక పనివారికి, రైతులకు మధ్య ఒక గట్టి సంబంధాన్ని లెనిన్ స్థిరపరిచాడు. రష్యా సత్వర పారిశ్రామికీకరణకు, వ్యవసాయ విస్తరణకూ సైన్సును ఒక కీలక అంశంగా లెనిన్ వాడాడు.

విప్లవ శక్తులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు కలిసిమెలిసి పని చేసిన సందర్భం అది. విద్యుదీకరణ కోసం హైడ్రో టర్బైన్‌లను ఉత్పత్తి చేయాలి. అంటే, అది పారిశ్రామిక శక్తిని సంతరించుకోవడం కూడా. ప్రజలకు విద్యుత్తును అందించడమే కాదు. డ్యాములు వ్యవసాయానికి అవసరమైన నీళ్లనూ ఇస్తాయి. అంటే ఈ జల విద్యుత్ ప్రాజెక్టుల చుట్టూ కార్మికుల, రైతుల ఐక్యత నిర్మింప బడుతుంది. పెద్ద పారిశ్రామిక పురోగమనానికి పునాదిగా విద్యుదీకరణ ఉపయోగపడింది. వర్కర్ల, సాంకేతిక నిపుణుల కేడర్‌ను ఇది సృష్టించింది. సోవియట్లు, విద్యుత్తు అనే రెండు మాటలు లెనిన్ రాజకీయ నినాదాలుగా వాడాడు. అవి ఆయనకు సాంకేతిక, ఆర్థిక అంశాలు మాత్రమే కాదు.

స్వాతంత్ర్యానంతర భారత దేశంలో కూడా దీనికి ఒక పోలిక కనిపిస్తుంది. విద్యుత్ రంగంలో నెహ్రూ ఆలోచనలు, సోషలిస్టుల, కమ్యూనిస్టుల ఆలోచనలు, అలాగే అంబేద్కర్ దార్శనికత కలవడం చూస్తాం. నెహ్రూ, అంబేద్కర్‌లు విద్యుత్ రంగాన్ని, హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులను దేశాభివృద్ధికి కీలకమైనవిగా చూశారు. బృహత్తర ప్రాజెక్టులకు ప్రత్యామ్నాయంగా అనేక చిన్న చిన్న ప్రాజెక్టులు, చిన్న చిన్న పరిశ్రమలు కూడా ఉండాలని తర్వాత నెహ్రూ భావించాడు. కానీ పెద్ద ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలన్నాడు. 1948 లోనే అంబేద్కర్ భారత విద్యుత్ చట్టానికి రూపకల్పన చేశాడని చాలామందికి తెలియదు.

విద్యుత్ అందరికీ తప్పనిసరి అవసరమని, అది ప్రభుత్వ రంగంలోనే ఉండాలని, అందులో లాభాపేక్ష తగదని ఆయన భావించాడు. అంబేద్కర్ తనను తాను సోషలిస్టుగా (మార్క్సిస్టుగా కాకున్నా) అభివర్ణించుకున్న విషయం గమనార్హం.

లెనిన్ రాజకీయ కార్యాచరణలకు, విప్లవ పార్టీ నిర్మాణానికి చేసిన బహుముఖ కృషి ఒక ఎత్తు అయితే, తత్వ శాస్త్రానికి, విజ్ఞాన శాస్త్ర తాత్వికతలకు చేసిన కృషి మరొక ఎత్తు. భౌతిక వాదం అనుభవవాద విమర్శ అనే ప్రఖ్యాత గ్రంథంలో క్వాంటం మెకానిక్స్‌ను, ఎటువంటి విమర్శ లేకుండా స్వీకరించిన కోపెన్‌హెగెన్ వ్యాఖ్యానాన్ని ఆయన విమర్శించాడు. క్వాంటం, సాపేక్ష సిద్ధాంతాలు అన్ని తత్వశాస్త్ర సిద్ధాంతాలకు గట్టి సవాళ్లను విసిరాయి. నిజానికి, విజ్ఞాన శాస్త్రంలో ఏ కీలకమైన ముందడుగు పడినా జరిగేది ఇదే. అప్పటి వరకు ప్రకృతి గురించి మనకున్న విజ్ఞానాన్ని మాత్రమే కాదు, ఆ విజ్ఞానం ఆధారంగా తయారైన తత్వ శాస్త్రాలను కూడా ఈ నూతన విజ్ఞానం సవాలు చేస్తుంది. ఒకప్పటి సూర్యకేంద్రక సిద్ధాంతం లాగే క్వాంటం సాపేక్ష సిద్ధాంతాలు తాత్విక ప్రపంచాలను ఒక కుదుపు కుదిపాయి. కాలానికి ఉన్న తాత్విక స్వభావాన్ని, ఐన్‌స్టీన్ అర్థం చేసుకోలేక పోయాడంటూ, ఆయన సాపేక్ష సిద్ధాంతాన్ని తిరస్కరించ చూశారు. కాలాన్ని కొలవటానికి వీలైనదిగా, వస్తుగతమైనదిగా ఐన్‌స్టీన్ భావించాడు. దాని మార్మికతల గురించి హెన్రీ బెర్గ్‌సన్ లాంటి శాస్త్రవేత్తలు చెప్పారు. ఈ ప్రభావం నోబెల్ కమిటీ మీద కూడా పడింది. కాబట్టే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సాపేక్ష సిద్ధాంతానికి కాకుండా, ఫోటో ఎలక్ట్రిక్ సిద్ధాంతానికి ఐన్‌స్టీన్‌కు నోబెల్ బహుమతి ఇచ్చారు. లెనిన్‌ను నాజుకైన భౌతిక వాది కాదనే వాళ్ళు (ఏంగెల్స్‌ను అన్నట్టే) ఉన్నారు. కానీ సైన్స్ సూత్రాలలో ఉండే పాక్షికతను, వైఫల్య అవకాశాలను సరిగా గుర్తించినవాడు లెనినే. పదార్థ చలనాలకుండే ద్వంద్వ స్వభావాన్ని, గతి తార్కిక దృష్టి నుంచి అర్థం చేసుకున్నవాడు లెనిన్. ఒకందుకు మనందరం సంతోషపడాలి. లెనిన్ చాలా సమస్యలకు పరిష్కారం చూపాడు. కానీ పరిష్కరించాల్సిన ఎన్నో సమస్యలు (విప్లవ కార్యాచరణలో, చరిత్రలో, ఆర్థిక శాస్త్రంలో, తత్వశాస్త్రంలో కూడా) ఇంకా మిగిలే ఉన్నాయి.

/ స్వేచ్ఛానువాదం/

> సోవియట్ యూనియన్‌లో జరగాల్సిన పారిశ్రామిక అభివృద్ధిని, వ్యవసాయక అభివృద్ధినీ ఆయన విద్యుత్‌తో ముడిపెట్టి చూశాడు. సోవియట్లూ, విద్యుదీకరణా జత కలిస్తే, అది సోషలిజమేనని ఆయన ప్రకటించాడు. ఇదొక నినాదం కాదు. ఆర్థిక వ్యవస్థకు, ఉత్పత్తి శక్తులకు, విజ్ఞాన శాస్త్రానికి మధ్య ఉండే ఒక లోతైన సంబంధంగా ఆయన దీన్ని చూశాడు. శాస్త్ర సాంకేతికాలకు, ప్రజా సంఘాలకు (సోవియట్లు) మధ్య సంబంధంగా కూడా చూశాడు.

విశ్లేషణ

రాష్ట్రాల మధ్య అసమానతల పెరుగుదల



అరుణ్ కుమార్

> సామాజిక రంగాలలో ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరగాలి. మార్కెట్ ప్రేరిత ఆర్థిక వ్యవస్థలో పేద రాష్ట్రాలలో ప్రైవేటు పెట్టుబడులను పెంచడం సాధ్యం కాని పని. అసంఘటిత రంగాన్ని దెబ్బకొట్టి సంఘటిత రంగంపై పక్షపాతం చూపే కేంద్రం వ్యూహంలో మార్పు వస్తేనే అది వీలవుతుంది. అసంఘటిత రంగంపైకి దృష్టి కేంద్రీకరణ మారితే ఉపేక్షిత వర్గాల ఆదాయాలు పెరుగుతాయి. దానివల్ల గిరాకీ పెరిగి పేద రాష్ట్రాలలో ఉత్పత్తి పెరుగుతుంది. ఈ రాష్ట్రాల్లో గనక గిరాకీ పెరిగితే అప్పుడు ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడానికి వీలవుతుంది. గిరాకీ లేకపోవడం వల్ల అవరోధాలు ఎదుర్కొంటున్న సంఘటిత రంగం కూడా దానివల్ల లాభపడుతుంది.

ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి (ఇ.ఎ.సి-పి.ఎం) గత నెలలో...భారత దేశంలో వివిధ రాష్ట్రాల ఆర్థిక నిర్వహణ తీరు 1960-61 నుంచి 2023-24 ...పేరిట ఒక పత్రం విడుదల చేసింది. దేశ ఆదాయంలో ఒక్కో రాష్ట్రం వాటా, అఖిల భారత సగటుతో పోలిస్తే తలసరి ఆదాయం వివరాలేంటో అందులో పొందుపరిచింది. దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక్కో రాష్ట్రం ఎంత ప్రధానంగా ఉందో, అలాగే ఒక్కో రాష్ట్రంలో పౌరుల సగటు సంక్షేమం సగటున ఎలా వుందో ఆ డేటా మనకు తెలియజేస్తుంది. సగటు లెక్క అసమానతలను దాచేస్తుంది. ఉదాహరణకు మహారాష్ట్రను తీసుకుంటే జాతీయ ఆదాయానికి అత్యధికం అక్కడ నుంచే వస్తుంది. జాతీయ సగటు కంటే ఆ రాష్ట్ర తలసరి ఆదాయం 150 శాతం ఎక్కువ. అయితే అందులో సంపన్నమైన ముంబాయి కలిసి వుంటుంది. మరోవైపున రైతుల ఆత్మహత్యలకు, దారిద్ర్యానికి పేరుమోసిన విదర్భ కూడా ఆ రాష్ట్రంలోదే. ముంబాయి ప్రత్యక్ష పన్నుల ఆదాయంలో అత్యధిక మొత్తం వస్తుంది. అది దేశంలోనే అతి సంపన్నమైన పురపాలక సంఘంగా వుంది. అయితే అక్కడ వుండే పేద్ద మురికివాడలలో జీవన పరిస్థితులు పౌర సమాజానికి ఎంతమాత్రం సరిపడనివి.

ప్రాంతీయ అసమానతలు

భారత దేశంలో పశ్చిమ, దక్షిణ ప్రాంతాల పరిస్థితి మెరుగ్గా వున్నట్టు ఆ నివేదిక చెబుతుంది. ఈశాన్య రాష్ట్రాల పని తీరు బలహీనంగా వుందంటుంది. హర్యానా, ఢిల్లీలను మినహాయిస్తే ఉత్తరాది రాష్ట్రాలు వెనకబడే వున్నాయి. మొత్తంపైన చూస్తే దేశంలో విభజన లేదా అంతరాలు పెరిగిపోతున్నాయనే చిత్రమే కళ్లకు కడుతుంది. సమాఖ్య వ్యవస్థతో వైవిధ్యభరిత దేశంగా వున్న ఇండియాకు ఇదేమీ మంచిది కాదు.

పెరిగిపోతున్న ఈ వ్యత్యాసమే సమాఖ్య విధానాన్ని ప్రశ్నించడానికి దారి తీస్తున్నది. సంపన్న దేశాల ప్రతినిధులు ఇటీవలనే కేరళలో ఒక శిఖరాగ్ర సమావేశం జరిపారు. కేంద్రం నుంచి తమకు వనరులలో న్యాయమైన వాటా అందడం లేదని వారన్నారు. తాము జాతీయ ఖజానాకు సమకూరుస్తున్నది కేంద్రం తమకు తిరిగి ఇచ్చేదానికన్నా ఎక్కువగా వుందని చెప్పారు. 11వ ఆర్థిక సంఘం చెప్పిన నిధుల పంపిణీ పద్ధతికి వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో కూడా విజయవంతమైన రాష్ట్రాలు ఒక శిఖరాగ్రసభ జరిపాయి. కనుక మొత్తంపైన సమాఖ్య స్ఫూర్తి సన్నగిల్లుతున్నదన్నమాట. 1991లో మొదలైన నయా ఉదారవాదం/సరళీకరణ విధానాల నుంచే దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు ఆ నివేదిక చెబుతున్నది. అయితే అందుకు మూలమైన కారణాల్లోకి వెళ్లలేదు. తూర్పున ఒరిస్సాతో సహా కోస్తా రాష్ట్రాలు మెరుగ్గా పని చేస్తున్నాయని పేర్కొంది. అయితే కొన్ని రాష్ట్రాల ఫలితాలు బాగా లేకపోవడం మరికొన్ని రాష్ట్రాలలో కనిపించే మెరుగైన ఫలితాలతో ముడిపడి వుందా?

ఉత్పత్తిని నిర్ధారించే అతి ముఖ్యమైన అంశం పెట్టుబడుల రాక. పెట్టుబడులు గనక భారీగా వుంటే ఆర్థిక వ్యవస్థ పరిమాణం అంత పెద్దగా వుంటుంది. కనుక మరింత సంపూర్ణమైన విశ్లేషణ కావాలంటే ఒక్కో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల మోతాదును కూడా అధ్యయనం చేయవలసి వుంటుంది. మెరుగ్గా కనిపించే రాష్ట్రాలు వెనకబడిన వాటికంటే అధిక శాతం పెట్టుబడులు తెచ్చుకోవడం, కనక మంచి ఫలితాలు సాధించడం ప్రత్యేకంగా కనిపిస్తుంది.

పెట్టుబడి అనేది ప్రభుత్వ ప్రైవేటు రంగాల నుంచి వస్తుంది. ఇందులో మొదటిది విధానాలను బట్టి వచ్చేదయితే ప్రైవేటు పెట్టుబడి లాభాల లెక్కలను బట్టి నిర్ణయమవుతుంది. ఒక వెనకబడిన ప్రాంతంలో పెట్టుబడి పెట్టడం స్వల్పకాలంలో లాభాలు రావని తెలిసినా దాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం పెట్టుబడి పెట్టొచ్చు. అదే ప్రైవేటు రంగమైతే ప్రభుత్వం తనకు పన్ను రాయితీలు, తక్కువ రేట్లకు విద్యుత్ వంటివి రాయితీలు కల్పిస్తేనే పెట్టుబడి పెడుతుంది. ప్రైవేటు రంగం దానివరకే అయితే గనక పెద్ద మార్కెట్ గ్యారంటీగా అందుబాటులో వుండే అభివృద్ధి చెందిన ప్రాంతాలకే వెళుతుంది. కనుక ముంబాయి, ఢిల్లీ, చెన్నయ్, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగర సంగమాలు మాత్రమే ఆ పెట్టుబడులకు ఇష్టమైన కేంద్రాలుగా వుంటాయి. ఢిల్లీని ఆనుకుని వున్న (అత్యధిక తలసరి ఆదాయంతో) హర్యానా కూడా లాభపడుతుంది. కోల్‌కొతా ఇష్టమైన ఎంపిక కాలేకపోవడానికి వేరే కారణముంది. ఎగుమతుల ద్వారా విదేశీ మార్కెట్లకు పంపించేందుకు చౌకగా అందుబాటులో వుంటాయి గనక కోస్తా ప్రాంతాలు కూడా ఎంపికలో ముందుంటాయి. అలాగే అక్కడ అవసరమైన ముడిసరుకుల దిగుమతులు కూడా చౌకగా అందుతాయి.

పాలనా వ్యవస్థ, మౌలిక సదుపాయాలు ఒక రాష్ట్రంలో మౌలిక సదుపాయాల లభ్యత, పాలనా నాణ్యత కూడా లాభాలను నిర్ణయించే ముఖ్యమైన అంశాలుగా వుంటాయి. ఈ రెండు కోణాలలోనూ సంపన్న రాష్ట్రాలు మెరుగ్గా వుంటాయి గనక పెట్టుబడులను ఆకర్షించడంలో ముందుంటాయి. మెరుగైన పాలన కూడా నాణ్యమైన విద్య, వైద్యంతో ముడిపడి వుంటుంది. దానివల్ల మరింత ఉత్పాదకమైన శ్రామికులు అందుబాటులో వుండే అవకాశం కలుగుతుంది. అయితే పేద రాష్ట్రాల నుంచి సంపన్న రాష్ట్రాలకు భారీగా వలసలు జరుగుతాయి గనక ఈ అంశమేమీ కీలకంగా వుండదు.

మొత్తం పెట్టుబడులలో 75 శాతం ప్రైవేటు పెట్టుబడే. 1991లో నూతన ఆర్థిక విధానాలు ప్రారంభమయ్యాక ప్రభుత్వ రంగం నిర్వహించే అగ్రగామి పాత్ర మార్కెట్ల చేతుల్లోకి పోయింది. అందువల్ల లాభాలు అధికంగా వుండే సంపన్న రాష్ట్రాలకే మరిన్ని పెట్టుబడులు తరలిపోతున్నాయి. అంతేగాక పెట్టుబడులను నిర్దేశించే ద్రవ్య రంగం పాత్ర 1991 తర్వాత మరింత ముఖ్యంగా తయారైంది. పేద రాష్ట్రాలలో గణనీయంగా వుండే గృహ పొదుపు మొత్తాలు అధిక లాభాల కోసం సంపన్న రాష్ట్రాలకు దారి మళ్లించబడ్డాయి. సంపన్న రాష్ట్రాలతో పోలిస్తే పేద రాష్ట్రాల డిపాజిట్లు పరపతి నిష్పత్తి తక్కువగా వుండటం దీన్నే ప్రతిబింబిస్తుంది. పెట్టుబడులు దారి మళ్లడం అసమానతల పెరుగుదలకు కారణమవుతుంది. చివరగా చెప్పాలంటే పేద రాష్ట్రాలు అసంఘటిత రంగంలో పెద్ద భాగం కలిగివుంటూ తక్కువ ఉత్పాదకత, తక్కువ ఆదాయాలతో పని చేస్తున్నాయి. నూతన ఆర్థిక విధానం సంఘటిత రంగానికే మొగ్గు చూపింది. దానికి తోడుగా రవాణా కారిడార్లు, హైవేలు నిర్మించడంతో సమీప ప్రాంతంలోకి అవి చొచ్చుకుపోవడానికి వీలైంది. కనుక అసంఘటిత రంగాన్ని దెబ్బతీసి అభివృద్ధి చెందిన సంఘటిత రంగం సంపన్న రాష్ట్రాలు మరింతగా అభివృద్ధి చెందడానికి దోహదపడింది. క్లుప్తంగా చెప్పాలంటే సరళీకరణ అనంతర దశలో నూతన ఆర్థిక విధానం రాష్ట్రాల మధ్య వ్యత్యాసాలు పెరగడంలో కీలక పాత్ర వహించందనేది ప్రధాని కార్యాలయం ఆర్థిక సలహా మండలి పత్రం చెబుతున్న సారాంశం.

బెంగాల్, కేరళ సమస్యలు

పశ్చిమ బెంగాల్, కేరళ సమస్యలు మరో ప్రత్యేక కోవకు చెందినవి. ఈ రెండు రాష్ట్రాల్లోనూ దీర్ఘకాలం పాటు వామపక్ష ఉద్యమం, కార్మికుల సమరశీలత వుండింది. కనుకనే ప్రైవేటు రంగం ఈ రాష్ట్రాలలో తక్కువగా పెట్టుబడి పెట్టింది. భారత సరిహద్దు ప్రాంతంలోని రాష్ట్రాలకూ తక్కువ పెట్టుబడులు రావడానికి వ్యూహాత్మక కారణాలున్నాయి. వాటిలో అనేకం తిరుగుబాట్లతో సతమతం కావడం కూడా ప్రైవేటు రంగాన్ని భయపెడుతుంది.

కేంద్రం ప్రభుత్వ రంగ పెట్టుబడులలో రాజకీయమాడుతుందని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు విమర్శిస్తాయి. డబుల్ ఇంజన్ సర్కార్ నినాదం ఇందుకు నిదర్శనమని చెప్పాయి. అంతేగాక దేశంలో పెరుగుతున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం (క్రోనీయిజం) కూడా పెట్టుబడులపై ప్రభావం చూపిస్తున్నది. ఎందుకంటే రాజకీయ సంకేతాలు కూడా కీలకమైనవే. దీనివల్ల ఆశ్రితులకు / అస్మదీయులకు చిక్కులు తగ్గించి తస్మదీయులకు ఇంకా పెంచడం జరుగుతుంది. దానివల్ల కూడా అభివృద్ధి అవకాశం తగ్గిపోతుంది.

సమూలమైన మార్పు ఎలా?

వివిధ రాష్ట్రాల ఆర్థిక పురోగమనంలో పాతుకుపోయిన తేడాలు సమాఖ్య విధానానికే ముప్పు తెచ్చేవిగా వున్నాయి. అందువల్లనే ఈ విధానాన్ని పూర్తిగా మార్చవలసిన అవసరమేర్పడింది. ఈ వ్యత్యాసాలను ఇప్పుడున్న స్థాయిలోనే అట్టిపెట్టే అవకాశం కూడా ఇప్పుడు లేదు. ప్రైవేటు పెట్టుబడుల ధోరణిని పూర్తిగా మార్చడమే ఇప్పుడు జరగాల్సింది, వెనకబడిన రాష్ట్రాలలో బలహీన పాలనా వ్యవస్థలను నాసిరకం మౌలిక సదుపాయాల కొరతను కూడా సమూలంగా మార్చాలి.

ఇందుకోసం కేంద్రం రాష్ట్రాలు కూడా రంగంలోకి దిగాలి. పాలనా రీతులను మెరుగు పర్చడం, అవినీతి తీవ్రతను తగ్గించడం రాష్ట్రాల బాధ్యత. సామాజిక రంగాలలో ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరగాలి. మార్కెట్ ప్రేరిత ఆర్థిక వ్యవస్థలో పేద రాష్ట్రాలలో ప్రైవేటు పెట్టుబడులను పెంచడం సాధ్యం కాని పని. అసంఘటిత రంగాన్ని దెబ్బకొట్టి సంఘటిత రంగంపై పక్షపాతం చూపే కేంద్రం వ్యూహంలో మార్పు వస్తేనే అది వీలవుతుంది. అసంఘటిత రంగంపైకి దృష్టి కేంద్రీకరణ మారితే ఉపేక్షిత వర్గాల ఆదాయాలు పెరుగుతాయి. దానివల్ల గిరాకీ పెరిగి పేద రాష్ట్రాలలో ఉత్పత్తి పెరుగుతుంది. ఈ రాష్ట్రాల్లో గనక గిరాకీ పెరిగితే అప్పుడు ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడానికి వీలవుతుంది. గిరాకీ లేకపోవడం వల్ల అవరోధాలు ఎదుర్కొంటున్న సంఘటిత రంగం కూడా దానివల్ల లాభపడుతుంది. వారికి తమ పెట్టుబడులు పెట్టేందుకు అవసరమైన తగినన్ని వనరులు వున్నాయి గనక వారికి కావలసింది ప్రభుత్వం ఏవో రాయితీలు కల్పించడం కాదు. ఇలాంటి విధానపరమైన మార్పుల వల్ల సంపన్న రాష్ట్రాలు అభివృద్ధి చెందవని కాదు గానీ అసమానతలు తగ్గుముఖం పడతాయి. కింద నుంచి పైకి విస్తరించే ఈ తరహా అభివృద్ధి వల్ల సమాఖ్య విధానం దృఢతరమై భారతదేశ ఐక్యత పరిరక్షించబడుతుంది.

/వ్యాసకర్త జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలో ఆర్థికశాస్త్రంలో విశ్రాంత ఆచార్యులు /

కవిత్వం

అసలు దీపావళి

గగనతలం మెరిసిపోతోంది
మిరుమిట్ల కాంతులతో....
భూతలం మారుమోగుతోంది
పేలుళ్ల సవ్వడులతో....
నిరుడు రాజేసిన దీపాలింకా
వెలుగుతూనే ఉన్నాయి...
ఆ ఆకాశ కాంతులు
తిమిరంతో సమరం నెరపే
వెలుగు జువ్వలు కాదు!
నివాసాల్ని నిశీధులుగా మార్చేస్తున్న
విద్వేష విహంగ ఉద్గారాలు..
ఆ నిర్విరామ సవ్వళ్ళు
హర్షధ్వాన బాణాసంచాలు కావు.
ప్రళయ గర్జనతో
విలయాలు సృష్టిస్తున్న
విస్ఫోటన దాడులు.
ఆ వెలుగు దీపాలు
చమురు ఒత్తుల్తో కాదు
ఉన్మాద ఊచకోతలకి
పారే నెత్తురులో కాలుతున్న చితులు.
ఇప్పుడు నరకాసురులు
కోరే నరబలి ఆకలితో కాదు
వేళ్లూనిన మతోన్మాదం
పేట్రేగుతున్న ఆధిపత్యం
కమ్ముకొస్తున్న సామ్రాజ్యవాదం
జనజీవనాన్ని వణికిస్తున్న
కుహనా అసుర ఆలోచనల్ని వధించేసి
అభాగ్యుల ముఖాల్లో
నవ్య కాంతులు వెలిగించాలి.
ఖండఖండాన అశాంతులు రేపుతున్న
అసుర దీపావళికి తెర దించే
అసలు దీపావళి రావాలి!

- చిలుకూరి శ్రీనివాసరావు,
సెల్ : 8985945506



మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

మీడియాలో రిలయన్స్ గుత్తాధిపత్యం

- విలీనాలు, భాగస్వామ్యాలతో విస్తరణ
- చేష్టలుడిగి చూస్తున్న సిసిఐ

న్యూఢిల్లీ : పత్రికలు, టివి ఛానెళ్లు, ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు ఇలా సాంప్రదాయ మీడియా మొదలుకొని ఆధునిక ఇంటర్నెట్ వేదికల వరకూ మీడియాలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గుత్తాధిపత్యం నడుస్తోంది. మీడియాలోని పేరెన్నికగన్న సంస్థలను ఒక్కొక్కటిగా రిలయన్స్ వశమవుతున్నాయి. విలీనాలు, భాగస్వామ్య ఒప్పందాలు పెద్ద ఎత్తున జరిగిపోతున్నాయి. దేశంలో పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు, పోటీపై ప్రభావం చూపే కార్యకలాపాలను నియంత్రించేందుకు 2003లో ఏర్పడిన కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఇవేవీ పట్టనట్టు చేష్టలుడిగి చూస్తోంది. అందుకే రిలయన్స్ విలీనాలు, ఒప్పందాలకు అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నాయని సీనియర్ పాత్రికేయులు ఒకరు వాపోయారు. ఇదివరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఒక పారిశ్రామిక గ్రూపు. కానీ ఇప్పుడు మీడియా రంగంలోనూ వేళ్లూనుకుంది. ఇటీవల ఆర్ఐఎల్‌కు చెందిన వయాకామ్ 18, అతి పెద్ద అంతర్జాతీయ మీడియా సంస్థ డిస్నీకి చెందిన భారతీయ విభాగం చేతులు కలిపాయి. నూతన సంస్థలో వీటికి వరుసగా 16 శాతం, 46 శాతం, 36 శాతం వాటాలు ఉన్నాయి. కానీ ఇది రిలయన్స్ నియంత్రణలోనే ఉంటుంది. ఎందుకంటే వయాకామ్ 18లో మెజారిటీ వాటాలు రిలయన్స్‌వే. వాస్తవానికి గత దశాబ్ద కాలంగా మీడియా, కమ్యూనికేషన్ పరిశ్రమలలో ఆర్ఐఎల్ విస్తరిస్తూనే ఉంది. 2012లో టివి ప్రసారాలలో ప్రవేశించింది. బహు భాషా వ్యవస్థలను కలిగిన టివి–18, ఈనాడు టివిని చేజిక్కించుకుంది. 2023లో దేశంలో మొదటి పది స్థానాలలో నిలిచిన ప్రసార సంస్థలలో వయాకామ్ 18, డిస్నీ కూడా ఉన్నాయి. మొత్తం ప్రేక్షకులలో ఈ రెండింటి వాటా కలిపి 40 శాతం దాటింది. 2016లో రిలయన్స్ ఇండస్ట్రీస్ జియోను ప్రారంభించడం ద్వారా మొబైల్ టెలికమ్యూనికేషన్స్ రంగంలో అడుగు పెట్టింది. ప్రభుత్వ లోపభూయిష్ట విధానాల కారణంగా జియో సామ్రాజ్యం విస్తరించింది. మొబైల్ టెలికమ్యూనికేషన్ లైసెన్స్ పొందిన తర్వాత జియో ఇతర మొబైల్ ప్రొవైడర్ల నుండి వినియోగదారులను దూరం చేసింది. ఈ విషయంలోనూ సిసిఐ నోరు మెదిపింది లేదు. రిలయన్స్, డిస్నీ సంస్థలకు సిసిఐ 100 ప్రశ్నలు సంధించినప్పటికీ అవి ఏమిటో, వాటికి ఆ సంస్థలు ఇచ్చిన సమాధానమేమిటో ఎవరికీ తెలియదు. తాజాగా మూడు సంస్థల మధ్య కుదిరిన భాగస్వామ్య ఒప్పందంతో వాటికి మార్కెట్‌పై పూర్తి ఆధిపత్యం వస్తుంది. జియో సినిమా, వయాకామ్ 18కి చెందిన వూట్, డిస్నీ హాట్‌స్టార్...ఆ మూడూ ప్రస్తుత వినియోగదారులలో 30 శాతం మందిని తమ వైపు తిప్పుకున్నాయి. మీడియా రంగంలో భాగస్వామ్యం ప్రభావంపై దర్యాప్తు చేయాల్సిన సిసిఐ ఆ పనిని చేపట్టకపోవడం పట్ల మీడియా పరిశ్రమలో ఆందోళన వ్యక్తమవుతోంది.

కుల అసమానతలే కారణం

- చిన్నారులలో కుంగుబాటుపై తాజా అధ్యయనం
- సబ్-సహారన్ ఆఫ్రికాలో కంటే పరిస్థితి దారుణం

న్యూఢిల్లీ : మన దేశంలో చిన్నారులలో వయసుకు తగిన ఎదుగుదల కన్పించడం లేదు. ఈ కుంగుబాటు రేటు సబ్-సహారన్ ఆఫ్రికా (ఆఫ్రికా ఖండంలో సహారాకు దక్షిణంగా ఉన్న ప్రాంతం)లో కంటే అధికంగా ఉండడం గమనార్హం. కులాల మధ్య అసమానతల కారణంగా తలెత్తే పోషకాహార లోపమే దీనికి కారణమని ఓ అధ్యయనం చెబుతోంది. సబ్-సహారన్ ఆఫ్రికా ప్రపంచంలోని అత్యంత నిరుపేద ప్రాంతాలలో ఒకటి. చిన్నారులలో కుంగుబాటు రేటు ఆ ప్రాంతంలో కంటే అధికంగా ఉన్నదని అంటే మన ఆర్థిక వ్యవస్థ పరిస్థితి అర్థమవుతుంది. సంపన్న కులాలకు చెందిన చిన్నారులతో పోలిస్తే ఎస్సీ, ఎస్టీ వంటి అట్టడుగు వర్గాల చిన్నారులే యాభై శాతం అధికంగా కుంగుబాటుకు గురవుతున్నారని ప్రముఖ ఆర్థికవేత్తలు అశ్విని దేశ్‌పాండే, రాజేష్ రామచంద్రన్ తెలిపారు. 2019–20లో దేశవ్యాప్తంగా నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు వయసున్న 20 వేల మంది పిల్లల ఆరోగ్య పరిస్థితులను విశ్లేషించారు. సబ్-సహారన్ ఆఫ్రికాలోని 19 దేశాల పిల్లలలో సగటున 34 శాతం కుంగుబాటు రేటు ఉంటే మన దేశంలో అది 36 శాతంగా ఉన్నదని అంచనా వేశారు. అయితే ఎగువ తరగతికి చెందిన పిల్లలలో ఈ రేటు 27 శాతంగానే ఉంది. పిల్లల పోషకాహారం, కుంగుబాటు స్థాయిలను ప్రభావితం చేసే సామాజిక–ఆర్థిక, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ఎగువ తరగతికి చెందిన భారతీయ పిల్లలు సబ్-సహారన్ ఆఫ్రికా పిల్లల కంటే 20 శాతం తక్కువగానే కుంగుబాటుకు గురవుతున్నారు. సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలతో పోల్చినప్పుడు మన దేశంలో అసమానతలు ఎంత ఎక్కువగా ఉన్నాయో అర్థమవుతుంది. గతంలో నిర్వహించిన అధ్యయనాల్లో కుంగుబాటుపై జరిపిన అధ్యయనాన్ని కుటుంబంలోని పిల్లల సంఖ్య, పారిశుధ్య సౌకర్యం, మగ పిల్లల లేక ఆడపిల్లల వంటి అంశాలనూ పరిగణనలోకి తీసుకున్నారు. కులాలను బట్టి పిల్లలలో పోషకాహార విలువలు మారుతుంటాయని దేశ్‌పాండే, రామచంద్రన్ నిర్వహించిన అధ్యయనం తేల్చింది. ఈ అధ్యయనాన్ని జర్నల్ ఆఫ్ ఎకనమిక్స్, రేస్ అండ్ పాలసీ జర్నల్‌లో ప్రచురించారు.

సిట్టింగ్ ఎమ్మెల్యేలలో నేరచరితులే అధికం

- మొదటి స్థానం బిజెపిదే

ముంబయి/రాంచీ : మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుత శాసనసభల్లో నేరచరితుల సంఖ్య అధికంగానే ఉంది. 2019 ఎన్నికలకు ముందు ఈసీకి అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్లను అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) పరిశీలించింది. వీరిలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారిలో మహారాష్ట్రలో 60 శాతం మంది, జార్ఖండ్‌లో 49 శాతం మంది నేరచరితులేనని తేల్చింది. మహారాష్ట్రలో 272 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల అఫిడవిట్లను పరిశీలించగా వారిలో 164 మంది తమపై కేసులు ఉన్నాయని తెలియజేశారు. ఇద్దరు ఎమ్మెల్యేలపై హత్య కేసులు నమోదయ్యాయి. పది మందిపై హత్యాయత్నం కేసులు ఉన్నాయి. మహిళలపై నేరాల కింద పన్నెండు మందిపై కేసులు నమోదు చేశారు. కేసులు నమోదైన ఎమ్మెల్యేలలో బీజేపీకి చెందిన 62 మంది, ఎన్సీపీకి చెందిన 25 మంది, శివసేన (షిండే)కి చెందిన 22 మంది, కాంగ్రెస్‌కు చెందిన 20 మంది, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే)కు చెందిన 9 మంది, ఎన్సీపీ (శరద్ పవార్)కి చెందిన ఆరుగురు, 9 మంది స్వతంత్రులు ఉన్నారు. జార్ఖండ్‌లో 74 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను ఏడీఆర్ పరిశీలించింది. వీటిలో 36 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇద్దరిపై హత్య కేసులు, ఆరుగురిపై హత్యాయత్నం కేసులు, ఇద్దరిపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. బీజేపీకి చెందిన 13, జేఎంఎంకు చెందిన 12, కాంగ్రెస్‌కు చెందిన 8, ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్‌కు చెందిన ఒక ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

నామినేషన్లు ముగిసినా స్పష్టత లేదు

ముంబయి : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలలో బీజేపీ 148 స్థానాలలో పోటీ చేస్తోంది. అధికార, ప్రతిపక్ష శిబిరాలలో ఉన్న అర డజను ప్రధాన రాజకీయ పార్టీలలో ఎక్కువ స్థానాలలో పోటీ చేస్తోంది ఆ పార్టీయే. రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 103 మంది అభ్యర్థులను బరిలో నిలిపింది. నామినేషన్ల దాఖలుకు మంగళవారంతో గడువు ముగిసినప్పటికీ ప్రత్యర్థి శిబిరాలలో కొన్ని స్థానాలపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో కాంగ్రెస్ 103, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన 89, శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ 87 స్థానాలలో పోటీ చేస్తున్నాయి. ఇక పాలక పక్షంలో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 80 స్థానాలలో అభ్యర్థులను నిలిపింది. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ 53 స్థానాలలో పోటీ చేస్తోంది. ప్రతిపక్ష ఎంవీఏ కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలకు ఆరు స్థానాలు కేటాయించారు. మూడు శాసనసభ స్థానాలపై అవగాహన కుదరలేదు. నవంబర్ 20న జరిగే ఎన్నికల కోసం 7,995 మంది అభ్యర్థులు 10,905 నామినేషన్లను దాఖలు చేశారు.

అంతరిక్ష పరిశోధన కేంద్రంలో సహచర వ్యోమగాములతో వాంగ్ హావూజె

అంతరిక్షంలోకి తొలి చైనా మహిళా వ్యోమగామి

బీజింగ్ : చైనా తమ దేశం తరపున ఓ మహిళా వ్యోమగామిని తొలిసారి అంతరిక్షంలోకి పంపింది. ఈ మేరకు చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ (సిఎంఎస్‌ఎ) బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గన్స్ ప్రావిన్స్‌లోని జియూక్వియాన్ స్పేస్ సెంటర్ నుంచి షెంఝూ–19 మిషన్‌లో భాగంగా బుధవారం ముగ్గురు యువ వ్యోమగాములను అంతరిక్ష కేంద్రం తియాంగాంగ్‌కు తరలించినట్లు పేర్కొంది. ఇందుకోసం లాంగ్‌మార్చ్–2ఎఫ్ అనే భారీ రాకెట్‌ను వినియోగించినట్లు తెలిపింది. వ్యోమగాముల్లో 34 ఏళ్ల మహిళా స్పేస్ ఫ్లైట్ ఇంజినీర్ వాంగ్ హావూజె కూడా ఉన్నారని, దాదాపు ఆరు గంటల పాటు ప్రయాణించిన వారు స్పేస్ స్టేషన్‌కు చేరుకొన్నారని సిఎంఎస్‌ఎ తెలిపింది. వీరు ప్రయాణించిన స్పేస్‌షిప్ అంతరిక్ష కేంద్రం కోర్‌మాడ్యూల్ తియాన్హేతో అనుసంధానమైందని ప్రకటించింది. ఈ ముగ్గురు వ్యోమగాములు ఆరు నెలలపాటు అక్కడే ఉండి వివిధ ప్రయోగాలను, స్పేస్‌వాక్‌ను నిర్వహిస్తారని తెలిపింది. 2030 నాటికి చంద్రుడి పైకి చేపట్టే యాత్ర దిశగా ఈ ప్రయోగం విజయవంతమైందని సిఎంఎస్‌ఎ పేర్కొంది. 'వీరు వివిధ రంగాలకు చెందిన మొత్తం 86 ప్రయోగాలు నిర్వహిస్తారు. మిత్రదేశాల వ్యోమగాములకు కూడా శిక్షణ ఇచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నాయి' అని సిఎంఎస్‌ఎ ప్రతినిధి చెప్పారు. ఈ ఏడాది మొత్తం 100 అంతరిక్ష ప్రయోగాలు చేసి నాసాను వెనక్కినెట్టాలని చైనా నిర్ణయించింది. విశ్వాన్ని అన్వేషించి అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదగాలని రెండేళ్లక్రితమే ఆ దేశాధ్యక్షులు జిన్‌పింగ్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

దీపావళికి టపాసులు పేల్చొద్దు : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీపావళి పండుగకి టపాసులు పేల్చవద్దని ఢిల్లీవాసులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అయితే ఈ పండుగరోజున బాణాసంచా కాల్చితే ఏర్పడే కాలుష్యం వల్ల ఢిల్లీవాసులు, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ ఆంక్షలు కేవలం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నంలో భాగమే. కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని పటాకులు పేల్చకూడదని సుప్రీంకోర్టు, హైకోర్టు కూడా చెబుతున్నాయి. ఇది వెలుగుల పండగే కానీ. పటాకుల్ని కాల్చి కాలుష్యాన్ని పెంచే పండగ కాదు. పటాకులు కాల్చడం వల్ల మనకెవరికీ మేలు జరగదు. మన కోసం, మన కుటుంబం కోసం... మనం ఏం చేస్తున్నాం అన్నది ఆలోచించాలి. ఏ కాలుష్యం వచ్చినా.. మన పిల్లలు బాధపడతారు. ఇక్కడ హిందూ ముస్లిం అనే తేడా లేదు. ప్రతి ఒక్కరి జీవితం ముఖ్యమే' అని ఆయన అన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

OA: 726 OF 2024

Between :
Axis Bank Ltd.,
Rep. by its Authorized officer Mr. Chokkakula Varun Prajanvardha
office at No.43-9-141, 4th Floor, Sri Gayatri Towers, Sri Kanya Main Road,
Dondaparthy, Visakhapatnam- 530016 ... APPLICANT BANK
And
1. M/S. KNB SEA FOODS,REP BY ITS PROPRIETOR. KARRE NAGA BABU, D.No. 1-12, Harbour, Nizampatnam Village & Mandal, Guntur District, Andhra Pradesh - 522314.
2. MR. KARRE NAGA BABU, S/O. Karre Venkateswara Rao, D.No. 6-91C, Ramana Nagar, Near Vigneswara Theatre, Nizampatnam Village & Mandal, Guntur District, Andhra Pradesh - 522314.
...DEFENDANTS

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO. D.1 & D.2 BY WAY OF PAPER PUBLICATION

D.1 : M/S. KNB SEA FOODS,REP BY ITS PROPRIETOR. KARRE NAGA BABU, D.No. 1-12, Harbour, Nizampatnam Village & Mandal, Guntur District, Andhra Pradesh - 522314.
D.2 : MR. KARRE NAGA BABU, S/O. Karre Venkateswara Rao,D.No. 6-91C, Ramana Nagar, Near Vigneswara Theatre, Nizampatnam Village & Mandal,Guntur District, Andhra Pradesh - 522314
1. WHEREAS the Applicant Bank has instituted an application U/ S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 12/11/2024.** you arc directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader /Advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and seal of the Tribunal on this 25th October,2024.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సంప్రదించాల్సిన చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్కు, గణపత్రావ్ కదం మార్గ్, లోవర్ ప్యారెల్, ముంబయి 400013, సిఐఎన్ నం.: U67190MH2008PLC187552, సంప్రదించాల్సిన నెం.(022) 61827414, (002) 61827375.

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, దిగువసంతకందారు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు డిమాండ్ నోటీసు తేది నుండి దానిపై వడ్డీ మరియు ఫైనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొదలైన వాటిని చెల్లించుటకు చెల్లించి జరపవలెను.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

లోన్ అకౌంట్ నం.	అబ్లిగర్స్/చట్టబద్ద వారసులు/ చట్టబద్ద ప్రతినిధుల పేరు	మొత్తం మరియు డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
10037619 & 10040576	శ్రీ.వెన్న నాగేంద్ర కుమార్ రుణగ్రహీత మరియు శ్రీమతి. వీణ పుష్ప కుమారి (సహ–రుణగ్రహీత)	10-07-2024 నాటికి రూ॥23,67,414/- (ఇరవై మూడు లక్షల అరవై ఏడు వేల నాలుగు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) మరియు డిమాండ్ నోటీసు తేది : 11.07.2024	30 అక్టోబరు, 2024

సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల వివరణ: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయతీ బోర్డు ఏరియా, నున్న గ్రామం వద్ద శ్రీమతి. వీణ పుష్పకుమారి పేరు మీద ఉన్న సెటిల్‌మెంట్ డీడ్ నం.4011/2014 డో.నం.15-187/బి/జిఎఫ్-1, మూల్యాంకనం నం.4619, ఆర్.ఎస్.నం.599/4ఎ, 599/4బి లో "శ్రీ సాయి రెసిడెన్సీ" గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఆస్తి ఫ్లాట్ నం.జిఎఫ్-1 తో బిల్టప్ ఏరియా 700 చ.అ.లు.తో కలిపి అవిభక్త ఉమ్మడి పరిధి 35.0 చ.గ.లు., బయట మొత్తం పరిధి 193.6 చ.గ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : స్థలం **సరిహద్దులు : తూర్పు :** ఇతరుల ఆస్తి 48.5 అ.లు., **దక్షిణం :** బి.లక్ష్మమ్మ ఆస్తి 36.0 అ.లు., **పడమర :** 40 అ.లు. వెడల్పు రోడ్డు 48.5 అ.లు., **ఉత్తరం :** ఎస్.బుల్లి కోటయ్య ఆస్తి 36.0 అ.లు., **ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** మెట్లకేస్ కొంత మేరకు మరియు కామన్ కారిడార్ కొంత మేరకు.

ప్రదేశం: విజయవాడ
తేది: 30.10.2024
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

బహిరంగ ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ ఆఫీసు : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మన్నహల్లి హుసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు–560 068.

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్–2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం.	రుణగ్రహీత / సహ–రుణగ్రహీత / హామీదారు పేరు / (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ	నోటీసు పంపిన తేది / నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	మహిధార హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్లు శివరామకృష్ణారెడ్డి, యార్కరెడ్డి మరియు లక్ష్మి యార్కరెడ్డి/ ఫ్లాట్ నం.92, ఫ్లాట్ నం.202 జెడ్ఎన్ఆర్ స్లెండర్ శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ -500 073 / 068005002064	**అంశం–1 :** ఆర్.ఎస్.నం.429, నున్న గ్రామం, విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా, ఇంటి ఆస్తి బేరింగ్ డో.నం.1–10. ఏరియా 134.75 చ.గ.లు. ఉత్తరం : వై.సోమిరెడ్డి ఫ్లాట్ సైట్, దక్షిణం : బి.వెంకట్ రెడ్డి సైట్, తూర్పు : పంచాయతీ బజారు, పడమర : బి.వెంకట రెడ్డి సైట్. **అంశం–2 :** కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, న్ను గ్రామంలో ఉన్న ఆర్ఎస్ నం.429/పి లో ఇంటి ఆస్తి కొలత 37 చ.గ.లు. (దక్షిణం భాగం) ఉత్తరం : యజమానుల సైట్, దక్షిణం : యజమానుల సైట్, తూర్పు : పంచాయతీ బజారు, పడమర : బి. వెంకట్ రెడ్డి సైట్	October 09,2024 Rs. 25,37,257.90/-	02/08/2024

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్–2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది : అక్టోబర్ 30, 2024
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, తరపున

బహిరంగ ప్రకటన

ICICI Home Finance రిజిస్టర్డు ఆఫీసు : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400 051.
కార్పొరేట్ ఆఫీసు : ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400 059.
బ్రాంచి చిరునామా : 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాశ్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు నం.2, విజయవాడ, ఆం.ప్ర.-520 007.
బ్రాంచి చిరునామా : సుప్రియ టవర్స్, పై గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నం.5-37-155, 4/15, బ్రోడిపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522 002.

దిగువ రుణగ్రహీతలు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి")** నుండి పొందిన రుణ సదుపాయంలో అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందుట ద్వారా వారి ఖాతాలు నాన్–పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారి గతంలో తెలిసిన చిరునామా పై సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్–2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసు జారీచేయబడినది. అయితే, వారికి బట్వాడా కానందున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

క్ర సం.	రుణగ్రహీతలు / సహ రుణగ్రహీతలు / హామీదారులు యొక్కపేర్లు మరియు (లోన్ అకౌంట్ నం.) మరియు చిరునామా	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది / నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఏ తేది
1.	పవన్ విజయ్ కుమార్ చౌట (రుణగ్రహీత), యశశ్వితేజ మేకల (సహ–రుణగ్రహీత), భవాణి ట్రేడర్స్, డోర్ నం.1, పప్పులమిల్లు రోడ్, వంతెన డౌన్, తడిగడప, విజయవాడ, ఆం.ప్ర.– 520 010 ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు00001348093.	తడిగడప గ్రామం & పటమట ఎస్ఆర్ఒ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.–520007 వద్ద రెవెన్యూ సర్వే నం.31/1 ఎ& 31/1బి, ఎల్‌పి నం.31/2015 గ్రీన్ సిటీ 2వ రోడ్డు లో 38 చ.గ.ల విడదీయలేని వాటాతో "జికె హైట్స్" అపార్టుమెంట్స్‌లో 2 వీలర్ పార్కింగ్ కొరకు 50 చ.అ.లు మరియు 100 చ.అ.ల కార్ పార్కింగ్, 185 చ.అ.ల ఉమ్మడి ఏరియా, 765 చ.అ.ల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్–2 మొత్తం. సరిహద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఉమ్మడి కారిడార్, మెట్లు & లిఫ్టు.	11-10-2024 Rs. 31,02,556.44/-	03/10/2024
2.	ఎం. జ్యోతి శ్రీ (రుణగ్రహీత), సాధనాల రమణమ్మ (సహ–రుణగ్రహీత), డోర్ నం.4-23/12/1, రాముల వారి వీధి, లంబాడిపేట, విజయవాడ, ఆం.ప్ర.–520 010 ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు00001299446.	జవహర్ ఆటో నగర్ వీధి, విజయవాడ, ఆం.ప్ర.–520 010 వద్ద సర్వే నం.467 లో జమక్ కో–స్టోర్స్ లిమిటెడ్ హౌసింగ్ కాంప్లెక్స్ వెనకు షాపింగ్ ఏరియా లో 16 చ.అ.ల విడదీయలేని భాగంతో 60 చ.అ.ల పార్కింగ్ ఏరియా, మరియు 160 చ.అ.ల ఉమ్మడి ఏరియా, 535 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న 17.6 చ.గ.ల విడదీయలేని భాగంతో బ్లాక్ 5, మొదటి అంతస్తులో ఫ్లాట్ నం.11 మొత్తం. సరిహద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఉమ్మడి కారిడార్, తూర్పు : ఉమ్మడి కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై.	11-10-2024 Rs. 25,98,511.24/-	03/10/2024
3.	మేగావత్ బాలాజీ నాయక్ (రుణగ్రహీత), మెగావత్ రోజా (సహ–రుణగ్రహీత), 2-4, ఎస్‌టి కాలనీ, పంచాయతి ఆఫీసు వెనుక, జయంతిపురం, కుమారస్వామి, రాజ్‌నగర్, ఆం.ప్ర.–521 457, ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు00001365404.	జయంతిపురం గ్రామం, జగ్గాయ్యపేట మండలం, కృష్ణాజిల్లా, ఆం.ప్ర. వద్దగల ఆర్.ఎస్.నం.36/2 లో ఫ్లాట్ నం.2ఎ పార్ట్ & ఫ్లాట్ నం.3 (ఉత్తరం వైపు), డోర్ నం.1-91గల ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు మొత్తం. సరిహద్దులు : ఉత్తరం : బి. వేంకటేశ్వర్లు & ఎం. కుమార్ యొక్క ఇల్లు, దక్షిణం : ఎం. మంత్రీయ నాయక్ & బి. సైదా నాయక్ ఆస్తి, తూర్పు : రోడ్డు, పడమర : బి. బాల ఆస్తి.	11-10-2024 Rs. 11,68,533.1/-	03/10/2024
4.	ముత్తూరి తిరుమల గోపి (రుణగ్రహీత), ముదుగుల భాగ్యలక్ష్మి (సహ–రుణగ్రహీత), డోర్ నం.7-116, కట్టెవరం, తెనాలి, గుంటూరు, ఆం.ప్ర–522 202, ఎల్‌హెచ్‌జిటిఆర్00001526742.	తెనాలి జిల్లా, గుంటూరు, ఆం.ప్ర.–522 005 వద్ద తెనాలి మండలం & పడమర సబ్–డిస్ట్రిక్ట్, కాటెవరం గ్రామ పంచాయతి ఏరియా, కాటెవరం గ్రామం, 55.19 చ.గ.లు లేదా 46.14 చ.మీ.ల విస్తీర్ణంతో ఇంటి నం.7–94, డోర్ నం.324/9తో ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు మొత్తం. సరిహద్దులు : ఉత్తరం : 2 గజాలు వెడల్పు బజారు, దక్షిణం : షేక్ బాబావలి ఆస్తి, తూర్పు : పఠాన్ మస్తాన్‌వలి ఆస్తి, పడమర : ఈ ఆస్తి & ఎన్. శేషమ్మ ఆస్తి మధ్యలో ఉమ్మడి గోడ.	15-10-2024 Rs. 5,37,332.56/-	08/10/2024
5.	ముత్తూరి తిరుమల గోపి (రుణగ్రహీత), ముదుగుల భాగ్యలక్ష్మి (సహ–రుణగ్రహీత), డోర్ నం.7-116, కట్టెవరం, తెనాలి, గుంటూరు, ఆం.ప్ర–522 202, ఎల్‌హెచ్‌జిటిఆర్00001526745.	తెనాలి జిల్లా, గుంటూరు, ఆం.ప్ర.–522 005 వద్ద తెనాలి మండలం & పడమర సబ్–డిస్ట్రిక్ట్, కాటెవరం గ్రామ పంచాయతి ఏరియా, కాటెవరం గ్రామం, 55.19 చ.గ.లు లేదా 46.14 చ.మీ.ల విస్తీర్ణంతో ఇంటి నం.7–94, డోర్ నం.324/9తో ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు మొత్తం. సరిహద్దులు : ఉత్తరం : 2 గజాలు వెడల్పు బజారు, దక్షిణం : షేక్ బాబావలి ఆస్తి, తూర్పు : పఠాన్ మస్తాన్‌వలి ఆస్తి, పడమర : ఈ ఆస్తి & ఎన్. శేషమ్మ ఆస్తి మధ్యలో ఉమ్మడి గోడ.	15-10-2024 Rs. 1467008.26/-	08/10/2024
6.	ముత్తూరి తిరుమల గోపి (రుణగ్రహీత), ముదుగుల భాగ్యలక్ష్మి (సహ–రుణగ్రహీత), డోర్ నం.7-116, కట్టెవరం, తెనాలి, గుంటూరు, ఆం.ప్ర–522 202, ఎల్‌హెచ్‌జిటిఆర్00001527131.	తెనాలి జిల్లా, గుంటూరు, ఆం.ప్ర.–522 005 వద్ద తెనాలి మండలం & పడమర సబ్–డిస్ట్రిక్ట్, కాటెవరం గ్రామ పంచాయతి ఏరియా, కాటెవరం గ్రామం, 55.19 చ.గ.లు లేదా 46.14 చ.మీ.ల విస్తీర్ణంతో ఇంటి నం.7–94, డోర్ నం.324/9తో ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు మొత్తం. సరిహద్దులు : ఉత్తరం : 2 గజాలు వెడల్పు బజారు, దక్షిణం : షేక్ బాబావలి ఆస్తి, తూర్పు : పఠాన్ మస్తాన్‌వలి ఆస్తి, పడమర : ఈ ఆస్తి & ఎన్. శేషమ్మ ఆస్తి మధ్యలో ఉమ్మడి గోడ.	15-10-2024 Rs. 70,156.74/-	08/10/2024

నోటీసుకు ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

తేది : అక్టోబర్ 31, 2024
ప్రదేశం : గుంటూరు, విజయవాడ.
అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09
బ్రాంచ్ ఆఫీసు : 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానిపురం, విజయవాడ-520 012.

ఇ–వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి) (SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించే హక్కు కలదు.

దరఖాస్తుదారు & సహ–దరఖాస్తుదారు పేరు & చిరునామా : 1) శ్రీ దుర్గా కేబుల్ అండ్ స్టార్ నెట్‌వర్క్, 13/37, కొండపల్లి, రామాలయం పక్కన, విజయవాడ–521228, ఆంధ్రప్రదేశ్, **ఇక్కడ కుడా :** ఆర్ఎస్ నెం.284/1, ఫ్లాట్ నెం.19 & 18, డోర్ నెం.32–121/1, కొండపల్లి గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ–520003, **ఇక్కడ కుడా : మెసర్స్ శ్రీ దుర్గా కేబుల్ అండ్ స్టార్ నెట్ వర్క్స్,** డోర్ నెం:12–4/1, మెయిన్ రోడ్, కెనరా బ్యాంక్ దగ్గర, కొండపల్లి, విజయవాడ–521228, ఆంధ్ర ప్రదేశ్, **2) సీరం భార్గవి,** 42–52–22, పెద్ద మజిద్ రోడ్, బ్లాక్ నెం.52, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ–520015, ఆంధ్రప్రదేశ్, **3) ఎస్ దుర్గా భవాని,** 32–120/1, బొమ్మల కాలనీ, ఖిల్లా రోడ్, కొండపల్లి, విజయవాడ–521228, ఆంధ్రప్రదేశ్, **4) సీరం లక్ష్మణ్ కుమార్,** డి.నెం:32–120/1, కిల్లా రోడ్, బొమ్మల కాలనీ, కొండపల్లి, విజయవాడ–521228, ఆంధ్రప్రదేశ్, **5) పోతిన కార్తీక్ కుమార్,** 42–52–22, బ్లాక్ నెం.2, పెద్ద మజీద్ రోడ్, సింగ్‌నగర్, విజయవాడ–520015, ఆంధ్రప్రదేశ్, **6) సీరం భార్గవి,** డోర్ నెం: 32–120 /1, కిల్లారోడ్, బొమ్మల కాలనీ, కొండపల్లి, విజయవాడ–521228, ఆంధ్ర ప్రదేశ్, **7) పోతిన కార్తీక్ కుమార్,** డోర్ నెం: 32–120/1, కిల్లా రోడ్, బొమ్మల కాలనీ, కొండపల్లి, విజయవాడ–521228, ఆంధ్రప్రదేశ్. **రుణ ఖాతా నెం. 21364081-6076079-15393536. పూర్తి బాకీపడిన మొత్తం : 30-10-2024** నాటికి రూ. **1,45,93,849/- (రూపాయలు ఒకకోటి నలబైఐదు లక్షల తొంబైమూడువేల ఎనిమిది వందల ఎనబై తొమ్మిది మాత్రమే). రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి : - నిల్**

స్థిరాస్తికి సంబంధించి వివరాలు :
ఆస్తి యొక్క షెడ్యూల్ 1 : కొండపల్లి ఖిల్లా రోడ్, కొండపల్లి గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లాలోని సర్వే నెం.లు 284/1, డి.నెం.32–120/1 లోగల 310 చ.గ.లు లేదా 259.191 చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.18 లోగల గ్రౌండ్, మొదటి డూప్లెక్స్ ఇల్లు మరియు రెండవ అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్ మొత్తం భాగం మరియు సరిహద్దులు : ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మరియు విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోకలదు. **ఉత్తరం :** ప్లాట్ నెం.35 కూచిపూడి రత్నకుమారి ఆస్తి 45–0 అ.లు, **దక్షిణం :** ప్లాట్ నెం.17 కొత్తపల్లి వెంకట నాగ శ్రీరామ కిరణ్ ఆస్తి 62–0 అ.లు, **తూర్పు :** 33 అ.ల వెడల్పు రోడ్డు 45–0 అ.లు, **పడమర :** ప్లాట్ నెం.19 నల్లూరి పార్వతి ఆస్తి 62–0 అ.లు.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం & తేది సమయం	ఈఎండి చివరి తేది & సమయం
Rs.1,09,20,440/-	Rs.10,92,044/-	Rs.1,00,000/-	22-11-2024 at 11 AM to 12 Noon	21-11-2024 up to 06:00 p.m

టెండర్ మరియు వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు :
(1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: **www.vehicleduniya.com** మొబైల్ యాప్ ద్వారా వేలం అమ్మకం అనునవి "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును. **(2)** ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలి: **www.vehicleduniya.com** (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను **https://www.bankeauctions.com** లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారాఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"** వారి పేరున తీసిన ఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. బిడ్డరుదారుచే రిజిస్ట్రేషన్ తరువాత (వన్ టైమ్) వెబ్ పోర్టల్‌లో, బిడ్ పత్రాలను సమర్పించే చివరి తేదీ &సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన కింది పత్రాల కాపీలను పొందాలని నిర్ణీత బిడ్డర్/కొనుగోలుదారులకు అవసరం. i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ యొక్క కాపీ, ii) పాన్ కార్డు కాపీ; iii) గుర్తింపు/చిరునామా ప్రూఫ్ (కెవైసి) యొక్క రుజువు. ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; ఇది లేకుంటే బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం–II & III యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేస్తోంది వెబ్ పోర్టల్: **www.vehicleduniya.com** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు) నింపిన తర్వాత & తగినసంతకం చేయడం కూడాఅవసరం. లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను [illegible] **(11)** విజయవంతమైన కొనుగోలుదారుడు చట్టం ప్రకారం వర్తించే విధంగా స్టాంప్, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వెయన్స్‌కు చెల్లించాల్సిన ఛార్జీలు / ఫీజులను భరించాలి. **(12)** విజయవంతమైన బిడ్డరుదారు ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థలు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధ ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జీఎస్టీని ఏదైనా వుంటే చెల్లించాలి.
(13) టెండర్ లేదా బిడ్ ఏదైనా లేదా అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు మరియు ఏ కారణాలను తెలుపకుండానే వేలంను నిలిపివేయు/వాయిదా వేయు/ రద్దుచేయు మరియు అమ్మకపు ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు ఉంది మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకంలోని ఏదైనా నిబంధనలు మరియు షరతులు మార్చుటకు అధికారం కూడా ఉంది.

తేది : 30-10-2024, ప్రదేశం : మంగళగిరి
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09
బ్రాంచ్ ఆఫీసు : 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానిపురం, విజయవాడ-520 012.

ఇ–వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/సాధారణ ప్రజలకు) (సర్ఫాసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

దిగువసంతకందారు అయిన **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనం చేసుకున్నారు,** దిగువ పేర్కొన్న రుణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించబడుతుంది.

1) **దరఖాస్తుదారు మరియు సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా : 1)** శ్రీ నాగేశ్వరి గోల్డ్ వర్క్స్, శ్రీ నాగేశ్వరి గోల్డ్ వర్క్స్, డో.నం.11–57/1–27, షాప్ నం.1 12 కొట్ల కాంప్లెక్స్, చాకలి సందు, శివాలయం వీధి, విజయవాడ–520002, ఆంధ్రప్రదేశ్. ఇక్కడ కూడా : డో.నం.1–1155, డో.నం.283/ఎ1, వార్డు నం.1, మూల్యాంకనం నం.1023001504, జిటి రోడ్డు, శ్రీనివాస మహల్ రోడ్డు, మంగళగిరి, గుంటూరు–522003. మరియు ఇక్కడ కూడా : నం.1–1175, మున్సిపల్ వార్డు నం.1, మూల్యాంకనం నం.1023006775, డో.నం.276/బి1, బస్టాండ్ వద్ద, జిటి రోడ్డు, మంగళగిరి గుంటూరు–522503. 2. కంచర్ల శివ శంకర్, డో.నం.1–1175, పార్కు రోడ్డు 1వ లైన్, శ్రీనివాస మహల్ వెనుక, మంగళగిరి గుంటూరు–522503, ఆంధ్రప్రదేశ్. 3. కంచర్ల వెంకటలక్ష్మి, డో.నం.1–1175, పార్కు రోడ్డు 1వ లైన్, శ్రీనివాస మహల్ వెనుక, మంగళగిరి గుంటూరు–522503, ఆంధ్రప్రదేశ్. **లోన్ అకౌంట్ నం.: 6519237/ 29998559, పూర్తి బకాయి మొత్తాలు : 30 అక్టోబరు, 2024 నాటికి రూ.1,10,09,076/–** (ఒక కోటీ పది లక్షల తొమ్మిది వేల డెభై ఆరు రూపాయలు మాత్రమే). **సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు : ..... నిల్**
స్థిరాస్తి వివరాలు : అంశం నం.1 : రెసిడెన్షియల్ ఆస్తి : ఎపి, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ మంగళగిరి అధికార పరిధిలోని మంగళగిరి గ్రామం వద్ద ఉన్న మున్సిపల్ వార్డు నం.1, డో.నం.276/బి1, బేరింగ్ డో.నం.1–1175 ఆర్.సి.సి. రూఫ్డ్ భవనం కలిగి ఉన్న గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తుల నిర్మాణం 60 చ.గ.లు. లేదా 50.16 చ.మీ.లు. హద్దులు : ఉత్తరం : పసుపులేటి నరసింహారావు ఆస్తి, దక్షిణం : మున్సిపల్ బజారు, తూర్పు : మున్సిపల్ బజారు, పడమర : అప్పికట్ల వెంకటేశ్వర్లు ఆస్తి.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం & తేది సమయం	ఈఎండి చివరి తేది & సమయం
Rs.28,82,304/-	Rs.2,88,230/-	Rs.1,00,000/-	22-11-2024 at 11 AM to 12 Noon	21-11-2024 up to 06:00 p.m

అంశం నం.2 : రెసిడెన్షియల్ కం కమర్షియల్ ఆస్తి : ఎపి, గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ అధికార పరిధిలోని మంగళగిరి గ్రామం వద్ద ఉన్న మున్సిపల్ వార్డు నం.1 డో.నం.283/ఎ1ఎ, బేరింగ్ డో.నం.1–1155 పాత ఆర్.సి.సి. రూఫ్డ్ భవనం నిర్మాణ పరిధి 105 చ.గ.లు. లేదా 87.87 చ.మీ.లు. **హద్దులు : ఉత్తరం :** షేక్ బీబీ జాన్ ఆస్తి 28.8 అ.లు., **దక్షిణం :** మున్సిపల్ బజారు 28.8 అ.లు., **తూర్పు :** మున్సిపల్ బజారు 33.6 అ.లు., **పడమర :** ఉమ్మడి గల్లీ జారు 32.6 అ.లు.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం & తేది సమయం	ఈఎండి చివరి తేది & సమయం
Rs. 39,29,652/-	Rs.3,92,965/-	Rs.1,00,000/-	22-11-2024 at 11 AM to 12 Noon	21-11-2024 up to 06:00 p.m

టెండరు-కం-వేలం విక్రయ నియమాలు మరియు నిబంధనలు :
1. 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ **https://Disposalhub.com** లేదా యాక్షన్ టైగర్ మొబైల్ ఆప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది. **2.** ఆసక్తిగల బిడ్డరుదారు లాగిన్ ఐడి& పాస్‌వర్డ్ ద్వారా https://Disposalhub.com తో (**CSD@Disposalhub.com** తో పేరును రిజిస్టర్‌చేయుటతో ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) పైన ఉన్న **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"**కి అనుకూలంగా డ్రా చేయబడిన రిజర్వ్ ధరలో 10% ఇఎమ్‌డి కోసం ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇఎమ్‌డి చెల్లించబడుతుంది. వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు చేసిన తర్వాత (ఒకసారి), బిడ్ డాక్యుమెంట్‌లను సమర్పించే చివరి తేదీ మరియు సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలనుకుంటున్న బిడ్డర్/కొనుగోలుదారు కింది పత్రాల కాపీలను పొందవలసి ఉంటుంది. i) ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ; ii) పాన్ కార్డ్ యొక్క కాపీ; iii) గుర్తింపు రుజువు/ చిరునామా రుజువు (కెవైసి) అనగా. ఓటరు ఐడి కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ ; అది లేకుండా బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం–2 మరియు 3 యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేయడం (వెబ్ పోర్టల్ **https://Disposalhub.com** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు: అప్పుడు సరిగ్గా పూరించిన తర్వాత మరియు సంతకం చేయడం కూడా అవసరం. **3.** లానిగ్ ఐడి మరియు పాస్‌వర్డ్ [illegible]

తేది : 30-10-2024, ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

సమస్యలు పరిష్కరించాలి సిఎంకు విఆర్ఎల సంఘం వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని, పేస్కేల్ జీతాలు చట్ట విరుద్ధమైన డ్యూటీలు రద్దు చేయాలని ఎపి రెవెన్యూ సహాయకుల సంఘం, గ్రామ సేవకుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు బి.లక్ష్మణరావు బుధవారం సచివాలయంలో సిఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. నామినీ విఆర్ఎలను విఆర్ఎలుగా గుర్తించాలని, నిబంధనలకు విరుద్ధంగా మోపిన నైట్‌డ్యూటీలు, ఇసుక, రైస్‌మిల్ డ్యూటీలను నిలిపి వేయాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు. విఆర్ఓ, అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ ఖాళీ పోస్టులను అర్హులైన విఆర్ఎలతో వెంటనే భర్తీ చేయాలని కోరారు. రైస్ మిల్లుల వద్ద అదనపు డ్యూటీలు వేస్తున్నారని, వారి భద్రత గురించి పట్టించుకోవడం లేదన్నారు. జీతాల పెంపుతో పాటు మిగిలిన విఆర్ఎల సమస్యలపై కొంత సమయం ఇచ్చిన తర్వాత మాట్లాడదామని సిఎం చెప్పినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, బి.లక్ష్మణరావు పేర్కొన్నారు.

క్లీన్ ఎనర్జీ పాలసీ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ జిఓ 37ను బుధవారం విడుదల చేశారు. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయల్స్, ఇవి ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సోలార్ మ్యానుఫ్యాక్చరింగ్, విండ్ టర్బైన్ మ్యానుఫ్యాక్చరింగ్, బ్యాటరీ మ్యానుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులు కోసం ఈ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల అమలు కోసం పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసింది. ఇంధన శాఖ కార్యదర్శి చైర్మన్‌గా, నెడ్‌క్యాప్ ఎండి మెంబర్ కన్వీనర్‌గా ఉండే ఈ కమిటీలో ట్రాన్స్‌కో, డిస్కంల సిఎండిలు, రెవెన్యూ, ఆర్థిక, పరిశ్రమల శాఖల ప్రతినిధులు, ఎపి ఛాంబర్స్, ప్రాజెక్టుల డెవలపర్స్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ఈ ప్రాజెక్టులుగా నెడ్‌క్యాప్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. ఈ ప్రాజెక్టుల కోసం భూమిలిచ్చే రైతులకు ఎకరాకు ఏటా రూ.31వేలు అందిస్తారు. ప్రతి రెండేళ్లకొక్కసారి ఐదుశాతం పెంచుతారు. పిపిపి విధానంలో గ్రీన్ ఎనర్జీ అండ్ సర్క్యులర్ ఎకానమి యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు కేంద్రప్రభుత్వంతో రాష్ట్రప్రభుత్వం చర్చిస్తున్నట్లు వెల్లడించింది.

వలస కార్మికుడి ఆత్మహత్య

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పుష్పిత్ స్టిల్ పరిశ్రమలో పనిచేస్తున్న ఓ వలస కార్మికుడు బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రామ్‌పూర్ జిల్లా జీవైకే కరీం గ్రామానికి చెందిన రాహుల్ (23) అక్టోబర్ ఐదున ఏర్పేడు సమీపంలో ఉన్న పుష్పిత్ స్టీల్ కర్మాగారంలో ఒప్పంద వలస కార్మికుడిగా విధుల్లో చేరాడు. శ్రీకాళహస్తి రూరల్ మండలంలో తన సోదరుడితో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాహుల్ మతి పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రేమ విఫలం కావడంతో ఉరివేసుకున్నాడని కొందరు, పని ఒత్తిడి తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడంటూ మరికొందరు చెబుతున్నారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం చెల్లించడంతో పాటు,

విద్యారంగ సమస్యలపై గళమెత్తిన విద్యార్థి లోకం

(మూడో పేజీ తరువాయి)

నియమించకపోవడంతో రోజు రోజుకూ విద్యార్థుల మరణాలు పెరుగుతున్నాయన్నారు. విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. తిరుపతి జిల్లా గూడూరు సబ్ కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. కర్నూలులో అర్బన్ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో ధర్నా, కొత్తపల్లి, బేతంచర్లలో ర్యాలీ చేపట్టారు. అనంతపురం జిల్లాలో గుంతకల్లు ఆర్‌డిఒ, ఉరవకొండలో తహశీల్దార్ కార్యాలయం, ఎస్‌కె యూనివర్సిటీ విసి, రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. పార్వతీపురం జిల్లా మక్కువ, జియ్యమ్మవలస, అల్లూరి జిల్లా పాడేరు, ఎన్‌టిఆర్ జిల్లాలో తిరువూరు, విస్సన్నపేట, ఎ కొండూరు, అన్నమయ్య జిల్లా సంబేపల్లి,పుల్లంపేట, కడప జిల్లా బద్వేలు, కర్నూలులో గూడూరు, మంత్రాలయం, కృష్ణ జిల్లాలో ఉయ్యూరు, గుడివాడ, బంటుమిల్లిలో నిరసనలు తెలిపారు. గత మూడురోజులుగా చేపట్టిన ఆందోళనలు విజయవంతమయ్యాయి.

పునరావాసానికి ఎసరు

(మూడో పేజీ తరువాయి)

మాట్లాడారు . గత ప్రభుత్వమే రెండు దశలను ప్రతిపాదించిందని, దానితో తమకు ఎటువంటి ప్రమేయం లేదని ఆయన చెప్పారు. అప్పట్లో కోరిన మేరకు రూ.12,250 కోట్లు ఇటీవలే అందాయని తెలిపారు. ఆ మేరకు తొలిదశలో 41.15 మీటర్ల ఎత్తుకే నీరు నిల్వ చేస్తామని , రెండవ దశలో పూర్తిస్థాయి ఎత్తుకు చేరుస్తామని చెప్పారు.

అంగుళం తగ్గించినా ఊరుకోం.. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

పోలవరం ఎత్తును అంగుళం తగ్గించినా ఊరుకునేది లేదని మాజీ మంత్రి, వైసిపి నాయకులు కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన ఈ నిర్ణయానికి చంద్రబాబు మూల్యం చెల్లించుకోకతప్పదని అన్నారు. డెల్టా రైతుల పక్షాన వైసిపి నిలబడి పోరాటం చేస్తుందని చెప్పారు. రైతుల బీమాకు సంబంధించి ప్రీమియం ఎగ్గొట్టడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

- విదేశీ పారిశ్రామిక వేత్తలకు లోకేష్ విజ్ఞప్తి

ఎడబ్ల్యూఎస్ మేనేజింగ్ డైరెక్టర్ రేచల్ స్కాఫ్ బృందంతో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అమెజాన్ డాటా సెంటర్ ఏర్పాటు చేయాలని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యూఎస్) మేనేజింగ్ డైరెక్టర్ రేచల్ స్కాఫ్‌ను విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. అమెరికా పర్యటనలో భాగంగా లాస్‌వెగాస్‌లో ఐటి సర్వ్ సినర్జీ సదస్సుకు బుధవారం లోకేష్ హాజరయ్యారు. ఆ ప్రాంగణంలోనే అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యూఎస్) మేనేజింగ్ డైరెక్టర్ రేచల్ స్కాఫ్‌ను కలిసి రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని కోరారు. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఎపి డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లక్ష్యాల సాధనకు ఎడబ్ల్యూఎస్ నాయకత్వం ఉపకరిస్తుందని చెప్పారు. స్మార్ట్ గవర్నెన్స్ కోసం తమ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికల అమలులో ఎడబ్ల్యూఎస్ సేవలు కీలకపాత్ర వహించే అవకాశాలున్నాయని తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల్లో మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళిక, పౌరసేవలకు ఎడబ్ల్యూఎస్ సహకారం అవసరమని తెలిపారు. ఎపిలో క్లౌడ్ సేవలు అందించే అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్‌తో రేచల్ చెప్పారు. టెక్ టాలెంట్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని నెలకొల్పడానికి రేవేచర్ భాగస్వామ్యం వహించాలని ఆ సంస్థ సిఇవో అశ్విన్ భరత్‌ను లోకేష్ కోరారు.

బ్రాండ్ ఎపి రూపకల్పనకు మద్దతు ఇవ్వండి

బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకు మద్దతు ఇవ్వాలని పెప్సికో మాజీ సిఇవో ఇంద్రా నూయిని లోకేష్ కోరారు. ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్ ప్రాంగణంలో నూయితో భేటీ అయ్యారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తూ వేగవంతమైన అభివృద్ధి దిశగా ఎపి ముందుకు సాగుతోందన్నారు. టెక్నాలజీ, తయారీరంగంలో భాగస్వాములు కావాలని కోరారు. మహిళలకు సాధికారత కల్పించే ఆలోచనలను తమతో పంచుకోవాలని తెలిపారు.

ఎఐ వినియోగంతో సమస్యలకు చెక్ : లోకేష్

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) వినియోగంతో పరిపాలనలో దీర్ఘకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చని లోకేష్ అన్నారు. ఎఐను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఐటి సర్వ్ అలయెన్స్ సినర్జీ సదస్సుకు విశిష్ట అతిథిగా హాజరై లోకేష్ మాట్లాడారు.

భారత్‌లో డాటా విప్లవం రాబోతోందన్నారు. ఈ రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు దేశంలోకి రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో ఇతర రాష్ట్రాలతో కాకుండా ఇతర దేశాలతో పోటీ పడతామని చెప్పారు. ఇటీవల కృష్ణానది వరదల సమయంలో వ్యవసాయానికి వాడే డ్రోన్లను వరద బాధితులకు సాయం అందించేందుకు ఉపయోగించామని తెలిపారు.

సిఎంను కలిసిన ఆశా వర్కర్ల యూనియన్ సమస్యలపై వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్చాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్ల యూనియన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరింది. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, కోశాధికారి ఎ కమల సచివాలయంలో బుధవారం సిఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని కోరారు. రాష్ట్రంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా పనిచేస్తున్న 2361 మందిని ఆశ వర్కర్లుగా గుర్తించాలని కోరారు. గత ప్రభుత్వం ఫిబ్రవరిలో ఆశా వర్కర్లతో చర్చలు జరిపి అంగీకరించిన జీవోలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్ అమలు చేయాలని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ సౌకర్యం, మట్టి ఖర్చులు ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆశాల నియామకాన్ని ప్రభుత్వమే చేపట్టాలని తెలిపారు. రాజకీయ జోక్యం తగ్గించాలని కోరారు. ఎఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన వారికి ఎఎన్ఎం, హెల్త్ సెక్రటరీ, స్టాఫ్ నర్స్ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని కోరారు.

మరిన్ని కరువు మండలాలు

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇప్పటికే ప్రకటించినవి కాకుండా రాష్ట్రంలో మరిన్ని కరువు మండలాలను గుర్తించాలని ఎపి రైతు సంఘం డిమాండ్ చేసింది.అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య జిల్లాలో అన్ని మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించాలని, కర్నూలు జిల్లాలో మరో మూడు మండలాలను కూడా ఈ జాబితాలో చేర్చాలని కోరింది. ఈ మేరకు ఆసంఘం అధ్యక్షకార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డిలు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం గుర్తించిన కరువు మండలాల్లో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని కోరారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాయలసీమ జిల్లాల్లో ప్రభుత్వం గుర్తించి విడుదల చేసిన జాబితాలో 54 మండలాలు మాత్రమే ఉన్నాయని, మరికొన్నింటిని విస్మరించారని తెలిపారు. అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, కర్నూలు జిల్లాల్లోని మరికొన్ని మండలాల్లో కనీసం 30 శాతం దిగుబడి కూడా రాలేదని తెలిపారు. మొదటి పంటను తొలగించి మరో పంట వేసినా రెండో పంటలో కూడా దిగుబడి రాక రైతులు నష్టపోయారని చెప్పారు. కర్నూలు జిల్లాలో పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాల్లో సుమారు 10 వేల ఎకరాలలో వేసిన వేరుశనగ పంట 10 క్వింటాళ్ళు దిగుబడి రావలసి ఉండగా మూడు, నాలుగు కింటాళ్లకు మించి రాలేదన్నారు. అనంతపురం, సత్యసాయి, జిల్లాల్లో అన్ని మండలాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల అసలు పంటలు వేయకపోవడమో, వేసినా పూర్తిగా దెబ్బతిని రైతులు పెట్టిన పెట్టుబడులు కోల్పోవడమో జరిగిందని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో పుల్లంపేట, చిట్వేలు, ఓబుళవారిపల్లె, పెనగలూరు, నందలూరు వంటి మండలాలలో వర్షాభావం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కరువు మండలాల ప్రకటనతోనే సరిపెట్టుకోకుండా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, పంటల బీమా అమలు చేయాలని కోరారు. గత ఏడాది ఖరీఫ్, రబీ పంటల బీమా పరిహారం తక్షణం రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర కమిటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

పున:సమీక్షించాలి: సిపిఐ

ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాలపై పున:సమీక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో 24 మండలాల్లో కరువు తాండవం చేస్తుంటే కేవలం 2 మండలాలను ప్రకటించారని, కడప జిల్లాలో 20 మండలాల్లో కరువు పరిస్థితి ఉంటే ఒక్క మండలాన్ని ప్రకటించలేదని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మండలాల్లో సాగయిన పంటలు పూర్తిగా ఎండిపో యాయని, అదును తప్పి వర్షాలు పడటంతో రైతుల శ్రమ వృథా అయ్యిందన్నారు. దీంతో రైతులు పెట్టుబడి రాక అప్పుల పాలయ్యారని చెప్పారు. పెదముడియం, తొండూరు, కలసపాడులలో సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదన్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని కరువు మండలాలను ప్రకటించాలని కోరారు.

డ్వాక్రా సంఘాలకు మరింత చేయూత

- లబ్ధిదారుల ఎంపికకు ప్రొఫైలింగ్ యాప్
- మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం మరింత చేయూతనిస్తుందని, పేదరిక నిర్మూలనలో భాగంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్ యాప్ తోడ్పాటునందిస్తుందని మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. విజయవాడ బందరు రోడ్డులోని అమరావతి కన్వెన్షన్ హాల్‌లో మెప్మా స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ యాప్‌పై బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. డ్వాక్రా, మెప్మా సంఘాల సభ్యులకు సిఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా పేద ప్రజలకు చేరువ కావాలంటే డేటా ప్రొఫైలింగ్ ఎంతో అవసరమన్నారు. గత ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రొఫైల్ యాప్ ద్వారా డిసెంబరు నెలాఖరు నాటికి డేటా బేస్ మొత్తం సిద్ధమవుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 2,78,407 మెప్మా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన డేటా ప్రాసెస్ సరిగ్గా జరగలేదన్నారు. టిడ్కో ఇళ్లు నిర్మించిన చోటే వారు ఉపాధి పొందేలా షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే వారు పట్టణాలకు వచ్చే అవకాశం ఉండదని సిఎం ఆదేశించారని, అందుకు అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు. ఈ వర్క్‌షాప్‌లో మెప్మా ఎమ్‌డి తేజ్ భరత్, అన్ని జిల్లాల పీడీలు ఉన్నారు.

జనవరి నుంచి రాజధాని పనులు

రాజధాని అమరావతి నిర్మాణ పనులు జనవరి నుంచి పూర్తి స్థాయిలో అన్ని టెండర్స్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. రాజధాని నిర్మాణం కోసం కొన్ని కమిటీలు వేశామని, ఈ నెలాఖరులోగా కమిటీల నివేదికలు ఇస్తాయన్నారు. వాటిని సిఆర్‌డిఎ అథారిటీ, కేబినెట్‌లో పెట్టి అప్రూవల్ తీసుకుంటామన్నారు. నవంబరు 15 నాటికి ప్రాసెస్ అంతా ముగుస్తుందని, డిసెంబరు 31 నాటికి ఒకటి, రెండు మినహా అన్ని టెండర్లు పిలుస్తామని మంత్రి తెలిపారు. రోడ్లు, బిల్డింగ్స్ డిజైన్స్‌లో ఎలాంటి మార్పులు చేర్పులు చేయడం లేదని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో నిపుణులను అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తామన్నారు.

అధైర్య పడకండి.. తోడుగా ఉంటా

- రైతన్నకు మేలు చేయకపోతే పోరాటమే
- ప్రజాదర్బార్‌లో మాజీ సిఎం వైఎస్ జగన్

సమస్యలు వింటున్న వైఎస్ జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

ఎవరూ అధైర్య పడకండని తోడుగా తానుంటానని, రైతన్నలకు మేలు చేయకపోతే పోరాటం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం రెండో రోజు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌ను ఉల్లి రైతులు కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఉల్లి పంట దెబ్బతిందని, దీనివల్ల తీవ్ర నష్టం జరిగిందని, నష్టపోయిన తమకు పరిహారం ఇచ్చేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం ముందుకు రావడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జగన్ స్పందిస్తూ రైతులకు న్యాయం జరగకపోతే పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా బద్వేలు, జమ్మలమడుగు నియోజక వర్గాలలో ఉన్న సమస్యలను మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. అంతర్గత సమస్యల వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. సమస్య ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, లేకపోతే నాయకుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నాయకుల మధ్య అభిప్రాయబేధాలు ఉంటే తన దృష్టికి తేవాలని జిల్లా నాయకులను ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్.అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు జగన్ దీపావళి శుభాకాంక్షలు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలుగు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీకని, దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని ఆక్షాంక్షించారు.

తెలంగాణలో మయోనైజ్ ఫుడ్‌పై నిషేధం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న మయోనైజ్‌ను తెలంగాణ ప్రభుత్వం నిషేధించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయాలని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌ను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీపై మంత్రి సమీక్షించారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మోమోస్ తిని పలువురు అస్వస్థతకు గురైన ఘటనపై ఆరా తీశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో కలిపి తినే మయోనైజ్‌ను కల్తీ ఎగ్స్‌తో, ఉడకబెట్టని ఎగ్స్‌తో తయారు చేస్తున్నారని, దానివల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని మంత్రికి అధికారులు వివరించారు. మయోనైజ్ క్వాలిటీ, అది తిన్న తర్వాత కలిగే దుష్పరిణామాలపై పదుల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కేరళలో ఈ తరహా మయోనైజ్ తయారీని అక్కడి ప్రభుత్వం నిషేధించిందని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మన రాష్ట్రంలోనూ నిషేధం విధించాలని అధికారులు మంత్రిని కోరారు. ఈ అంశంపై పలువురు డాక్టర్లు, ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులతో చర్చించిన మంత్రి... మయోనైజ్‌పై నిషేధం విధించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

వేదికపై అభివాదం చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు, ప్రజాసంఘాల నాయకులు

కృష్ణా-గుంటూరు పిడిఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావు

(మూడో పేజీ తరువాయి)

ఆశించారు. యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె సుబ్బరావమ్మ, ఆవాజ్ కార్యదర్శి శిష్టి, జనవిజ్ఞాన వేదిక నాయకులు కె శ్రీనివాస్, ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ నాయకులు వెంకట్రావు, మెడికల్ రిప్రజెంట్ అసోసియేషన్ నాయకులు కృష్ణయ్య, ఎస్‌టిఇఎ నాయకులు ప్రభాకర్ వారి సంఘాల తరపున మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. నవంబరు 6వ తేదీలోపు ఓటర్లుగా నమోదు చేసుకుని లక్ష్మణరావుకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సహాధ్యక్షులు ఎఎన్ కుసుమ కుమారి, కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, కెఎ ఉమామహేశ్వరరావు, టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, ఎన్ కుమార్ రాజా, ఎం హనుమంతరావు, లయోల మాజీ ప్రిన్సిపల్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళంలో రేపు ఉచిత సిలిండర్లు ప్రారంభం

పెట్రోలియం సంస్థలకు రూ.894 కోట్ల చెక్కు అందజేసిన సిఎం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం నవంబరు 1న శ్రీకాకుళంలో సిఎం చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి అయ్యే సబ్సిడీలో మొదటి విడతగా రూ.894 కోట్లు చెక్కును గ్యాస్ సరఫరా చేసే హిందూస్తాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి బుధవారం అందజేశారు. ఏడాదికి మూడు సిలిండర్లకు కలిపి రూ.2,684 కోట్ల ఆర్థిక భారాన్ని ప్రభుత్వం భరించనుంది. ఈ పథకం కోసం ఈనెల 29నుంచి గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకు కల్పించింది. కేంద్రం ఇచ్చే రూ.25ల రాయితీ పోనూ మిగిలిన రూ.876లను రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది ఈ కార్యక్రమంలో పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సివిల్ సప్లై శాఖ అధికారులు పాల్గొన్నారు.

సిఎంతో నీతి ఆయోగ్ ప్రతినిధుల భేటీ

స్వర్ణ ఆంధ్రపదేశ్ -2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులు, పలు రంగాల నిపుణులు బుధవారం సిఎం చంద్రబాబునాయుడుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో బుడమేరు వరదల్లో నీటి కోసం మహిళలు పడుతున్న ఇబ్బందులపై తీసిన ఫొటో (అవార్డు దక్కించుకున్న చిత్రం), ఇన్‌సెట్‌లో ఎ.రామచంద్రరావు

ప్రజాశక్తి ఫొటో జర్నలిస్టు రామచంద్రరావుకు అవార్డు

- 1న విజయవాడలో ప్రదానం

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

నవంబర్ 1వ తేదీన ప్రపంచ ఫొటో జర్నలిజం దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఫొటో కాంటెస్ట్-2024లో ప్రజాశక్తి ఫొటో జర్నలిస్టు అప్పినేని రామచంద్రరావు (రాము)కు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లో సంభవించిన బుడమేరు వరదల సందర్భంగా నీటి కోసం మహిళలు పడుతున్న ఇబ్బందులపై "వాటర్ ప్లీజ్ కాన్సెప్ట్'తో తీసిన ఫొటోకు అవార్డు దక్కింది. నవంబర్ 1న జరిగే ఫొటో జర్నలిజం డే సందర్భంగా నగరంలోని బాలోత్సవ్ భవన్లో జరిగే వేడుకల్లో రామచంద్రరావుకు అవార్డును బహూకరించనున్నారు.

ఉక్కు భూముల కాజేతకు కుట్ర

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ భూములను అదానీకి కట్టబెట్టాలన్న కుట్ర జరుగుతోందని జివిఎంసి 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 1357వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ అదానీ గంగవరం పోర్టు వారికి ఉక్కు భూములను కట్టబెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. దుందుడుకుగా ముందుకెళ్తే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

షర్మిలకు భద్రత పెంచాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిలకు భద్రత పెంచాలని డిజిపిని ఆ పార్టీ నాయకులు కోరారు. పార్టీ రాష్ట్ర నాయకులు నరహరిశెట్టి నరసింహారావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ బుధవారం డిజిపి ద్వారకా తిరుమలరావు అందుబాటులో లేకపోవడంతో ఒఎస్‌డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

కరువు కోతలు

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు, శ్రీకాకుళం, పల్నాడు, విజయనగరం, అనకాపల్లిలో డ్రైస్పెల్ మండలాలున్నప్పటికీ ఒక్క మండలాన్ని కూడా గుర్తించలేదు.

ప్రాతిపదిక ఏమిటి?

నైరుతి రుతుపవనాల సమయం (ఖరీఫ్) జూన్-సెప్టెంబర్ మధ్య సగటు గణాంకాల ప్రకారం సాధారణ వర్షపాతం నమోదైంది. జిల్లాల సరాసరి కూడా అలాగే ఉంది. నెలల వారిగా, మండలాల వారీగా చూస్తేనే వాస్తవం బోధ పడుతుంది. జూన్‌లో జూన్‌లో 61 మండలాల్లో, జులై 210, ఆగస్టు 196, సెప్టెంబర్ 217 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురిసింది. జులైలో 58, ఆగస్టు 35, సెప్టెంబర్ 68 మండలాల్లో అత్యల్ప (వర్షపులోటు 60 శాతం పైన) వర్షం నమోదైంది. కానీ ప్రభుత్వం ఈ అంశాలను పరిశీలనలోకి తీసుకోలేదు. జూన్-సెప్టెంబర్ వరకు మూడు మాసాల్లో మొత్తం కురిసిన వర్షపాతాన్ని గుర్తించింది. ఆ ప్రకారం జూన్ చివరికి 61, జూలై చివరికి 38, ఆగస్టు చివరికి 38, సెప్టెంబర్ చివరికి 54 మండలాల్లో తక్కువ వర్షం కురిసినట్లు పరిగణనలోకి తీసుకొని, ఆ మేరకే కరువు మండలాలను ప్రకటించినట్లు తెలుస్తోంది.

డ్రైస్పెల్ మండలాలు

జిల్లా	మొత్తం మండలాలు	జులై	ఆగస్టు	సెప్టెంబర్
శ్రీకాకుళం	30	16	20	20
విజయనగరం	27	01	09	13
మన్యం	15	05	05	06
అల్లూరి	22	02	03	04
విశాఖ	11	00	08	08
అనకాపల్లి	24	01	10	10
కాకినాడ	21	00	00	01
కోనసీమ	22	00	00	01
తూర్పుగోదావరి	19	00	01	01
పశ్చిమగోదావరి	20	00	02	02
ఏలూరు	27	00	02	06
కృష్ణా	25	00	03	06
ఎన్‌టిఆర్	20	01	01	05
గుంటూరు	18	03	03	03
బాపట్ల	25	03	06	07
పల్నాడు	28	04	05	16
ప్రకాశం	38	05	18	28
నెల్లూరు	38	00	19	30
కర్నూలు	26	11	14	15
నంద్యాల	29	04	05	13
అనంతపురం	31	17	24	28
శ్రీసత్యసాయి	32	09	18	27
కడప	36	19	26	31
అన్నమయ్య	30	07	23	28
చిత్తూరు	31	05	14	24
తిరుపతి	34	00	05	14
మొత్తం	**679**	**113**	**244**	**347**

ఢిల్లీలో పడిపోయిన వాయుకాలుష్యం

న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి నాణ్యత పడిపోయింది. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎక్యూఐ 300 పైనే నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఇక ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో ఆనంద్ విహార్‌లో 351, బవానాలో 319, అశోక్ విహార్ ప్రాంతంలో 351, వాజీపూర్‌లో 327గా ఎక్యూఐ నమోదైంది. అయా నగర్‌లో 290 వద్ద ఎక్యూఐ నమోదైంది. గాలి నాణ్యతలు పడిపోవడంతో ఢిల్లీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కెనరా బ్యాంక్ | నిడమానూరు బ్రాంచ్ (13763) కృష్ణా జిల్లా. ఫోన్: 9492834257

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం
https://www.bankeauctions.com

వాహనము వివరములు	రిజర్వు ధర & ధరావత్తు
MARUTI SUZUKI EECO 5 STAR AC 1.2L, 5MT (PASSENGER CAR), REG NO: AP40J 8672, MODEL 2023, ENGINE NO. K12NN4054994, CHASSIS NO. MA3JDT08WPCB68835	రిజర్వు ధర: రూ. 4,00,000/- ధరావత్తు (EMD) : రూ. 40,000/-

ఋణగ్రహీత: శ్రీమతి మామిళ్లపల్లి దేవకి, భర్త: వేణు గోపాల్, తేది 28.10.2024 నాటికి లోన్ అకౌంట్ నెం. 161001639240 క్రింద చెల్లించిన మొత్తం బకాయి: రూ. 5,68,841/- + వడ్డీ, ఖర్చులు

● వాహనం తనిఖీ కొరకు తేది 19.11.2024 వరకు బ్యాంక్ పనిదినములలో సంప్రదించవలెను. ● వేలము తేదీ, సమయము: 20.11.2024 ఉ॥ 10:30 గం॥లకు (ధరావత్తు సొమ్మును తేది 19.11.2024, సా॥ 4:00 గం॥ల లోగా చెల్లించవలెను). ● ఇ-వేలం అమ్మకం జరుగు పోర్టల్: https://www.bankeauctions.com ● ధరావత్తు డ్రాఫ్ట్: "కెనరా బ్యాంక్, నిడమానూరు బ్రాంచ్" పేరున తీయవలెను. లేనిచో "కెనరా బ్యాంక్, నిడమానూరు బ్రాంచ్ వారి A/c No.209272434, IFSC Code:CNRB0013763" ద్వారా జమచేయవచ్చును. ● "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" పద్ధతిలో విక్రయించబడును. ● బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. ● వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వ హక్కులు కలవు. ● విజయవంతమైన బిడ్డరు వాహనం యొక్క గోడౌన్ పార్కింగ్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ మొదలైన వాటికోసం అయ్యే అన్ని ఛార్జీలు భరించవలసి ఉంటుంది. ● ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 29.10.2024 సం/- అధీకృత అధికారి

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత : 1) మెస్సర్స్ శ్రీ సాయి దుర్గ ఎంటర్‌ప్రైజెస్, డి.నెం. 20-286, గౌరీశంకర్ నగర్, బల్లెంవారి వీధి, విజయవాడ - 7, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520007. **1 ఎ) శ్రీ అవులపాటి రవీంద్రనాథ్,** తండ్రి : పిచ్చయ్య, (ప్రొప్రయిటర్), డి.నెం. 48-11/2-2, శాఖమూరి శివయ్య వీధి, కరెన్సీనగర్, విజయవాడ, ఎపి - 522008. **సహా-ఋణగ్రహీత / హామీదారు : సానికొమ్ము కొండారెడ్డి,** తండ్రి : చిన్న కాశయ్య (హామీదారు) డి.నెం. 41-30/1-79, రెవిన్యూ వార్డు నెం. 15, బాపయ్య నగర్, రాణిగారితోట, కృష్ణలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520013.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ శ్రీ సాయి దుర్గ ఎంటర్‌ప్రైజెస్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 11-12-2018** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 29-10-2019** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్‌బి బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 11-12-2018** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు ఆనుషంగికంగా సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో పేర్కొన్న ఆస్తి అమ్మకానికి తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

1. తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి : శ్రీ సానికొమ్ము కొండారెడ్డి, తండ్రి : చిన్న కాశయ్య గారి పేరిట ఎపి-520013, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, కృష్ణలంక, రాణిగారితోట, బాపయ్యనగర్, రెవిన్యూ వార్డు నెం. 15, పాత బ్లాక్ నెం. 238504, ప్రజెంట్ అసెస్‌మెంట్ నెం. 1073119485, డి.నెం. 41-30/1-79, ఎన్‌టిఎస్ నెం. 368/3 & 369/1 వద్ద 72.00 చ॥గల విస్తీర్ణంలోని ఆస్తి [illegible]

తేది : 29-10-2024 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత : 1 ఎ) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహా కాటన్ ట్రేడర్స్, [illegible]

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహా కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 30-07-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 19-11-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

[illegible]

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 30-07-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు [illegible]

షెడ్యూల్ ఆస్తి

[illegible]

తేది : 29-10-2024 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హారిస్ వైపే భారతీయ అమెరికన్ల మొగ్గు

- 2020తో పోలిస్తే తగ్గిన మద్దతు
- తాజా సర్వేలో వెల్లడి

వాషింగ్టన్ : డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌వైపే భారతీయ అమెరికన్లు మొగ్గు చూపుతున్నారని తాజా సర్వేలో వెల్లడైంది. 61 శాతం మంది హారిస్‌కే ఓటు వేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 31 శాతం మంది ట్రంప్‌కు మద్దతిస్తున్నారు. యుగవ్‌తో కలిసి కార్నేజ్ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ నిర్వహించిన ఇండియన్ అమెరికన్ యాటిట్యూడ్స్ సర్వే (ఐఎఎఎస్) 2024లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే వివరాలను సోమవారం ప్రచురించారు. అయితే డెమొక్రాట్లకు ఆందోళన కలిగించే అంశాలు కూడా కొన్ని వున్నాయి.

2020తో పోలిస్తే డెమొక్రటిక్ అభ్యర్థికి భారతీయ అమెరికన్ల మద్దతు కొంచెం తగ్గిందనే చెప్పాల్సి వస్తుందని సర్వే పేర్కొంటోంది. ఆనాడు 68శాతం మంది జో బైడెన్‌కు మద్దతిచ్చారు. ఇప్పుడు డెమొక్రటిక్ పార్టీకి మద్దతు 61 శాతానికి పడిపోయింది. అలాగే నాలుగేళ్ళ నాడు ట్రంప్‌కు 22 శాతమే మద్దతు రాగా, ఇప్పుడు అది 31 శాతానికి పెరిగింది. తాము డెమొక్రాట్లమని చెప్పుకునే ఇండియన్ అమెరికన్స్ సంఖ్య కూడా 56 శాతం నండి 47 శాతానికి క్షీణించింది. అలాగే డెమొక్రాట్లవైపు మొగ్గుచూపే వారి సంఖ్య కూడా 66 శాతం నుండి 57 శాతానికి పడిపోయింది.

40 ఏళ్లలోపు వయస్సు వున్న ఇండియన్ అమెరికన్ పురుషుల్లో 48 శాతం మంది ట్రంప్‌తో వున్నారు. హారిస్ వైపు 44 శాతం మందే వున్నారు. అమెరికా ఎన్నికల చరిత్రలో రిపబ్లికన్ అభ్యర్థికి యువ భారతీయ పురుషులు మద్దతు పెరగడం ఇదే మొట్టమొదటిసారి. భారత్‌లో జన్మించి, అమెరికాలో స్థిరపడిన వారితో పోల్చుకుంటే అమెరికాలో జన్మించిన భారతీయ సంతతి వర్గాల్లో కూడా ట్రంప్‌కే మద్దతు ఎక్కువగా వుంది.

ఇండియన్ అమెరికన్ ఓటర్లలో దేశ ఆర్థిక పరిస్థితుల పట్ల ఆందోళనల తర్వాత రెండో ప్రధానమైన అంశంగా అబార్షన్ హక్కులు వుంది. డెమొక్రటిక్ పార్టీ కీలక ప్రచారంశం కూడా ఇదే. ట్రంప్‌కు వున్న మద్దతుతో పోల్చుకుంటే అన్ని వయస్సుల మహిళా ఓటర్లు కూడా హారిస్ వైపే మొగ్గు చూపుతున్నారని సర్వే వెల్లడిస్తోంది. అలాగే పురుషుల్లో కూడా ఈ చీలిక కనిపిస్తోంది. వృద్ధులైన ఓటర్లు హారిస్‌కే మద్దతిస్తున్నారు. నాలుగేళ్ళనాటితో పోల్చుకుంటే దేశీ ఓటర్లు కూడా ఎక్కువమంది వామపక్షం వైపు మొగ్గు చూపుతున్నారు.

జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీకి చెందిన దేవేష్ కపూర్, కార్నేజ్ ఎండోమెంట్‌కి చెందిన మిలాన్ వైష్ణవ్, అమెరికన్ యూనివర్శిటీకి చెందిన సుమిత్రా బదరినాథన్‌లు ఈ సర్వే నిర్వహించారు. సెప్టెంబరు రెండో వారం నుండి అక్టోబరు రెండో వారం వరకు 714 మంది ఇండియన్ అమెరికన్‌లను వీరు సర్వే చేశారు. 2020లో కూడా ఇదే రీతిలో సర్వే జరిగింది. ఇండియన్ అమెరికన్స్‌లో రాజకీయ, సామాజిక వైఖరులను పరిశీలించే రీతిలో జరిగిన మొట్టమొదటి సర్వే అది.

దేశవ్యాప్తంగా 52లక్షల మంది భారతీయ మూలాలు కలిగిన వారు అమెరికాలో వున్నారు. వారిలో 26లక్షల మంది అమెరికన్ పౌరులు గానే సర్వే అంచనా వేసింది. అమెరికాలో రెండో అతిపెద్ద వలస సమూహంగా ఇండియన్ అమెరికన్స్ వున్నారు. మొదటి స్థానం మెక్సికన్ అమెరికన్స్. ఈ నేపథ్యంలో ఇండియన్ అమెరికన్స్ కీలకమైన ఓటింగ్ సమూహంగా మారారు. వీరిలో 96శాతంమంది ఓటర్లే. వారి ప్రధాన ఆదాయం వార్షికంగా 1,53,000 డాలర్లుగా వుంది. అంటే జాతీయ సగటుకన్నా రెట్టింపు అని సర్వే పేర్కొంది. వారి రాజకీయ ప్రభావం కూడా పరిగణనలోకి తీసకునే రీతిలోనే వుంది. హారిస్ నామినేషన్ సమయంలో ఆ అంశం బాగా కనిపించింది. ఆర్థిక, వ్యాపార, విద్యా, వైద్య రంగాల్లో కూడా వీరు వుండడంతో ప్రజా జీవనంలో వారి ప్రాబల్యం ఎక్కువగానే వుంది. పైగా డోలాయమానం అధికంగా వుండే రాష్ట్రాల్లో వీరు ప్రధానంగా వుండడం మరో కీలకాంశం.

హారిస్‌కు మద్దతిస్తున్న వారిలో మొదటి స్థానంలో ఆఫ్రికన్ అమెరికన్స్ వున్నారు. వీరు 77 శాతంగా వున్నారు. ఆ తర్వాత ఇండియన్ అమెరికన్స్ 61 శాతంగా వున్నారు. 58 శాతం మంది హిస్పానిక్స్, 41 శాతంమంది శ్వేత జాతీయల మద్దతు హారిస్‌కు వుంది. అలాగే వామపక్ష భావజాలం వైపు మొగ్గు చూపుతున్న వారిలో హారిస్‌కు మద్దతిచ్చే వారి సంఖ్య 47 నుండి 55 శాతానికి పెరిగింది.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత : 1) మెస్సర్స్ గోపి కృష్ణ కాటన్ ట్రేడర్స్, [illegible]

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ గోపి కృష్ణ కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-09-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 14-11-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

[illegible]

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-09-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు [illegible]

షెడ్యూల్ ఆస్తి

[illegible]

తేది : 29-10-2024 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత : 1) మెస్సర్స్ విజయలక్ష్మి కాటన్ ట్రేడర్స్, [illegible]

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ విజయలక్ష్మి కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 30-06-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 26-04-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

[illegible]

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 30-06-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు [illegible]

షెడ్యూల్ ఆస్తి

[illegible]

తేది : 29-10-2024 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎపి భవన్ రీ డెవలప్‌మెంట్ డిజైన్లకు టెండర్లు ఆహ్వానం

- 28లోపు ప్రతిపాదనలు సమర్పించాలని నోటిఫికేషన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలో నూతన ఎపి భవన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. 'రీ డెవలప్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భవన్' పేరుతో డిజైన్లకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర విభజన తరువాత ఢిల్లీ ఎపి భవన్ విభజన చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు రెండు రాష్ట్రాల అధికారులు చర్చించి భవన్ విభజన ఖరారు చేశారు. రెండు రాష్ట్రాల అధికారుల ప్రతిపాదనకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న భవనాలను రెండు రాష్ట్రాలు వినియోగించుకుంటున్నాయి. కొత్త భవన్ నిర్మాణం చేపట్టాల్సి రావడంతో డిజైన్ల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టింది. ప్రస్తుతం గోదావరి, స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడి హౌస్ మూడు చోట్ల నిర్మాణానికి డిజైన్లు ఆహ్వానించింది. మూడు ప్రదేశాల్లో కలిపి మొత్తం 11.53 ఎకరాల్లో ఎపి భవన్ నిర్మాణానికి డిజైన్లు కోరింది. ఆసక్తి ఉన్న గుత్తేదారులు తమ 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్'ను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చింది. నవంబరు 28లోపు ప్రతిపాదనలు సమర్పించాలని నోటిఫికేషన్‌లో రహదారులు, భవనాలశాఖ విజయవాడ సర్కిల్ ఎస్ఇ స్పష్టం చేసింది.

స్పెయిన్‌లో వరదల బీభత్సం

- 64మంది మృతి

మాడ్రిడ్ : స్పెయిన్‌లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. తూర్పు ప్రాంతంలోని వలెన్సియాలో ఈ కారణంగా 64మంది మరణించారని అధికారులు బుధవారం తెలిపారు. మంగళవారం దక్షిణ, తూర్పు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిశాయి. దీంతో మలగలోని అలోరా పట్టణంలో భారీ వర్షాలతో సంభవించిన వరద నీటి ఉధృతికి కార్లకు కార్లు కొట్టుకుపోతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వలెన్సియా ప్రాంతంలో ఏడాదిపాటు పడే వర్షం కేవలం 8గంటల్లో పడిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఫ్రెంచ్ రాయబారి ఫోన్ దొంగతనం : నలుగురు అరెస్టు

న్యూఢిల్లీ : ఫ్రెంచ్ రాయబారి డాక్టర్ థియరీ మౌథౌ మొబైల్ ఫోన్ దొంగిలించిన కేసులో నలుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. భారత్ పర్యటనకు వచ్చిన డాక్టర్ మౌథౌ, అతని భార్య ఈ నెల 20న ఢిల్లీలోని చాందినీ చౌక్ ప్రాంతంలో జైన్ మందిర్ సమీపంలో దీపావళి మార్కెట్‌ను పరిశీలిస్తున్న సమయంలో మొబైల్ ఫోన్‌ను దొంగిలించారు.

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

FORM - 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 518 of 2023 in OA No. 858 of 2020
Union Bank of India (e-Andhra Bank), Main Branch, Eluru Road, Gudivada, Krishna District
Versus
Shri Polavarapu Janardhan & Others

To
(CD-1) Shri Polavarapu Janardhan, S/o. Sri Jagadishwara Rao, D.No. 54-20/8-10C, Plot No. 48, Road No. 3, Kanakadurga Officers Colony, Vijayawada - 520008
(CD-2) Mrs. Polavarapu Sridevi, W/o. Mr. Polavarapu Janardhan, D.No. 54-20/8-10C, Plot No. 48, Road No. 3, Kanakadurga Officers Colony, Vijayawada - 520008
(CD-3) Mr. Potluri Venkata Appa Rao, S/o. Sri Suryanarayana Rao, D.No. 10/154-H5, 4th Lane, Rajendra Nagar, Gudivada - 521301, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated 17-11-2023 in **O.A.No. 518 of 2023 for Rs. 76,31,784/-** with future interest @ 10.20% p.a. with quarterly rests from 01-03-2020 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the **proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY

SCHEDULE - B : Property covered under registered title deed No. 2702/2008 dated 14-07-2008 of SRO Samarlakota, East Godavari District of No.1
All that the part and parcel of the property in East Godavari District, Samarlakota Sub registry, Samarlakota Mandal, Bhimavaram village property covered under old RS No. 89/1, New RS No. 96/3 measuring an extent of Ac. 1.00 cents out of Ac. 4.30 cents situated within the following **boundaries : East :** Dondapadu Pantakaluva; **South :** Property of K Seetharatnam; **West :** Sarpavaram Pantakaluva; **North :** Property of M Vara Lakshmi.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 15th October, 2024) **(B.N.S.V.S.K. BANGARRAJU)**
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

HDB FINANCIAL SERVICES | **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డు ఆఫీసు : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09
బ్రాంచ్ ఆఫీసు : 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానిపురం, విజయవాడ-520 012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహా-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి) (SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించే హక్కు కలదు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు & చిరునామా : 1) వందన శారీస్ అండ్ హ్యాండ్లూమ్స్, డి.నెం: 2-1-5/5, చందు కాంప్లెక్స్, గాంధీ చౌక్, తెనాలి-522201, ఆంధ్రప్రదేశ్, **2) సకమూరి పూర్ణచంద్,** ఫ్లాట్ నెం.403, శ్రీ హెూమ్స్, డి.నెం: 4-29-144, భాస్కర్ రావు దిబ్బ, నందులపేట, తెనాలి-522201, ఆంధ్రప్రదేశ్, **3) సాకమూరి రామ తులసి,** ఫ్లోట్ నెం:403, శ్రీ హెూమ్స్, డి.నెం:4-29-144, భాస్కర్ రావు దిబ్బ, నందులపేట, తెనాలి-522201, ఆంధ్రప్రదేశ్, **4) రామ తులసి సాకమూరి,** ఫ్లోర్ నెం:403, 4వ అంతస్తు, భాస్కరరావు పేట, ఇతానగర్, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522201, **5) పూర్ణచంద్ సాకమూరి,** డి.నెం.2-1-5/5, చందు కాంప్లెక్స్, గాంధీచౌక్, తెనాలి, ఆంధ్రప్రదేశ్- 522201. **రుణ ఖాతా నెం. 9014144/16225182/8814127**

పూర్తి బాకీపడిన మొత్తం : 30-10-2024 నాటికి రూ. 54,41,633/- (రూపాయలు యాభైనాలుగు లక్షల నలభైఒకవేల ఆరువందల ముప్పైమూడు మాత్రమే). **రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి : -నిల్**

స్థిరాస్తికి సంబంధించి వివరాలు :

ఆస్తి యొక్క షెడ్యూల్ 1 : తెనాలి మున్సిపాలిటీ, తెనాలి సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డోర్ నెం.1-12-16 కలిగిన ఆస్తి, టి.ఎస్.నెం.518/7, వార్డు నెం.8, బ్లాక్ నెం.10లోని 105.98 చ.గ.ల విస్తీర్ణపు స్థలంపై దాబా విస్తీర్ణం. సరిహద్దుగా ఉంది. **ఉత్తరం :** సాదు వెంకట శ్రీనివాసరావు ఆస్తి, **దక్షిణం :** యడ్లపల్లి జయ లక్ష్మి ఆస్తి, **తూర్పు :** వెల్లంకవారి వీధి పేరుతో మున్సిపాలిటీ బజార్, **పడమర :** కడియాల విజయ లక్ష్మి ఆస్తి.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం & తేది సమయం	ఈఎండి చివరి తేది & సమయం
Rs.40,03,209/-	Rs.4,00,321/--	Rs.1,00,000/-	22-11-2024 at 11 AM to 12 Noon	21-11-2024 up to 06:00 p.m

టెండర్ మరియు వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు :

(1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ : www.vehicleduniya.com మొబైల్ యాప్ ద్వారా వేలం అమ్మకం అనునవి "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును. **(2)** ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలి: **www.vehicleduniya.com** (యూజర్ ఐడి&పాస్‌వర్డ్‌ను **https://www.bankeauctions.com** లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారాఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"** వారి పేరున తీసిన ఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. బిడ్డరుదారుచే రిజిస్ట్రేషన్ తరువాత (వన్ టైమ్) వెబ్ పోర్టల్‌లో, బిడ్ పత్రాలను సమర్పించే చివరి తేదీ & సమయానికి ముందు [illegible] i) NEFT/RTGS [illegible] www.vehicleduniya.com [illegible] **మెయిల్ ఐడి: property@vehicleduniya.com, pratap@vehicleduniya.com, 8860426610, yogesh@vehicleduniya.com, 9109689799.** [illegible]

(4) [illegible] **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** [illegible] **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానిపురం, విజయవాడ-520012.** [illegible] **& అక్కడ అలాగే ప్రాతిపదికన"** [illegible] 22-11-2024న ఉ.10.30గం.లకు [illegible]

(10) అమ్మకపు ధ్రువీకరణ పత్రం అధీకృత అధికారి జారీ చేయబడుతుంది విజయవంతమైన కొనుగోలుదారు వారి పేరున ఇక్కడ నిర్దేశించిన సమయ పరిమితిలోపు మొత్తం విక్రయ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే. **(11)** విజయవంతమైన కొనుగోలుదారుడు చట్టం ప్రకారం వర్తించే విధంగా స్టాంప్, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వేయన్స్‌కు చెల్లించాల్సిన ఛార్జీలు/ ఫీజులను భరించాలి. **(12)** విజయవంతమైన బిడ్డరుదారు ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థలు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ద ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జీఎస్టీని ఏదైనా వాంటే చెల్లించాలి.

(13) టెండర్ లేదా బిడ్ ఏదైనా లేదా అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు మరియు ఏ కారణాలను తెలుపకుండానే వేలంను నిలిపివేయు/వాయిదా వేయు/ రద్దుచేయు మరియు అమ్మకపు ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు ఉంది మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకంలోని ఏదైనా నిబంధనలు మరియు షరతులు మార్చుటకు అధికారం కూడా ఉంది.

తేది : 30-10-2024, ప్రదేశం : మంగళగిరి సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ICICI Bank | **శాఖ కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం:	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారుల పేర్లు (లోన్ ఎకౌంట్ నెంబరు) మరియు చిరునామా	అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	పల్లపు శివయ్య/ పల్లపు దుర్గా/ డో.నం.239 వీధి నం.ఎ50 బరంపేట నరసరావుపేట గుంటూరు-522601/ **LBGTR00005838750/ LBGTR00005838791/ LBGTR00005844871**	1 పొందినది నరసరావు పేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట ఉపజిల్లా ఇలాకా, నరసరావుపేట మున్సిపల్ పరిధి బరంపేట ఏరియాలో శిశు మనిరామ్ యొక్క తూర్పు వైపు నరసరావుపేట రెవెన్యూ ఏరియా బయట వైపు, 18.02.2019న దుర్గిరెడ్డి నాగమల్లేశ్వరి నుండి పోతుల రమాదేవి తరపున ఆస్తి, నరసరావుపేట రిజి.1వ బుక్ డీడ్ నం.2292/2019 రిజిస్టర్డ్ సేల్ డీడ్ జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ యొక్క ఏజెంట్ కార్యాలయం. 145 చ.మీ.ల ప్లాట్ వారసులు మరియు పేర్కొన్న ప్లాట్ మధ్య మా అసలైన స్వాధీనతా హక్కులు, నరసరావుపేట గ్రామం డో.నం.90 మరియు డో.నం.91/ఎ దాఖలా నం.1-2-1 వద్ద ప్లాట్ పై కొత్త ఇంటి నిర్మాణంతో మా సొంత మనీ మరియు అమ్మకం మరియు ఈ రోజు మా ద్వారా అందించబడిన ఆర్.సి.సి. దాబా ఇంటి హద్దులు : మొత్తం ప్లాట్ సరిహద్దులు : ఉత్తరం : 25 అ.లు. వెడల్పు రోడ్డు- 20 అ.లు. 3 ఇం.లు., దక్షిణం : పూనాటి లక్ష్మీ నరసమ్మ మొదలైనవారి ఆస్తి సరిహద్దు : 20 అ.లు., 3 ఇం.లు., తూర్పు ం ముద్రగడ శ్రీనివాసరావు ఆస్తి సరిహద్దు : 65 అ.లు., పడమర : మునగల కొండారెడ్డి ఆస్తి సరిహద్దు : 65 అ.లు. 145 మీ.లు. ఈ ప్లాట్ మధ్య పరిధి 121.8 చ.మీ.లు., ఆర్‌సిసి దాబా ఇంటి 1000 చ.గ.లు. లో ఆ ప్రదేశం, టెర్రస్డ్ ఇంటిని స్వాధీనం చేసుకొని మరియు అమ్మాను. పేర్కొన్న ఇంటికి అటాచ్ చేయబడిన విద్యుత్ మీటర్, నీటి పంపు, తలుపులు, గేట్లతో పాటు ప్రస్తుతం లోపల ఉన్న యూనీక్ ఉడ్ మెటీరియల్.	25/09/2024 Rs. 37,34,223.40/-	03/08/ 2024
2.	దోగిపర్తి విజయ్ కుమార్/ దోగిపర్తి అనంత రామలక్ష్మి/ దోగిపర్తి శ్రీనివాసరావు/2-3-38/36 కరెంటు ఆఫీసు రోడ్డు బురంపేట నరసరావుపేట, గుంటూరు-522601/ **TBGTR00006436826**	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం గుంటూరు-522601, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అదే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, నరసరావుపేట మున్సిపల్ పరిధి, మల్లమ్మ సెంటర్, వినుకొండ రోడ్డు ఓవర్ బ్రిడ్జి తూర్పు వైపు, పాత ఎస్‌వై.డో.నం.355/డి1ఎ, డో.నం.ప్లాట్ నం.14-1-150 ఆస్తి యొక్క కవర్ చేయబడిన మొత్తం ఆ భాగం మరియు ముక్కలతో 108.33 చ.గ.లు. తో జి+1 నిర్మాణం 760 చ.అ.లు. గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తు 540 చ.అ.లు. ఉత్తరం : బత్తుల వీరరాఘవయ్యకు చెందిన ఆస్తి మరియు ఉమ్మడి గోడ, దక్షిణం : అరవపల్లి గురునాథంకు చెందిన ఆస్తి మరియు ఉమ్మడి గోడ, తూర్పు : బత్తుల వీరరాఘవయ్యకు చెందిన ఆస్తి, పడమర : మున్సిపల్ రోడ్డు	25/09/2024 Rs. 47,76,388.28/-	28/08/ 2024

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 30 అక్టోబరు, 2024 అధీకృత సెక్రెటరీ
ప్రదేశం: విజయవాడ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

చిన్నారి

మీకోసం

దీపాలు వెలిగించడానికి అరగంట ముందు ప్రమిదలకు రెండువైపులా నూనె రాసినట్లయితే అవి నూనెను పీల్చుకోవు. అలాగే దీపాలు వెలిగించాక ప్రమిదల్లోని నూనెలో రెండు చుక్కల జాస్మిన్ ఆయిల్ వేస్తే ఇళ్లంతా మంచి సువాసన వెదజల్లుతాయి.

జీవన సౌరభం

అజ్ఞానపు చీకట్లు పారద్రోలి, విజ్ఞానపు వెలుగులు పంచే, జ్ఞాన జ్యోతులు వెలిగిద్దాం.

దీపావళి

దీపావళి వచ్చింది
సందడిని తెచ్చింది
ఇంటిలోని అందరికీ
ఆనందం పంచింది

అమ్మ నిద్ర లేపింది
తలంటు స్నానం చేయించింది
కొత్త బట్టలు వేసుకుంటే
మనసు కేరింతలు కొట్టింది

మామయ్య వచ్చాడు
మామిడాకులు కట్టాడు
అత్తమ్మ వచ్చింది
పిండి వంటలు తెచ్చింది

తాతయ్య వచ్చాడు
తారాజువ్వలు తెచ్చాడు
చిన్నాన్న వచ్చాడు
టపాకాయలు తెచ్చాడు

అన్నయ్య వచ్చాడు
చిచ్చుబుడ్లు తెచ్చాడు
బావ వచ్చాడు
భూచక్రాలు తెచ్చాడు

నానమ్మ ప్రమిదలను
వరుసలో పేర్చింది
అక్కయ్య చక్కగా
నూనె పోసి వెలిగించింది

అమ్మ తీపి లడ్డూలు చేసింది
నాన్న లక్ష్మీ బాంబు పేల్చారు
కాకరొత్తులు పట్టుకొని
పిల్లలు బొమ్మల్లా తిరిగారు

వెలుగుల దీపావళిలో
ఊరంతా సంబరం
టపాసులు మతాబులు
ఇంటింటా కాంతులు!

అనుబంధాల విహారం
పిండి వంటల భోజనం
ఆనందం... ఆహ్లాదం
దీపావళి పండగ దినం!

- మొర్రి గోపి,
88978 82202.

టపాసులొద్దు .. దీపాలు ముద్దు ...

పిల్లలూ, మీ అందరికీ దీపావళి శుభాకాంక్షలు. ఈ రోజు పండగని మీరంతా ఎలా జరుపుకుంటున్నారు? మనలో చాలామంది దీపావళి అంటే 'టపాసులు కాల్చడం' అనుకుంటారు. అయితే మందుగుండు సామాను పర్యావరణానికి ఎంత కీడుచేస్తున్నాయో తప్పకుండా తెలుసుకోవాలి.

ఈ టపాసుల్లో ఏముందో ఒకసారి పరిశీలిస్తే... పొటాషియం, నైట్రేట్స్, పొటాషియం క్లోరేట్స్, పొటాషియం ఫర్ క్లోరేట్స్, చార్‌కోల్, సల్ఫర్, మ్యాంగనీస్, సోడియం ఆక్సలేట్స్, అల్యూమినియం, ఐరన్‌డస్ట్ పౌడర్, స్ట్రాన్సియమ్ నైట్రేట్, బేరియం నైట్రేట్ వంటి రసాయనాలు ఉన్నాయి. ఇవి మొత్తం పేలుడు స్వభావం కలిగిన పదార్థాలు. వెలుగులను చిమ్మే రసాయనాలు. ఇవి పేల్చినప్పుడు గాలిలో అనేక రకాలైన విష పదార్థాలు వాతావరణంలో కలిసి ఓజోన్ పొర దెబ్బతింటుంది. అందుకే టపాసులను కాల్చడం తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందాం. తక్కువ పొగ, ధ్వని కలిగిన టపాసులకు ప్రాధాన్యత ఇచ్చి ఆనందాన్ని ఇచ్చే దీపావళి జరుపుకుందాం.

నేను గీసిన బొమ్మ

గుడాల హేమచంద్రన్,
6వ తరగతి,
శ్రీ చాతుర్య స్కూలు,
పాలకొల్లు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కనుల నిండుగా.. కాలుష్య రహితంగా...

కటిక చీకటి ఆవరించిన చోట చిన్న చిరుదివ్వె కూడా గొప్ప వెలుగును ఇస్తుంది. కాంతిని మరింత కాంతివంతం చేస్తుంది. చీకటిని మరింత చిన్నబుచ్చుకునేట్టు చేస్తుంది. చీకటి వెలుగుల సమ్మేళనం మానవ జీవితానికి ఓ ప్రత్యక్ష ఉదాహరణ. పోల్చి చూసుకుంటే ఒక అద్భుత పాఠం. మరి ఇలాంటి సందర్భాన్ని పేలుళ్లతో, విష వాయువులతో ఎందుకు నింపేయడం? కమ్మని కాంతుల మధ్య ప్రశాంతంగా జరుపుకుంటే సరిపోదా?

చీకటి చుట్టుముట్టటం మామూలే! చిన్న ప్రయత్నం చెయ్యి. ఏఏ వస్తువులను ఒక చోటకు చేర్చాలో వాటిని సమకూర్చు. ఆలంబనగా నిలవటానికి ఓ మట్టి ప్రమిద, ఇంధనంగా ఉపయోగపడటానికి కొద్ది చమురు, దాని ఆధారంగా మండటానికి ఒక పత్తి వొత్తి, ఈ వొత్తిని ప్రజ్వలింపచేయటానికి ఓ వెలుగు రవ్వ ... ఈ నాలుగింటి సమాహారమే తిమిరాన్ని చెదరగొట్టే వెలుగు దీపం! సమకూర్చటం, సమన్వయపర్చటం, సమయానుకూలంగా సద్వినియోగం చేయడం .. ఇక్కడ మనం చేయాల్సిన ప్రయత్నం. జీవితంలో ఎప్పుడు ఎక్కడ ఒక ముందడుగు వేయాలన్నా ఇలాంటి ఒక సన్నాహం అవసరమవుతుంది. ఎప్పుడు ఎలాంటి విపత్తు విరుచుకుపడినా ఇలాంటి ప్రయత్నం ఒకటి చేయాల్సి ఉంటుంది. చీకటి శాశ్వతం కాదు; వెలుగూ నిత్యం కాదు. ఒకదాని వెంట ఒకటి వస్తాయి. పోతాయి. వచ్చిన దానిని వచ్చినట్టు తొలుత ఒప్పుకోవాలి. దానిని తట్టుకోవటానికి సిద్ధం కావాలి. తగ్గించుకోవటానికి, తొలగించుకోవటానికి కచ్చితంగా ప్రయత్నించాలి. ఇదే దీపావళి వంటి పర్వదినాలు ఇచ్చే విలువైన సందేశం.

ఆడంబరం హానికరం!

ప్రపంచంలో ఎవరు ఏ ప్రాంతంలో నివసించినా, ఎలాంటి స్థితిలో ఉన్నా – మన కష్టసుఖాలకు మూలం మన చుట్టూ ఉన్న ప్రకృతిలోనే, పరిసరాల్లోనే ఉంటుంది. మన సుఖజీవనం కోసం, ఆనందం కోసం, అవసరాలకోసం ప్రకృతిని మనకు అనుకూలంగా మార్చుకుంటాం. మనకు అనువుగా వాడుకుంటాం. తరతరాలుగా ఇలా చేసే మనం మనుగడ సాగిస్తున్నాం. తెలివిగా వాడుకునే వేదికగా, ప్రయోగశాలగా ప్రకృతిని మార్చేశాం. ఇస్తున్న దానిని తెచ్చుకొని వాడుకోవటం ఒక దశ. ఇవ్వని దానిని సైతం గుంజుకొని తెచ్చుకోవటం మరొక దశ. మనం సరదాల కోసం ప్రకృతి సూత్రాలకు భిన్నంగా పర్యావరణానికి హాని కలిగించటం ఇంకొక దశ. ఈ మూడు దశలూ మూడు రకాల మానవ స్వభావాలకు నిదర్శనం. మొదటి దశ అవసరమైతే, రెండో దశ స్వార్థం, మూడోది

వివేచన లేని విధ్వంసం! అలాంటి విధ్వంసానికి చేజేతులా పూనుకోకండి అంటున్నారు పర్యావరణ వాదులు. దీపావళి సమయంలో ప్రతి ఏటా ఈ చర్చ ముందుకు వస్తూ ఉంటుంది. ఎందుకంటే– దీపావళి రోజున కొన్ని కోట్ల టన్నుల రసాయన పేలుడు చెత్త మన వీధుల నిండా పేరుకుపోతుంది కాబట్టి! అనేక రకాల హానికర రసాయనాలు మనం పీల్చే గాలినిండా ఆవరిస్తాయి కాబట్టి! పరిమితికి మించిన ధ్వని కాలుష్యంతో మన చెవులు దద్దరిల్లి పోతాయి కాబట్టి!

ఈ సమస్యలు మనలో ప్రతి ఒక్కరికీ అనుభవమే! కాబట్టి పర్యావరణ హితమైన ప్రశాంత దీపావళిని జరుపుకోవాలని మనలో చాలామంది ఆకాంక్ష. ఆ దిశగా ప్రచారం, చైతన్యం, ఆచరణ కూడా సాగుతోంది. కొన్ని పర్యావరణ సంస్థలు, జనవిజ్ఞాన వేదిక, పాఠశాలలు ... ఈ విషయంలో ప్రచారం చేస్తున్నాయి. నెమ్మదిగా మంచి ఫలితాలు కూడా మొదలయ్యాయి. కోర్టులు కూడా జోక్యం చేసుకొని– ఫలానా సమయంలో, కొద్ది పరిమితిలోనే టపాసులు కాల్చండి అని నిబంధనలు విధిస్తున్నాయి. ఈ ప్రయత్నమంతా మన కోసం.. మన ఆరోగ్యం కోసం.. పర్యావరణ హితం కోసం. కానీ, కొంతమంది ఈ ప్రయత్నాలను తప్పు పడుతున్నారు. ఇది మనుషులకు సంబంధించిన వ్యవహారంగా కాక మతానికి సంబంధించిన వ్యవహారంగా రచ్చ చేస్తున్నారు. విచ్చలవిడిగా మందుగుండు సామగ్రి కాల్చటం అనేది ఏ మతాన్నయినా ఎలా ఉద్ధరిస్తుంది? ఏ మనిషి ఆరోగ్యానికైనా ఎలా ఉపయోగపడుతుంది? ఇది రెచ్చగొట్టుడు వ్యవహారం తప్ప మరొకటి కాదు.

హడావిడి లేకుండా ఆనాటి పండగ

నిజానికి 30, 40 ఏళ్ల క్రితం దాకా దీపావళిని ఎలా జరుపుకునేవాళ్లం? దీపావళి అంటే దీపాల పండగ కదా? ఈ పేలుళ్లు, హడావిడులూ ఎప్పుడు ప్రవేశించాయి? ఏది సాంప్రదాయం? ఏది కాదు? ఈ పరిశీలనలోకి వెళ్లినా అసలు నిజం మనకు తెలుస్తుంది. మట్టి ప్రమిదల్లో చమురు పోసి వత్తిని వెలిగించే ప్రశాంత పండగ కదా, దీపావళి అంటే ..! గోగు చెట్లకు వొత్తులు వెలిగించి 'దివ్వీ దివ్వీ దీపావళి ..' అని నేలన కొట్టటం కదా, ఆమాస సందడి అంటే ..! అలాంటి సాధారణమైన సండగ స్థానే శబ్ద, వాయు కాలుష్యాన్ని పెంచే హడావిడికీ, ఆడంబ రానికి, అధిక వ్యయానికి వంత పాడడం తప్పు. పర్యావరణ వాదులే కాదు, పండగ పరమార్థం తెలిసిన వారు సైతం హంగా మాను సమర్థించరు. మందుగుండు సామగ్రిని పేలిస్తే వచ్చే పొగ వల్ల, శబ్దాల వల్ల అప్పటికే పెచ్చు పెరిగిన క్రిమికీటకాలూ, దోమలూ చచ్చిపోతాయని, అది ప్రజలకు మేలు చేస్తుందని చేసే చచ్చు వాదన కూడా అర్థం లేనిది.

పండగ అంటే ఓ ఆనంద సందర్భం. ఇంటిల్లిపాదీ సంతోషం. ఊరు ఊరంతా వెల్లి విరిసే ఉత్సాహం. ఏ పండగైనా జనం మనుసుల లోంచి వెల్లువలా రావాలి. కేలండర్లోని తేదీల నుంచి కాదు. దైనందిన జీవన వ్యయం హెచ్చి హెచ్చి, పెట్రో ధరలు పెచ్చు పెరిగి, సిలిండరు ధర తారాజువ్వలా ఎగసి ఎగసి, నిత్యావసరాల ధరల మోత ఎప్పటికప్పుడు లక్ష్మీబాంబుల్లా పేలుతూ ఉంటే– సామాన్యుల జీవితాలకు మళ్లీ మందుగుండు సామగ్రి పేలుళ్ల మోత మళ్లీ అంత అవసరమా? ఇంట్లోని పిల్లలూ పెద్దలూ కలిసి ఆనందంగా గడిపే ప్రశాంత తరుణాల సందర్భమే దీపావళి. అలా మతాబుల్లా నవ్వులు రువ్వుతూ కాకర పువ్వొత్తుల్లా కాంతులు చిమ్ముతూ అందరూ పండగను జరుపుకోవాలని ఆశిద్దాం!

- శాంతిమిత్ర

మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయండి

- సిఎంకు మున్సిపల్ ఫెడరేషన్(సిఐటియు) వినతి
- ఆర్థికేతర సమస్యలన్నీ పరిష్కరిస్తాం : సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాల చెల్లింపులపై జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని, మున్సిపల్ కార్మికుల అక్రమ తొలగింపులు నివారించి ఉద్యోగ భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మున్సిపల్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు కోరారు. వెలగపూడి సచివాలయంలో నాయకులు కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి బి.ముత్యాలరావు ముఖ్యమంత్రిని బుధవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న 13 వేలమంది ఇంజనీరింగ్ కార్మికులు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీల్లో అక్రమంగా తొలగించిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, గత కాలపు సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని కోరారు. 2012లో ఇచ్చిన జిఓ నెంబరు 17లో పేర్కొన్న విధంగా ఉద్యోగులను కేటగిరీలుగా నిర్ణయించాలని, ఆప్కాస్ ఉద్యోగుల కోసం జారీచేసిన జిఓ నెంబరు 7లో ఉన్న జీతాలు ఇంజనీరింగ్ కార్మికులకు అమలు చేయాలని కోరారు. 2018 సంవత్సరంలో అమలైన విధంగా మున్సిపల్ కార్మికులందరికీ జిఓఎంఎస్ నెంబరు 36 ప్రకారం జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదకరమైన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ చెల్లించాలని, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు, కిట్లు సకాలంలో అందించాలని కోరారు. వాహనాల మరమ్మతుల భారాన్ని కార్మికులపై నెట్టివేసే ధోరణి మారాలని, డిపార్ట్‌మెంట్ ద్వారా వాహనాల మరమ్మతులు చేయించాలని కోరారు. చట్టబద్ధమైన వారాంతపు, క్యాజువల్ లీవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య కార్మికులకు ఇస్తున్న విధంగా రెండు జతల యూనిఫాం కుట్టుకూలీ, చెప్పులు, సబ్బులు నూనెలు, టవల్స్ ప్రతినెలా ఇవ్వాలని కోరారు. దాచేపల్లి, మార్కాపురం, తాడిపత్రి, నెల్లూరు జిల్లా అల్లూరు, ఆళ్లగడ్డలో చట్టవిరుద్ధంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అక్రమ తొలగింపుల వల్ల కుటుంబాలు వీధిన పడే పరిస్థితి నుండి కార్మికులను కాపాడాలని, పస్తులను నివారించి కార్మికుల కుటుంబాల ఆకలి బాధలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు. చట్ట విరుద్ధంగా విధుల నుండి తొలగించిన వారందరికీ జీతాలు చెల్లించాలని కోరారు. దీనికి స్పందించిన సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ఆర్థిక పరిస్థితి కొంత చక్కబడిన వెంటనే జీతాల పెంపు అంశాన్ని పరిశీలిస్తామని హామీనిచ్చారు. ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ట్రుడోకు గట్టి ఎదురుదెబ్బ

- ప్రతిపక్షంతో జట్టుకట్టిన క్యూబెక్ పార్టీ

ఒట్టావా : కెనడా పార్లమెంటు ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడోకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్యపక్షం నుంచి ట్రూడోకు వ్యతిరేకత ఎదురైంది. తాజాగా క్యూబెక్ పార్టీ ప్రతిపక్షంతో జట్టుకట్టింది. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలు వెలువరించింది. వృద్ధుల భద్రత కోసం తాము చేసిన సూచనలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని క్యూబెక్ పార్టీ ఆరోపిస్తోంది. దీంతో ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. ప్రజల సంక్షేమం కోసమే ప్రతిపక్షంతో కలిసి పనిచేస్తామని తెలిపింది. 'వృద్ధుల భద్రత కోసం వారికి చెల్లింపులను పెంచాలనే డిమాండ్‌ను ట్రూడో ప్రభుత్వానికి ప్రతిపాదించాం. దానికి గడువు కూడా విధించాం. కానీ, దాన్ని నెరవేర్చడంలో విఫలమైంది' అని క్యూబెక్ పార్టీ నేత ఒకరు పేర్కొన్నారు. కెనడా పార్లమెంట్‌లో 338 స్థానాలు ఉండగా.. ట్రూడో లిబరల్ పార్టీకి 153 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాని మిత్రపక్షాల మద్దతుతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నెట్టుకొచ్చారు. అయితే.. ఆయన తీరుపై స్వపక్షంలోనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. ట్రూడో రాజీనామా చేయాలంటూ 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.

మూడేళ్ల కాలపరిమితి రద్దు

- ముఖ్యమంత్రిని కోరిన ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వెలుగు విఒఎల మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరింది. బుధవారం సాయంత్రం వెలగపూడి సచివాలయంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, నాయకులు ఎ కమల.. సిఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేస్తామని పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీని ముఖ్యమంత్రికి తెలిపినట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేసిన ఆందోళనలో ప్రతిపక్షనేతగా చంద్రబాబు, లోకేష్, వర్లరామయ్య తదితరులు పోరాట శిబిరాల వద్దకు వచ్చి ఈ మేరకు హామీలు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా విఒఎలను రాజకీయ వేధింపులకు గురిచేస్తున్నారని, అక్రమంగా తొలగిస్తున్నారని, తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వెబ్‌సైట్లో మార్పులు చేయాలని కోరారు. మహిళా మార్టులను రద్దు చేయాలని, పొదుపు మహిళల వద్ద డబ్బు వసూళ్లు ఆపాలని, బలవంతపు కొనుగోళ్లు నిలిపేయాలని కోరారు. నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు.

సరిహద్దు నుంచి బలగాలు వెనక్కి

- డెప్సాంగ్, డెమ్‌చాక్ ప్రాంతాల్లో
- ముగిసిన బలగాల ఉపసంహరణ

న్యూఢిల్లీ : చైనా వెంబడి భారత్ సరిహద్దులో సైనిక బలగాలను ఇరుదేశాలు వెనక్కి పిలిపించాయి. తూర్పు లడఖ్‌లోని డెప్సాంగ్, డెమ్‌చాక్ ప్రాంతాల్లో బలగాల ఉపసంహరణ పూర్తయిందని భారత సైనిక అధికారులు బుధవారం వెల్లడించారు. త్వరలో గస్తీ కార్యకలాపాలు పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. అందుకు అనుసరించాల్సిన పద్ధతులు రూపొందించాల్సివుందని పేర్కొన్నారు. చేపట్టాల్సిన పద్ధతులు, విధి విధానాలపై పదాతిదళ కమాండర్లు కసరత్తు చేస్తున్నారని వెల్లడించారు. కోల్‌కతాలో చైనా రాయబారి గ్జూ ఫెయింగ్ మాట్లాడుతూ ఇరు దేశాలు అనేక ముఖ్యమైన అవగాహనలు కుదుర్చుకున్నాయని తెలిపారు. బ్రిక్స్ సదస్సు సందర్భంగా సమావేశమైన మోడీ, జిన్‌పింగ్‌లు కుదుర్చుకున్న అవగాహన భవిష్యత్ సంబంధాల వృద్ధికి మార్గదర్శకంగా వుంటుందని చెప్పారు. ఇరుగు పొరుగు దేశాలు కొన్ని విభేదాలు వుండడం సహజమే, అయితే వాటిని ఎలా ఎదుర్కొనాలి, ఎలా పరిష్కరించుకోవాలనేది అంతకంటే ముఖ్యమైన అంశమని ఆయన వ్యాఖ్యానించారు. దీపావళి సందర్భంగా గురువారం భారత్, చైనా సరిహద్దు పాయింట్ల వద్ద సిబ్బంది మిఠాయిలు ఇచ్చిపుచ్చుకుంటారు. బ్రిగేడియర్లు, దానికన్నా కింది స్థాయిలోని గ్రౌండ్ కమాండర్ల మధ్య సమావేశాల్లో గస్తీ పద్ధతులపై నిర్ణయం తీసుకుంటారు. ఉభయ పక్షాల సమన్వయంతో గస్తీ చేపడతారు. 20 మంది సైనికుల కన్నా తక్కువ మందితోనే బృందాలు ఏర్పాటు చేయవచ్చునని భావిస్తున్నారు. సరిహద్దుల్లో ఘర్షణలను నివారించేందుకు ముందుగా అంగీకారం కుదిరిన మేరకు ఈ గస్తీ చర్యలు నిర్వహిస్తారు.

సర్వత్రా ఉత్కంఠ

- కోహ్లికి మళ్లీ ఆర్సీబీ పగ్గాలు
- ఇషాన్‌ను వదులుకున్న ముంబయి
- నేటితో ముగియనున్న గడువు

బెంగళూరు: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్(2025) ఆటగాళ్ల విడుదల, కొనుగోళ్లపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నేటి(అక్టోబర్ 31)తో ఆటగాళ్ల రిటెన్షన్‌కు గడువు ముగియనుండగా.. ఫ్రాంచైజీలు కొత్త ప్లేయర్ల కోసం ఎదురుచూస్తు న్నాయి. అయితే కొందరు ఆటగాళ్లు మాత్రం పాత ఫ్రాంచైజీలకే ఫిక్స్ అయ్యేందుకు సిద్ధపడ్డారు. ఇక బెంగుళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు .. విరాట్ కోహ్లీ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఐపీఎల్ 2021లో ఆర్సీబీ కెప్టెన్సీని విరాట్ వదులుకున్నాడు. ఆ తర్వాత నుంచి డూప్లెసిస్ ఆ జట్టుకు నాయకత్వం వహించాడు. అయితే ఈసారి కొత్త కెప్టెన్ కోసం ఆర్సీబీ ప్రయత్నించినట్లు తెలిసింది. గుజరాత్ టైటాన్స్‌కు చెందిన శుభమన్ గిల్‌ను ఆర్సీబీకి రప్పించే ప్రయత్నాలు జరిగాయి. కానీ గిల్ తన పాత ఫ్రాంఛైజీతో కొనసాగేందుకు మొగ్గుచూపినట్లు సమాచారం. దీంతో విరాట్ కోహ్లీకి ఆర్సీబీ సారథ్య బాధ్యతలు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఇక బెంగళూరు ఫ్రాంచైజీ కోహ్లి, సిరాజ్, పటీధర్, డుప్లెసిస్, గ్రీన్, మ్యాక్స్‌వెల్, యశ్ దయాల్, జాక్స్‌లను అంటిపెట్టుకుంది.

సీజన్ 2025 ఫ్రాంచైజీల పర్స్ విలువ	
ముంబయి ఇండియన్స్	: రూ.51కోట్లు
రాయల్ చాలెంజర్స్ బెంగళూరు	: రూ.69కోట్లు
చెన్నై సూపర్ కింగ్స్	: రూ.51కోట్లు
కోల్‌కతా నైట్ రైడర్స్	: రూ.55కోట్లు
రాజస్తాన్ రాయల్స్	: రూ.55కోట్లు
లక్నో సూపర్ జెయింట్స్	: రూ.69కోట్లు
పంజాబ్ కింగ్స్	: రూ.69కోట్లు
ఢిల్లీ క్యాపిటల్స్	: రూ.69కోట్లు
సన్‌రైజర్స్ హైదరాబాద్	: రూ.45కోట్లు
గుజరాత్ టైటాన్స్	: రూ.51కోట్లు

ఇషాన్‌ను వదులుకోనున్న ముంబయి

ముంబయి ఇండియన్స్ వికెట్ కీపర్, బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను ముంబయి ఇండియన్స్ వదులుకోనున్నట్లు సమాచారం. ఐదుసార్లు ఐపిఎల్ టైటిల్‌ను ముద్దాడిన ముంబయి జట్టు 2025 సీజన్ కోసం స్టార్ ఆటగాళ్లవైపు దృష్టి సారించింది. గత సీజన్‌లో నాకౌట్‌కు చేరడంలో విఫలమైన దృష్ట్యా ముంబయి ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. రోహిత్, హార్దిక్, సూర్యకుమార్, బుమ్రా, తిలక్ వర్మ, నమన్ ధీర్‌లను నిలుపుకుంది.

నిబంధనలివే..

ఐపిఎల్–2025 మెగా వేలం రూల్స్ ప్రకారం.. ప్రతి ఫ్రాంచైజీ పర్స్ విలువ రూ.120 కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే రైట్ టూ మ్యాచ్ కార్డు కూడా ఉపయోగించుకునే వీలు కలిగింది. అంటే.. ఒక ఆటగాడిని ఓ ఫ్రాంఛైజీ వదిలేసిన తర్వాత.. అతడు వేలంలోకి వస్తే.. మరో ఫ్రాంఛైజీ అతడిని కొనుగోలు చేసిన వక్షంలో.. ఈ కార్డును ఉపయోగించి పాత ఫ్రాంఛైజీ మళ్లీ సదరు ప్లేయర్‌ను వేలంలోని ధరకు సొంతం చేసుకోవచ్చు. ఇక ఒక్కో టీమ్ గరిష్ఠంగా ఆరుగురు ఆటగాళ్లను కొనసాగించవచ్చు. అందులో కనీసం ఒక్కరైనా అన్‌క్యాప్డ్ ప్లేయర్ అయి ఉండాలి. అంటే.. ఇంత వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడని క్రికెటర్ అయి ఉండాలి. ఇక తాము కొనసాగించాలనుకున్న తొలి ఐదుగురు ఆటగాళ్లకు వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు, రూ.18 కోట్లు, రూ.14 కోట్ల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఆరో ఆటగాడు గనుక అన్‌క్యాప్డ్ ప్లేయర్ అయితే రూ.4 కోట్ల మేర చెల్లించాలి. కొన్ని జట్లు కొందరు ఆటగాళ్లను వదులుకోవడానికి అస్సలు సిద్ధపడవు. అలాగే, వారి డిమాండ్‌కు తగ్గట్లు భారీ మొత్తం కూడా చెల్లించాల్సి ఉంటుంది. అలాంటి ఫ్రాంఛైజీలకు బిసిసిఐ ఓ వెసులుబాటు కల్పించింది. తాము రిటైన్ చేసుకోవాలనుకునే తొలి ఐదుగురు క్రికెటర్లకు కలిపి గరిష్ఠ పరిమితి అయిన రూ.75 కోట్ల నుంచి తమకు నచ్చినంత ఖర్చు పెట్టుకోవచ్చు.

బుమ్రాకు 3వ ర్యాంక్

- అగ్రస్థానంలో రబాడ
- ఐసిసి టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) వెల్లడించిన బౌలర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ప్రపంచ నంబర్ వన్ ర్యాంకును కోల్పోయాడు. దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ 860 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని చేజిక్కించుకున్నాడు. ఇక బుమ్రా (846పాయిం ట్లు) మూడోస్థానానికి పడిపోగా.. ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్ (847) రెండో ర్యాంకుకు ఎగబాకాడు. ఐసిసి బుధవారం ప్రకటించిన టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఈ మేర మార్పులు చోటుచేసుకున్నాయి. బంగ్లాదేశ్ పర్యటనలో రబాడ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. మిర్పూర్ టెస్టులో తొమ్మిది వికెట్లతో సత్తా చాటి జట్టును గెలిపించాడు. అంతేకాదు.. ఈ టూర్ సందర్భంగా రబాడ మూడు వందల టెస్టు వికెట్ల క్లబ్‌లో చేరాడు. ఈ క్రమంలో రెండు ర్యాంకులు మెరుగుపరచుకున్న 29 ఏళ్ల రబాడ.. బుమ్రాను వెనక్కి నెట్టి వరల్డ్ నంబర్ వన్‌గా అవతరించాడు. మరోవైపు.. బుమ్రా స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టుల్లో రాణించలేకపోతున్నాడు. స్పిన్నర్లకు అనుకూలించే పిచ్‌పై వికెట్లు తీయడంలో వెనుకబడ్డాడు. దీంతో కివీస్‌తో తొలి రెండు రెండు టెస్టుల్లో మూడు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ఈ క్రమంలో నంబర్ వన్ ర్యాంకును కోల్పోయాడు. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో పాకిస్తాన్ స్పిన్నర్లు నౌమన్ అలీ, సాజిద్ ఖాన్ టెస్టు బౌలర్ల ర్యాంకుల్లో కెరీర్ బెస్ట్ సాధించాడు. ఏకంగా ఎనిమిది స్థానాలు ఎగబాకి.. తొమ్మిదో ర్యాంకుకు చేరుకున్నాడు.

జైస్వాల్‌కు మూడో ర్యాంకు

ఇదిలా ఉంటే.. టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో జో రూట్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. కేన్ విలియమ్సన్ రెండో ర్యాంకు నిలబెట్టుకున్నాడు. ఇక టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఒక ర్యాంకు మెరుగుపరుచుకుని మూడో స్థానానికి చేరుకోగా.. ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్, ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ స్మిత్ ఆ తర్వాతి ర్యాంకుల్లో ఉన్నారు.

దక్షిణాఫ్రికా 575/6డిక్లేర్డ్

- బంగ్లాదేశ్‌తో రెండోటెస్ట్

చట్టోగ్రామ్: బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లోనూ దక్షిణాఫ్రికా భారీస్కోర్‌ను నమోదు చేసింది. రెండోరోజు దక్షిణాఫ్రికా జట్టు 6వికెట్ల నష్టానికి 575పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. తొలిరోజు టోనీ డి జోర్జీ (177), ట్రిస్టన్ స్టబ్స్ (106) సెంచరీలతో రాణించగా.. రెండోరోజైన బుధవారం ముల్డర్(105) అజేయ శతకంతో మెరిసాడు. ముత్తుసామి(68నాటౌట్) కూడా రాణించడంతో దక్షిణాఫ్రికా భారీస్కోర్‌ను నమోదు చేసింది. ప్రొటీస్ రెండో రోజు లంచ్ విరామం సమయానికి 5 వికెట్ల నష్టానికి 413 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బౌలర్ బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లాం ఐదు వికెట్లు పడగొట్టాడు. తైజుల్ కెరీర్‌లో ఇది 14వ ఐదు వికెట్ల ఘనత. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన బంగ్లాదేశ్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 4వికెట్ల నష్టానికి 38పరుగులు చేసింది. మోమినుల్ హక్(6), నజ్మల్(4) క్రీజ్‌లో ఉన్నారు. రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా జట్టు 1-0 ఆధిక్యతలో ఉంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68